సంపుటము–XVI
సమావేశము–IX
నంబరు. 6

వెల : రూ. 20–00
27 మార్చి, 2017
సోమవారము
(శక సంవత్సరము, 1938
ఫాల్గుణ– 30)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

### విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయం | | పేజీ నం. |
|---|---|---|---|
| 1. | సభ ప్రారంభం (ఉ. గం. 9.00 లకు ) | ..... | 01-01 |
| 2. | వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | ..... | 01–44 |
| 3. | స్వల్ప వ్యవధి ప్రశ్నలు – సమాధానాలు | ..... | 44–52 |
| 4. | ఆర్థిక పద్దుల ప్రతిపాదనలు ప్రవేశపెట్టుట | ..... | 52–54 |
| i. | Labour and Employment | | |
| ii. | Administration of Religious Endowments | | |
| iii. | Forest, Science, Technology and Environment | | |
| iv. | Industries and Commerce | | |
| v. | Tourism, Art and Culture | | |
| vi. | Information Technology and Communications | | |
| vii. | Public Enterprises | | |
| viii. | State Legislature | | |
| ix. | Fiscal Administration, Planning, Surveys and Statics | | |
| x. | Governor and Council of Ministers | | |
| xi. | Administration of Justice | | |
| xii. | Administration of Justice | | |
| xiii. | Information and Public Relations | | |
| 5 . | శూన్య గంట (జీరో అవర్) | ..... | 54–63 |
| 6. | కరవుపై చర్చ – (నిబంధన 344 ప్రకారం) | ..... | 64–78 |
| 7 . | ఆర్థిక పద్దుల ప్రతిపాదనపై చర్చ, సభా కార్యక్రమం | ..... | 79–98 |
| 8. | ఆర్థిక పద్దుల ప్రతిపాదనలు సభచే ఆమోదం | ..... | 98–101 |
| 9. | వ్యయ అనుబంధ అంచనాలు (సంవత్సరం 2016–17) | ..... | 101-101 |
| 10 . | ప్రభుత్వ బిల్లుల ప్రవేశం, చర్చ మరియు ఆమోదం | ..... | 102–130 |
| ఎ) | ఆంధ్రప్రదేశ్ ఎనర్జీ యూనివర్శిటీ | | |
| బి) | మారిటైమ్ బిల్లు | | |
| సి) | లాజిస్టిక్ బిల్లు | | |
| 11. | సభ వాయిదా (సాయంత్రం గం. 5.25 ని.లకు) | ..... | 130130 |


**అనుబంధం:**


| | | |
|---|---|---|
| (i) | కోత ప్రతిపాదనలు సభకు సమర్పణ (143–166) | 131–136 |
| (ii) | కోత ప్రతిపాదనలు ఓటింగ్–తిరస్కృతి (1–166) | 137–156 |


J. No. 34/17

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

———

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**సోమవారం, 27వ తేది మార్చి 2017.**

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)**

MR SPEAKER: Let us take up Question Hour.

Question No. 2909 (111) is postponed at the request of the Member.

Question No.3172, Minister for Transport.

**ప్రశ్న నెం.3172 (112)**

**శ్రీ అయితాబత్తుల ఆనందరావు - ఎమ్మెల్యే.**

**గౌరవనీయులైన రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి క్రింది సమాచారం తెలియజేస్తారా?**

ఎ) తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెంలో 16వ జాతీయ రహదారి నుండి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డును అమలాపురం, 216వ జాతీయ రహదారికి 4 వరుసల రోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

బి) అయితే, ఆ వివరాలేమిటి?

సి) సదరు రోడ్డు 5 నియోజకవర్గాల ప్రజల అవసరాలను తీర్చుతున్నందున ప్రభుత్వం సత్వరమే ఆ పనులను చేపడుతుందా?

**రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ సిద్దా రాఘవరావు) :**

ఎ) అవునండీ. 16వ జాతీయ రహదారిపై రావులపాలెం నుండి ప్రస్తుతమున్న రోడ్డును 216వ జాతీయ రహదారిపై అమలాపురానికి మార్చేందుకు ఒక ప్రతిపాదన ఉంది.

బి) రావులపాలెంలో 16వ జాతీయ రహదారిని మరియు అమలాపురంలో 216వ జాతీయ రహదారిని అనుసంధానిస్తూ అమలాపురం నుండి బొబ్బర్లంకకు (0/0 36/4 వరకు) రావులపాలెం గుండా వెళ్తున్న రోడ్డు పొడవును పిపిపి పథకం క్రింద అభివృద్ధి చేయడం కోసం గుర్తించడమయింది. సాంకేతిక సాధ్యాసాధ్యతల అధ్యయనం మరియు ప్రాథమిక నివేదికను ట్రాఫిక్ అధ్యయనాలను బట్టి రూపొందించి, రెండు వైపుల చదనుచేసిన మార్గం (10 మీ. వెడల్పు)తో రెండు వరుసలుగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించడమయింది. అంచనా వేసిన ప్రాజెక్టు వ్యయం రూ.137.00 కోట్లు.

సి) పిపిపి పథకం వార్షిక విధానం క్రింద మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనలు సాంకేతిక కమిటీ పరిశీలనలో ఉన్నాయి. ప్రతిపాదనలను 2017-18 ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేయడమవుతుంది.

**మిస్టర్ స్పీకర్ :** ఆనందరావు గారూ.

**శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం):** నమస్కారం అధ్యక్షా. తూర్పు గోదావరి జిల్లా 216వ జాతీయ రహదారి అమలాపురం నుంచి ఇటు ప్రక్క కత్తిపూడి, అటు ప్రక్క ఒంగోలు వరకు ఉంది. అలానే 16వ జాతీయ రహదారి కలకత్తా నుంచి మద్రాసు వరకు ఉంది. ఈ రెండు రహదారులకు మధ్యలో అమలాపురానికి.., మధ్యలో రావులపాలెం నుంచి అమలాపురానికి పోవాలంటే అది కేవలం 34 కిలోమీటర్లు. 34కిలోమీటర్లు దూరానికి గంటన్నర సమయం పడుతుంది. దానికి కారణమేమంటే బాగా narrow గా ఉన్న రోడ్లు, ఊర్ల మధ్యలో వీధుల్లాంటివి ఉన్నాయి కాబట్టి అంత సమయం తీసుకుంటుంది. కానీ ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో కోనసీమలో టూరిజాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయంలో, టూరిజం అభివృద్ధి చెందాలంటే రోడ్డు అనేది వెడల్పుగా ఉండాలి. అలానే కత్తిపూడి తరువాత ఇటు ప్రక్క ఒంగోలు అటు ప్రక్క మధ్యలో జాతీయ రహదార్లు 16ని, 216ని కలిపే ప్రాంతం కూడా రావులపాలెం, అమలాపురం. ఇది కోనసీమలో ఉన్న ఐదు నియోజకవర్గాలకు సంబంధించిన పెద్ద రహదారి. ఎప్పుడూ రద్దీగా ఉండే రహదారి. సుమారు 20 లక్షల మంది ప్రజలు నిత్యం ఉపయోగించుకొనే ప్రాముఖ్యత ఉన్న రహదారి ఇది. దీనిని మంత్రి గారు, ప్రభుత్వం పరిశీలన చేసి, దానిని 4 లేన్లుగా చేసి, టూరిజం అభివృద్ధికి, వ్యవసాయం ఉత్పత్తుల ట్రాన్స్‌పోర్టుకు, అలానే రైతాంగాలకు అనుగుణంగా దానిని మార్చాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** సూర్యారావు గారూ.

**శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు):** ఈ 216వ జాతీయ రోడ్డు మాకు ఒంగోలు నుంచి ప్రారంభమవుతుంది. పశ్చిమగోదావరి జిల్లా అయిన తరువాత మొట్టమొదటగా రాజోలు నియోజకవర్గానికే ఎంటర్ అవుతుంది. చించినాడ వంతెన అది ఆనాడు బాలయోగి గారు ఉండగా, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు ఉన్నప్పుడు నిర్మించినటువంటి బ్రిడ్జ్. అక్కడ నుంచి మరలా రాజోలు నియోజకవర్గం, పి.గన్నవరం నియోజకవర్గం, అమలాపురం నియోజకవర్గం, ముమ్మిడివరం నియోజకవర్గం తరువాత కాకినాడ అక్కడ నుంచి వైజాగ్ జిల్లాకి వెళ్తుంది. బహుశా రాజోలు నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లాలో అతి మారుమూల ఉన్న నియోజకవర్గం. అది ఒక దీవి. అక్కడ మాకు ఒక connectivity అనేది లేదు. అందుచేత మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. దయచేసి 216వ రహదారిని widening చేస్తూ వెళ్తున్నటువంటి రోడ్డు ఏదైతే ఉందో, ఇప్పటికీ కూడా రాజోలు limits లో ఉన్నటువంటి ఈ 216వ జాతీయ రోడ్డుకి సంబంధించి ఇంకా పక్కా నిర్ణయాలు తీసుకోలేదు. త్వరితగతిన నిర్ణయాలు తీసుకుని వేగవంతంగా రోడ్లు పూర్తయ్యే విధంగా నిర్ణయాలు తీసుకునేలా సంబంధిత అధికారులకి ఆదేశాలు ఇవ్వాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:** శ్రీకాంత్ రెడ్డిగారు.

**శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి):** సార్ గతంలో కూడా రెండు సంవత్సరాల క్రితం రాయచోటిలో రింగ్‌రోడ్డుకి సంబంధించి 10శాతం వర్క్ పెండింగ్ ఉందని మంత్రిగారిని క్వశ్చన్ రూపంలో అడగడం జరిగింది .

త్వరలో చర్యలు చేపడతామన్నారు. ఇంతవరకూ ఆ 10శాతం వర్క్‌ని ఏమాత్రం కూడా శ్రద్ధ వహించలేదు. శాసనసభలో ఒక ప్రశ్నోత్తరాల సమయంలో వచ్చిన క్వశ్చన్‌ని ఆ మాదిరి సీరియస్ తీసుకోకపోతే మిగిలిన వాటికి సీరియస్‌నెస్ ఏముంటుందో ఒక్కసారి తమ ద్వారా మేము అడగదలుచుకున్నాం సార్. కొంచెం సీరియస్‌గా తీసుకుని ఆ 10శాతం బ్యాలెన్స్ వర్క్ త్వరత్వరగా మంత్రిగారు కంప్లీట్ చేస్తారని మీ ద్వారా కోరుతున్నాం.

(మరికొంతమంది సభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

**మిస్టర్ స్పీకర్ :** ఇది అమలాపురం రోడ్డు.

(ఆ సమయంలో సభ్యులు శ్రీ చాంద్‌బాషా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

ఓ.కె. ఛాంద్‌బాషా.

**శ్రీ అత్తర్ ఛాంద్ భాషా (కదిరి):** అధ్యక్షా, కదిరిలో కూడా రింగ్‌రోడ్డు గురించి గౌరవముఖ్యమంత్రిగారు మాట చెప్పడం జరిగింది. అది ఈ రింగ్‌రోడ్డు విషయంలో కూడా మంత్రిగారు కొంచెం శ్రద్ధ తీసుకుని.., అది DPR కూడా రెడీ అయ్యింది. అది తక్షణం ప్రారంభోత్సవం చేస్తే బాగుంటుంది. చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలే కాదు, ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కాబట్టి కదిరి రింగ్‌రోడ్డు మాత్రం చాలా ఆవశ్యకత కలిగి ఉంది. ఎందుకంటే పులివెందుల నుండి బెంగుళూరు పోయే సిమెంటు లారీలన్నీ కూడా కదిరి మీదుగా పోతున్నాయి. కదిరి పట్టణంలో నుంచి పోతున్నాయి కాబట్టి చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు కూడా రింగ్‌రోడ్డు విషయమై చేస్తామని హామి ఇచ్చారు కాబట్టి అది త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా, పనులు ప్రారంభమయ్యే విధంగా చర్య తీసుకోవాలని మంత్రిగారికి తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్:** ప్రభాకర్ చౌదరి.

**శ్రీ వి. ప్రభాకర్ చౌదరి(అనంతపూర్ అర్బన్):** థాంక్యూ అధ్యక్షా, అమలాపురానికి, అనంతపురానికి పెద్ద తేడాలేదని.., అనంతపురం రింగ్ రోడ్డు కూడా 4 lane ring roads. ఆల్‌రెడీ జి.ఓ. కూడా ఇచ్చారు. ఆ రింగ్ రోడ్డు అనేక సందర్భాలలో ప్రజలు, వివిధ రాజకీయ పక్షాల నుంచి ఒత్తిడి వచ్చింది. మంత్రిగారి peshi లోనే ఇంకా పెండింగ్ ఉందని చెప్పారు. మీ ద్వారా గౌరవ మంత్రివర్యులని జిల్లా ముఖ్య కేంద్రం అనంతపురం నాలుగులేన్ల రింగ్‌రోడ్డు మంజూరు చెయ్యవలసిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

(మరికొంతమంది సభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

**మిస్టర్ స్పీకర్:** మీరు అమలాపురానికి confine కావాలి.

**శ్రీమతి విశ్వసరాయి కళావతి (పాలకొండ):** అధ్యక్షా, మా పాలకొండ నియోజకవర్గంలో గిరిజన ప్రాంతంలో కూడా చాలా రోడ్లకి widening చెయ్యవలసిన అవసరం ఉంది. మా ధోన్‌భయ్ రోడ్డు, పాలకొండ

నుంచి కొత్తూరు రోడ్డు, ముఖ్యంగా వీరగట్టం మన మండలం హెడ్‌క్వార్టర్‌లో రోడ్డు మీదకి కూడా వచ్చేసి షాపులు పెట్టేశారు. దానిని widening చేసి రింగ్ రోడ్డు వెయ్యమని చెబుతుంటే అధికారులు ఇంతవరకూ ప్రతిపాదనలు కూడా పంపలేదు. అలాగే మా పాలకొండ హెడ్‌క్వార్టర్ రెవిన్యూ డివిజన్ హెడ్ క్వార్టర్. దాంట్లో కూడా రోడ్డు చాలా విస్తరించాల్సిన అవసరం ఉంది. తప్పనిసరిగా మా నియోజకవర్గం మొత్తంలో ఉన్న రోడ్లకి మంత్రిగారు చర్యలు తీసుకోవలసిందిగా కోరుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్‌:** రవికుమార్.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస): అధ్యక్షా, ఈ State Highways రోడ్లు ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో AB Road అంటే అలికాం బత్తిలి రోడ్ అంటారు. అలాగే కళింగపట్నం, పార్వతీపురం రోడ్డు అని ఈ రెండు State Highway roads ఉన్నాయి. అవి డబల్ రోడ్లుగా ఉన్నాయి. ఎక్కువగా ప్రమాదాలు జరుగుతాయి. నిత్యం రెండు మూడు ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోయే పరిస్థితులు ఉన్నాయి. Particular గా శ్రీకాకుళం నుండి పాలకొండ వరకు, శ్రీకాకుళం నుండి ఆముదాలవలస వరకు 10కి.మీలు ఉంటుంది. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ State Highways ని National Highways గా మార్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంలో ఉందా? State Highways ని National Highways గా మార్చడం కానీ లేదా State Highways లోనే 4 lanes road గా దానిని మార్చడం కానీ చెయ్యాలని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వం పరిశీలన చేసి దానిపైన heavy density of traffic ఉంటుంది కాబట్టి సత్వరమే ఆరోడ్డుని 4 lanes గా మార్చడానికి చర్యలు తీసుకోమని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్‌:** మినిష్టరు గారు.

**శ్రీ శిద్దా రాఘవరావు (దర్శి):** అధ్యక్షా, గౌరవసభ్యులు ఆనందరావు గారు రావులపాలెం నుండి అమలాపురం రోడ్డు గురించి మాట్లాడటం జరిగింది. ఇది 34.6కి.మీలు. దీనికి ఒకటిన్నర గంట సమయం తీసుకుంటోందని వారు చెప్పారు. కోనసీమలో దీనికి టూరిజం importance ఇవ్వాలని వారు చెప్పడం జరిగింది. దీనికి ప్రతిపాదనలు కూడా ఆల్‌రెడీ పూర్తి చెయ్యడం జరిగింది.

**9.10am**

త్వరలో పిపిపి మోడ్‌లో annuity సిస్టమ్‌లో దీనిని పూర్తి చేసి ఇమ్మిడియట్‌గా ముందుకు పోవడానికి చర్యలు తీసుకుంటామని తెలియపరుస్తున్నాను. అట్లాగే గౌరవ సభ్యులు సూర్యారావుగారు అడిగిన దానికి NH 216 ఒంగోలు నుంచి కత్తిపూడు రోడ్డు ఇది రాజోలు నుంచి మొదలౌవుతుందని వారు చెప్పడం జరిగింది. దానికి సంబంధించిన ఇష్యూలు ఉంటే సూర్యారావుగారు నాకు ఒక రిపోర్టు ఇస్తే తప్పకుండా దాని మీద మా అధికారులతో మాట్లాడి దానికి కన్సెక్టివిటీ ఏవిధంగా మార్చాలో కూడా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అట్లాగే గౌరవ సభ్యులు

శ్రీకాంత్‌రెడ్డిగారు రాయచోటిలో ఒక 10శాతం బ్యాలెన్స్ ఉందని చెప్పారు. ఇమ్మిడియట్‌గా టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి దీనికి సంబంధించిన రిప్లై పంపించి, అధికారులను ఆదేశించి, ఇమ్మిడియట్‌గా పూర్తి చేసే బాధ్యత కూడా తీసుకుంటాను. అట్లాగే కదిరి గౌరవ సభ్యులు కదిరిలో రింగ్‌రోడ్డు గురించి వారు అడగటం జరిగింది. వాటి పనుల గురించి కూడా ఇమ్మిడియట్‌గా నిర్ణయం తీసుకొని ముందుకు వెళతాం.. అట్లాగే ప్రభాకర్ చౌదరిగారు కూడా అనంతపురం టౌన్‌లో మొన్న వెళ్లినప్పుడు రింగురోడ్డు కూడా పరిశీలించడం జరిగింది. ఆ ప్రతిపాదనలు కూడా పూర్తి చేస్తాం. అది కూడా తప్పకుండా మొదలు పెడతాం.

గౌరవ సభ్యులు కూన రవికుమార్ గారు అడిగిన State highways నుంచి కొన్ని ఇటు AVR Road గానీ, కళింగపట్నం రోడ్డు ఒక 10కిలోమీటర్ల రోడ్డు నుంచి వారు అడగటం జరిగింది. ఇది State highways నుంచి నేషనల్ హైవేస్ ఏవైనా ట్రాన్స్‌ఫర్ ఉందా అని వారు అడుగుతున్నారు. తప్పకుండా దానికి సంబంధించి డిటేయిల్స్ అన్ని మీకు పంపించి, దానికి సంబంధించిన ఆన్సర్ మీకు ఇస్తాను. ఏదైనా రాష్ట్రంలో ఈరోజు అన్ని రోడ్లు కూడా ఎక్కడికక్కడ శరవేగంతో నిర్మాణాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో రాబోయే రెండు సంవత్సరాల్లో అన్ని రోడ్లు కూడా పూర్తి చేస్తాం. గౌరవ ముఖ్యమంత్రిగారు రోడ్లుకి ప్రాధాన్యం ఇచ్చారు. ఇవన్నీ కూడా పూర్తి చేసుకొని ముందుకు వెళుతున్నాం.

( ఆసందర్భంలో ప్రతిపక్ష సభ్యులు నిన్న కూడా మనుషులు చనిపోయారు ఆ బ్రిడ్జి గురించి ఒకసారి పరిశీలించండని అన్నారు)

**శ్రీ సిద్ధా రాఘవరావుః** చేద్దాం అండి.

**మిస్టర్ స్పీకర్ః ది క్వశ్చన్ నెం.3010(113) మినిస్టర్ ఫర్ మైనారిటీ వెల్ఫేర్**

**ప్రశ్న నెం.3010 (113)**

**సర్వశ్రీ డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మహ్మద్ ముస్తఫా షేక్, అమ్జాద్ బాషా షేక్ బేపరి, వై.సాయి ప్రసాద్ రెడ్డి, డా. దేశాయి తిప్పా రెడ్డి – ఎమ్మెల్యేలు.**

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రిగారు దయచేసి క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీ వర్గాల వారికి అమలుచేస్తున్న దుల్హన్ పథకం క్రింద 02-04-2015 నుండి 21-12-2016 వరకు తేదీ వారీగా అందిన దరఖాస్తుల సంఖ్య ఎంత?

ఆ) అందిన దరఖాస్తులలో ఇప్పటి వరకు పరిశీలించి, పరిష్కరించిన జిల్లా వారీ దరఖాస్తుల సంఖ్య ఎంత? చెల్లించిన మొత్తం ఎంత? పెండింగులో ఉన్న దరఖాస్తుల సంఖ్య ఎంత? అందుకు గల కారణాలేమిటి?

ఇ) దుల్హన్ పథకం క్రింద ఇప్పటివరకు విడుదల చేసిన నిధుల పరిమాణం ఎంత? ఖర్చు చేసిన మొత్తం ఎంత? అందుకు సంబంధించిన జిల్లా వారీ వివరాలేమిటి?

ఈ) పెండింగులో ఉన్న దరఖాస్తులను ఎప్పటిలోగా పరిష్కరించడమవుతుంది?

**గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి (శ్రీ పల్లె రఘునాథరెడ్డి) గారి సమాధానంః**

అ) దుల్హన్ పథకం క్రింద 02-04-2015 నుండి 21-12-2016 వరకు అందిన దరఖాస్తుల సంఖ్య 20,027గా ఉంది. తేదీ వారీ వివరాలను అనుబంధం-1 లో ఇవ్వడమయింది.

ఆ) దుల్హన్ పథకం క్రింది దరఖాస్తులను స్వీకరించడం మరియు క్లెయింలను మంజూరుచేయడం ఒక నిరంతరం ప్రక్రియగా ఉంది.

అందిన మొత్తం 20,027 దరఖాస్తులలో 12,406 దరఖాస్తులను మంజూరుచేయడమయింది. రూ.62.03 కోట్ల మొత్తాన్ని చెల్లించడమయింది. 25-03-2017 నాటికి పెండింగులో ఉన్న దరఖాస్తుల సంఖ్య 7,621గా ఉంది. పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించడమవుతున్నది. పరిశీలన ప్రక్రియ పూర్తయిన తరువాత క్లెయింలను చెల్లించడమవుతుంది.

అందిన, మంజూరు చేసిన, పెండింగులో ఉన్న దరఖాస్తులు జిల్లా వారీ సంఖ్యను అనుబంధం-2 లో ఇవ్వడమయింది.

ఇ) దుల్హన్ పథకం క్రింద రూ.70.77 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది. ఈ మొత్తంలో 2015-16 సంవత్సరంలో రూ.16.00 కోట్లను మరియు 2016-17 సంవత్సరంలో రూ.54.77 కోట్లను విడుదల చేయడమయింది. పైన విడుదల చేసిన మొత్తాలకు గాను 25-03-2017 నాటికి రూ.62.03 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది. అందులో 2015-16 సంవత్సరంలో రూ.12.92 కోట్లు, 2016-17 సంవత్సరంలో రూ.49.11 కోట్లను ఖర్చు చేయడమయింది.

ఈ ) 25-03-2017 నాటికి పెండింగులో ఉన్న మిగిలిన 7,621 దరఖాస్తులను పరిశీలించి, 2017, మే నాటికి అర్హత గల అభ్యర్థులకు మంజూరును ఇవ్వడమవుతుంది.

Annexure-I

The number of applications received date wise from 02.04.2015 to 21.12.2016 under Dulhan Scheme

| Sl No | Date | No.of applications |
|---|---|---|
| 1 | Jun 01, 2015 | 1 |
| 2 | Jun 02, 2015 | 8 |
| 3 | Jun 03, 2015 | 6 |
| 4 | Jun 04, 2015 | 10 |
| 5 | Jun 05, 2015 | 7 |
| 6 | Jun 06, 2015 | 4 |
| 7 | Jun 07, 2015 | 3 |
| 8 | Jun 08, 2015 | 7 |
| 9 | Jun 09, 2015 | 4 |
| 10 | Jun 10, 2015 | 2 |
| 11 | Jun 11, 2015 | 5 |
| 12 | Jun 13, 2015 | 1 |
| 13 | Jun 14, 2015 | 1 |
| 14 | Jun 15, 2015 | 5 |
| 15 | Jun 16, 2015 | 1 |
| 16 | Jun 17, 2015 | 2 |
| 17 | Jun 19, 2015 | 2 |
| 18 | Jun 20, 2015 | 7 |
| 19 | Jun 22, 2015 | 4 |
| 20 | Jun 23, 2015 | 4 |
| 21 | Jun 24, 2015 | 6 |
| 22 | Jun 25, 2015 | 12 |
| 23 | Jun 26, 2015 | 6 |
| 24 | Jun 27, 2015 | 10 |
| 25 | Jun 28, 2015 | 2 |
| 26 | Jun 29, 2015 | 5 |
| 27 | Jun 30, 2015 | 5 |
| 28 | Jul 01, 2015 | 10 |
| 29 | Jul 02, 2015 | 15 |
| 30 | Jul 03, 2015 | 13 |
| 31 | Jul 04, 2015 | 6 |
| 32 | Jul 05, 2015 | 3 |
| 33 | Jul 06, 2015 | 7 |
| 34 | Jul 07, 2015 | 6 |
| 35 | Jul 08, 2015 | 12 |
| 36 | Jul 09, 2015 | 18 |
| 37 | Jul 10, 2015 | 12 |
| 38 | Jul 11, 2015 | 9 |
| 39 | Jul 12, 2015 | 1 |
| 40 | Jul 13, 2015 | 9 |
| 41 | Jul 14, 2015 | 5 |
| 42 | Jul 15, 2015 | 7 |
| 43 | Jul 16, 2015 | 15 |
| 44 | Jul 17, 2015 | 15 |
| 45 | Jul 19, 2015 | 1 |
| 46 | Jul 20, 2015 | 5 |
| 47 | Jul 21, 2015 | 12 |
| 48 | Jul 22, 2015 | 10 |
| 49 | Jul 23, 2015 | 12 |
| 50 | Jul 24, 2015 | 8 |
| 51 | Jul 25, 2015 | 16 |
| 52 | Jul 26, 2015 | 3 |
| 53 | Jul 27, 2015 | 17 |
| 54 | Jul 28, 2015 | 18 |
| 55 | Jul 29, 2015 | 8 |
| 56 | Jul 30, 2015 | 12 |
| 57 | Jul 31, 2015 | 8 |
| 58 | Aug 01, 2015 | 4 |
| 59 | Aug 02, 2015 | 3 |
| 60 | Aug 03, 2015 | 11 |
| 61 | Aug 04, 2015 | 15 |
| 62 | Aug 05, 2015 | 20 |
| 63 | Aug 06, 2015 | 21 |
| 64 | Aug 07, 2015 | 10 |
| 65 | Aug 08, 2015 | 14 |
| 66 | Aug 09, 2015 | 6 |
| 67 | Aug 10, 2015 | 10 |
| 68 | Aug 11, 2015 | 6 |
| 69 | Aug 12, 2015 | 10 |
| 70 | Aug 13, 2015 | 18 |
| 71 | Aug 14, 2015 | 11 |
| 72 | Aug 15, 2015 | 7 |
| 73 | Aug 16, 2015 | 3 |
| 74 | Aug 17, 2015 | 3 |
| 75 | Aug 18, 2015 | 12 |
| 76 | Aug 19, 2015 | 5 |
| 77 | Aug 20, 2015 | 12 |
| 78 | Aug 21, 2015 | 21 |
| 79 | Aug 22, 2015 | 12 |
| 80 | Aug 23, 2015 | 2 |
| 81 | Aug 24, 2015 | 14 |
| 82 | Aug 25, 2015 | 16 |
| 83 | Aug 26, 2015 | 23 |
| 84 | Aug 27, 2015 | 31 |
| 85 | Aug 28, 2015 | 12 |
| 86 | Aug 29, 2015 | 5 |
| 87 | Aug 30, 2015 | 5 |
| 88 | Aug 31, 2015 | 13 |
| 89 | Sep 01, 2015 | 21 |
| 90 | Sep 02, 2015 | 18 |
| 91 | Sep 03, 2015 | 15 |
| 92 | Sep 04, 2015 | 30 |
| 93 | Sep 05, 2015 | 21 |

| Sl No | Date | No.of applications |
|---|---|---|
| 94 | Sep 06, 2015 | 5 |
| 95 | Sep 07, 2015 | 25 |
| 96 | Sep 08, 2015 | 44 |
| 97 | Sep 09, 2015 | 44 |
| 98 | Sep 10, 2015 | 36 |
| 99 | Sep 11, 2015 | 36 |
| 100 | Sep 12, 2015 | 29 |
| 101 | Sep 13, 2015 | 8 |
| 102 | Sep 14, 2015 | 29 |
| 103 | Sep 15, 2015 | 27 |
| 104 | Sep 16, 2015 | 24 |
| 105 | Sep 17, 2015 | 17 |
| 106 | Sep 18, 2015 | 32 |
| 107 | Sep 19, 2015 | 24 |
| 108 | Sep 20, 2015 | 12 |
| 109 | Sep 21, 2015 | 36 |
| 110 | Sep 22, 2015 | 34 |
| 111 | Sep 23, 2015 | 27 |
| 112 | Sep 24, 2015 | 33 |
| 113 | Sep 25, 2015 | 5 |
| 114 | Sep 26, 2015 | 19 |
| 115 | Sep 27, 2015 | 5 |
| 116 | Sep 28, 2015 | 24 |
| 117 | Sep 29, 2015 | 35 |
| 118 | Sep 30, 2015 | 20 |
| 119 | Oct 01, 2015 | 26 |
| 120 | Oct 02, 2015 | 23 |
| 121 | Oct 03, 2015 | 22 |
| 122 | Oct 04, 2015 | 6 |
| 123 | Oct 05, 2015 | 22 |
| 124 | Oct 06, 2015 | 29 |
| 125 | Oct 07, 2015 | 24 |
| 126 | Oct 08, 2015 | 16 |
| 127 | Oct 09, 2015 | 26 |
| 128 | Oct 10, 2015 | 6 |
| 129 | Oct 11, 2015 | 3 |
| 130 | Oct 12, 2015 | 21 |
| 131 | Oct 13, 2015 | 19 |
| 132 | Oct 14, 2015 | 29 |
| 133 | Oct 15, 2015 | 30 |
| 134 | Oct 16, 2015 | 13 |
| 135 | Oct 17, 2015 | 18 |
| 136 | Oct 18, 2015 | 13 |
| 137 | Oct 19, 2015 | 24 |
| 138 | Oct 20, 2015 | 17 |
| 139 | Oct 21, 2015 | 12 |
| 140 | Oct 22, 2015 | 9 |
| 141 | Oct 23, 2015 | 14 |
| 142 | Oct 24, 2015 | 10 |
| 143 | Oct 25, 2015 | 3 |
| 144 | Oct 26, 2015 | 16 |
| 145 | Oct 27, 2015 | 15 |
| 146 | Oct 28, 2015 | 24 |
| 147 | Oct 29, 2015 | 13 |
| 148 | Oct 30, 2015 | 13 |
| 149 | Oct 31, 2015 | 25 |
| 150 | Nov 01, 2015 | 15 |
| 151 | Nov 02, 2015 | 36 |
| 152 | Nov 03, 2015 | 42 |
| 153 | Nov 04, 2015 | 35 |
| 154 | Nov 05, 2015 | 55 |
| 155 | Nov 06, 2015 | 29 |
| 156 | Nov 07, 2015 | 54 |
| 157 | Nov 08, 2015 | 11 |
| 158 | Nov 09, 2015 | 28 |
| 159 | Nov 10, 2015 | 27 |
| 160 | Nov 11, 2015 | 15 |
| 161 | Nov 12, 2015 | 27 |
| 162 | Nov 13, 2015 | 40 |
| 163 | Nov 14, 2015 | 43 |
| 164 | Nov 15, 2015 | 8 |
| 165 | Nov 16, 2015 | 24 |
| 166 | Nov 17, 2015 | 22 |
| 167 | Nov 18, 2015 | 45 |
| 168 | Nov 19, 2015 | 32 |
| 169 | Nov 20, 2015 | 41 |
| 170 | Nov 21, 2015 | 31 |
| 171 | Nov 22, 2015 | 15 |
| 172 | Nov 23, 2015 | 27 |
| 173 | Nov 24, 2015 | 30 |
| 174 | Nov 25, 2015 | 45 |
| 175 | Nov 26, 2015 | 37 |
| 176 | Nov 27, 2015 | 41 |
| 177 | Nov 28, 2015 | 50 |
| 178 | Nov 29, 2015 | 13 |
| 179 | Nov 30, 2015 | 38 |
| 180 | Dec 01, 2015 | 40 |
| 181 | Dec 02, 2015 | 36 |
| 182 | Dec 03, 2015 | 30 |
| 183 | Dec 04, 2015 | 37 |
| 184 | Dec 05, 2015 | 36 |
| 185 | Dec 06, 2015 | 4 |
| 186 | Dec 07, 2015 | 50 |
| 187 | Dec 08, 2015 | 33 |
| 188 | Dec 09, 2015 | 36 |
| 189 | Dec 10, 2015 | 12 |
| 190 | Dec 11, 2015 | 40 |
| 191 | Dec 12, 2015 | 31 |
| 192 | Dec 13, 2015 | 6 |
| 193 | Dec 14, 2015 | 33 |

| Sl No | Date | No.of applications |
|---|---|---|
| 194 | Dec 15, 2015 | 37 |
| 195 | Dec 16, 2015 | 35 |
| 196 | Dec 17, 2015 | 32 |
| 197 | Dec 18, 2015 | 34 |
| 198 | Dec 19, 2015 | 31 |
| 199 | Dec 20, 2015 | 11 |
| 200 | Dec 21, 2015 | 33 |
| 201 | Dec 22, 2015 | 40* |
| 202 | Dec 23, 2015 | 28 |
| 203 | Dec 24, 2015 | 28 |
| 204 | Dec 25, 2015 | 26 |
| 205 | Dec 26, 2015 | 29 |
| 206 | Dec 27, 2015 | 4 |
| 207 | Dec 28, 2015 | 42 |
| 208 | Dec 29, 2015 | 46 |
| 209 | Dec 30, 2015 | 24 |
| 210 | Dec 31, 2015 | 34 |
| 211 | Jan 01, 2016 | 16 |
| 212 | Jan 02, 2016 | 51 |
| 213 | Jan 03, 2016 | 8 |
| 214 | Jan 04, 2016 | 37 |
| 215 | Jan 05, 2016 | 39 |
| 216 | Jan 06, 2016 | 33 |
| 217 | Jan 07, 2016 | 35 |
| 218 | Jan 08, 2016 | 31 |
| 219 | Jan 09, 2016 | 27 |
| 220 | Jan 10, 2016 | 2 |
| 221 | Jan 11, 2016 | 27 |
| 222 | Jan 12, 2016 | 22 |
| 223 | Jan 13, 2016 | 20 |
| 224 | Jan 14, 2016 | 22 |
| 225 | Jan 15, 2016 | 11 |
| 226 | Jan 16, 2016 | 19 |
| 227 | Jan 17, 2016 | 5 |
| 228 | Jan 18, 2016 | 36 |
| 229 | Jan 19, 2016 | 38 |
| 230 | Jan 20, 2016 | 38 |
| 231 | Jan 21, 2016 | 40 |
| 232 | Jan 22, 2016 | 44 |
| 233 | Jan 23, 2016 | 30 |
| 234 | Jan 24, 2016 | 14 |
| 235 | Jan 25, 2016 | 27 |
| 236 | Jan 26, 2016 | 21 |
| 237 | Jan 27, 2016 | 32 |
| 238 | Jan 28, 2016 | 33 |
| 239 | Jan 29, 2016 | 53 |
| 240 | Jan 30, 2016 | 48 |
| 241 | Jan 31, 2016 | 12 |
| 242 | Feb 01, 2016 | 55 |
| 243 | Feb 02, 2016 | 37 |

| Sl No | Date | No.of applications |
|---|---|---|
| 244 | Feb 03, 2016 | 47 |
| 245 | Feb 04, 2016 | 25 |
| 246 | Feb 05, 2016 | 38 |
| 247 | Feb 06, 2016 | 40 |
| 248 | Feb 07, 2016 | 4 |
| 249 | Feb 08, 2016 | 34 |
| 250 | Feb 09, 2016 | 39 |
| 251 | Feb 10, 2016 | 50 |
| 252 | Feb 11, 2016 | 36 |
| 253 | Feb 12, 2016 | 35 |
| 254 | Feb 13, 2016 | 41 |
| 255 | Feb 14, 2016 | 15 |
| 256 | Feb 15, 2016 | 46 |
| 257 | Feb 16, 2016 | 47 |
| 258 | Feb 17, 2016 | 46 |
| 259 | Feb 18, 2016 | 37 |
| 260 | Feb 19, 2016 | 42 |
| 261 | Feb 20, 2016 | 53 |
| 262 | Feb 21, 2016 | 16 |
| 263 | Feb 22, 2016 | 44 |
| 264 | Feb 23, 2016 | 53 |
| 265 | Feb 24, 2016 | 59 |
| 266 | Feb 25, 2016 | 60 |
| 267 | Feb 26, 2016 | 35 |
| 268 | Feb 27, 2016 | 48 |
| 269 | Feb 28, 2016 | 14 |
| 270 | Feb 29, 2016 | 43 |
| 271 | Mar 01, 2016 | 42 |
| 272 | Mar 02, 2016 | 65 |
| 273 | Mar 03, 2016 | 59 |
| 274 | Mar 04, 2016 | 52 |
| 275 | Mar 05, 2016 | 53 |
| 276 | Mar 06, 2016 | 16 |
| 277 | Mar 07, 2016 | 29 |
| 278 | Mar 08, 2016 | 55 |
| 279 | Mar 09, 2016 | 37 |
| 280 | Mar 10, 2016 | 64 |
| 281 | Mar 11, 2016 | 68 |
| 282 | Mar 12, 2016 | 43 |
| 283 | Mar 13, 2016 | 11 |
| 284 | Mar 14, 2016 | 48 |
| 285 | Mar 15, 2016 | 56 |
| 286 | Mar 16, 2016 | 60 |
| 287 | Mar 17, 2016 | 50 |
| 288 | Mar 18, 2016 | 42 |
| 289 | Mar 19, 2016 | 47 |
| 290 | Mar 20, 2016 | 13 |
| 291 | Mar 21, 2016 | 50 |
| 292 | Mar 22, 2016 | 40 |
| 293 | Mar 23, 2016 | 37 |

| Sl No | Date | No.of applications |
|---|---|---|
| 294 | Mar 24, 2016 | 47 |
| 295 | Mar 25, 2016 | 44 |
| 296 | Mar 26, 2016 | 27 |
| 297 | Mar 27, 2016 | [illegible] |
| 298 | Mar 28, 2016 | 53 |
| 299 | Mar 29, 2016 | 58 |
| 300 | Mar 30, 2016 | 58 |
| 301 | Mar 31, 2016 | 40 |
| 302 | Apr 01, 2016 | 44 |
| 303 | Apr 02, 2016 | 36 |
| 304 | Apr 03, 2016 | 4 |
| 305 | Apr 04, 2016 | 39 |
| 306 | Apr 05, 2016 | 35 |
| 307 | Apr 06, 2016 | 39 |
| 308 | Apr 07, 2016 | 45 |
| 309 | Apr 08, 2016 | 23 |
| 310 | Apr 09, 2016 | 38 |
| 311 | Apr 10, 2016 | 8 |
| 312 | Apr 11, 2016 | 44 |
| 313 | Apr 12, 2016 | 33 |
| 314 | Apr 13, 2016 | 33 |
| 315 | Apr 14, 2016 | 22 |
| 316 | Apr 15, 2016 | 30 |
| 317 | Apr 16, 2016 | 41 |
| 318 | Apr 17, 2016 | 12 |
| 319 | Apr 18, 2016 | 32 |
| 320 | Apr 19, 2016 | 33 |
| 321 | Apr 20, 2016 | 48 |
| 322 | Apr 21, 2016 | 46 |
| 323 | Apr 22, 2016 | 37 |
| 324 | Apr 23, 2016 | 38 |
| 325 | Apr 24, 2016 | 7 |
| 326 | Apr 25, 2016 | 29 |
| 327 | Apr 26, 2016 | 31 |
| 328 | Apr 27, 2016 | 36 |
| 329 | Apr 28, 2016 | 40 |
| 330 | Apr 29, 2016 | 45 |
| 331 | Apr 30, 2016 | 44 |
| 332 | May 01, 2016 | 16 |
| 333 | May 02, 2016 | 43 |
| 334 | May 03, 2016 | 43 |
| 335 | May 04, 2016 | 36 |
| 336 | May 05, 2016 | 32 |
| 337 | May 06, 2016 | 31 |
| 338 | May 07, 2016 | 46 |
| 339 | May 08, 2016 | 17 |
| 340 | May 09, 2016 | 40 |
| 341 | May 10, 2016 | 45 |
| 342 | May 11, 2016 | 55 |
| 343 | May 12, 2016 | 46 |
| 344 | May 13, 2016 | 33 |
| 345 | May 14, 2016 | 39 |
| 346 | May 15, 2016 | 23 |
| 347 | May 16, 2016 | 39 |
| 348 | May 17, 2016 | 47 |
| 349 | May 18, 2016 | 51 |
| 350 | May 19, 2016 | 38 |
| 351 | May 20, 2016 | 23 |
| 352 | May 21, 2016 | 39 |
| 353 | May 22, 2016 | 16 |
| 354 | May 23, 2016 | 40 |
| 355 | May 24, 2016 | 53 |
| 356 | May 25, 2016 | 52 |
| 357 | May 26, 2016 | 33 |
| 358 | May 27, 2016 | 23 |
| 359 | May 28, 2016 | 24 |
| 360 | May 29, 2016 | 19 |
| 361 | May 30, 2016 | 27 |
| 362 | May 31, 2016 | 33 |
| 363 | Jun 01, 2016 | 39 |
| 364 | Jun 02, 2016 | 20 |
| 365 | Jun 03, 2016 | 28 |
| 366 | Jun 04, 2016 | 19 |
| 367 | Jun 05, 2016 | 9 |
| 368 | Jun 06, 2016 | 37 |
| 369 | Jun 07, 2016 | 32 |
| 370 | Jun 08, 2016 | 42 |
| 371 | Jun 09, 2016 | 31 |
| 372 | Jun 10, 2016 | 29 |
| 373 | Jun 11, 2016 | 31 |
| 374 | Jun 12, 2016 | 10 |
| 375 | Jun 13, 2016 | 44 |
| 376 | Jun 14, 2016 | 42 |
| 377 | Jun 15, 2016 | 36 |
| 378 | Jun 16, 2016 | 48 |
| 379 | Jun 17, 2016 | 37 |
| 380 | Jun 18, 2016 | 44 |
| 381 | Jun 19, 2016 | 20 |
| 382 | Jun 20, 2016 | 37 |
| 383 | Jun 21, 2016 | 28 |
| 384 | Jun 22, 2016 | 34 |
| 385 | Jun 23, 2016 | 40 |
| 386 | Jun 24, 2016 | 38 |
| 387 | Jun 25, 2016 | 41 |
| 388 | Jun 26, 2016 | 14 |
| 389 | Jun 27, 2016 | 40 |
| 390 | Jun 28, 2016 | 43 |
| 391 | Jun 29, 2016 | 35 |
| 392 | Jun 30, 2016 | 35 |
| 393 | Jul 01, 2016 | 34 |

| Sl No | Date | No of applications |
|---|---|---|
| 394 | Jul 02, 2016 | 30 |
| 395 | Jul 03, 2016 | 13 |
| 396 | Jul 04, 2016 | 31 |
| 397 | Jul 05, 2016 | 25 |
| 398 | Jul 06, 2016 | 31 |
| 399 | Jul 07, 2016 | 5 |
| 400 | Jul 08, 2016 | 16 |
| 401 | Jul 09, 2016 | 26 |
| 402 | Jul 11, 2016 | 2 |
| 403 | Jul 12, 2016 | 54 |
| 404 | Jul 13, 2016 | 49 |
| 405 | Jul 14, 2016 | 55 |
| 406 | Jul 15, 2016 | 47 |
| 407 | Jul 16, 2016 | 39 |
| 408 | Jul 17, 2016 | 8 |
| 409 | Jul 18, 2016 | 37 |
| 410 | Jul 19, 2016 | 43 |
| 411 | Jul 20, 2016 | 26 |
| 412 | Jul 21, 2016 | 46 |
| 413 | Jul 22, 2016 | 31 |
| 414 | Jul 23, 2016 | 39 |
| 415 | Jul 24, 2016 | 18 |
| 416 | Jul 25, 2016 | 49 |
| 417 | Jul 26, 2016 | 36 |
| 418 | Jul 27, 2016 | 61 |
| 419 | Jul 28, 2016 | 40 |
| 420 | Jul 29, 2016 | 15 |
| 421 | Jul 30, 2016 | 43 |
| 422 | Jul 31, 2016 | 11 |
| 423 | Aug 01, 2016 | 48 |
| 424 | Aug 02, 2016 | 28 |
| 425 | Aug 03, 2016 | 40 |
| 426 | Aug 04, 2016 | 26 |
| 427 | Aug 05, 2016 | 39 |
| 428 | Aug 06, 2016 | 34 |
| 429 | Aug 07, 2016 | 11 |
| 430 | Aug 08, 2016 | 38 |
| 431 | Aug 09, 2016 | 35 |
| 432 | Aug 10, 2016 | 30 |
| 433 | Aug 11, 2016 | 39 |
| 434 | Aug 12, 2016 | 23 |
| 435 | Aug 13, 2016 | 34 |
| 436 | Aug 14, 2016 | 8 |
| 437 | Aug 15, 2016 | 20 |
| 438 | Aug 16, 2016 | 28 |
| 439 | Aug 17, 2016 | 33 |
| 440 | Aug 18, 2016 | 25 |
| 441 | Aug 19, 2016 | 41 |
| 442 | Aug 20, 2016 | 46 |
| 443 | Aug 21, 2016 | 7 |

| Sl No | Date | No.of applications |
|---|---|---|
| 444 | Aug 22, 2016 | 40 |
| 445 | Aug 23, 2016 | 59 |
| 446 | Aug 24, 2016 | 41 |
| 447 | Aug 25, 2016 | 43 |
| 448 | Aug 26, 2016 | 35 |
| 449 | Aug 27, 2016 | 27 |
| 450 | Aug 28, 2016 | 10 |
| 451 | Aug 29, 2016 | 46 |
| 452 | Aug 30, 2016 | 45 |
| 453 | Aug 31, 2016 | 50 |
| 454 | Sep 01, 2016 | 57 |
| 455 | Sep 02, 2016 | 44 |
| 456 | Sep 03, 2016 | 38 |
| 457 | Sep 04, 2016 | 8 |
| 458 | Sep 05, 2016 | 23 |
| 459 | Sep 06, 2016 | 40 |
| 460 | Sep 07, 2016 | 41 |
| 461 | Sep 08, 2016 | 64 |
| 462 | Sep 09, 2016 | 38 |
| 463 | Sep 10, 2016 | 26 |
| 464 | Sep 11, 2016 | 25 |
| 465 | Sep 12, 2016 | 41 |
| 466 | Sep 13, 2016 | 9 |
| 467 | Sep 14, 2016 | 23 |
| 468 | Sep 15, 2016 | 42 |
| 469 | Sep 16, 2016 | 43 |
| 470 | Sep 17, 2016 | 61 |
| 471 | Sep 18, 2016 | 10 |
| 472 | Sep 19, 2016 | 44 |
| 473 | Sep 20, 2016 | 46 |
| 474 | Sep 21, 2016 | 56 |
| 475 | Sep 22, 2016 | 44 |
| 476 | Sep 23, 2016 | 33 |
| 477 | Sep 24, 2016 | 50 |
| 478 | Sep 25, 2016 | 12 |
| 479 | Sep 26, 2016 | 31 |
| 480 | Sep 27, 2016 | 53 |
| 481 | Sep 28, 2016 | 32 |
| 482 | Sep 29, 2016 | 46 |
| 483 | Sep 30, 2016 | 40 |
| 484 | Oct 01, 2016 | 60 |
| 485 | Oct 02, 2016 | 20 |
| 486 | Oct 03, 2016 | 40 |
| 487 | Oct 04, 2016 | 45 |
| 488 | Oct 05, 2016 | 60 |
| 489 | Oct 06, 2016 | 50 |
| 490 | Oct 07, 2016 | 47 |
| 491 | Oct 08, 2016 | 34 |
| 492 | Oct 09, 2016 | 7 |
| 493 | Oct 10, 2016 | 49 |

| Sl No | Date | No.of applications |
|---|---|---|
| 494 | Oct 11, 2016 | 23 |
| 495 | Oct 12, 2016 | 14 |
| 496 | Oct 13, 2016 | 39 |
| 497 | Oct 14, 2016 | 41 |
| 498 | Oct 15, 2016 | 41 |
| 499 | Oct 16, 2016 | 16 |
| 500 | Oct 17, 2016 | 57 |
| 501 | Oct 18, 2016 | 60 |
| 502 | Oct 19, 2016 | 66 |
| 503 | Oct 20, 2016 | 57 |
| 504 | Oct 21, 2016 | 57 |
| 505 | Oct 22, 2016 | 41 |
| 506 | Oct 23, 2016 | 19 |
| 507 | Oct 24, 2016 | 46 |
| 508 | Oct 25, 2016 | 63 |
| 509 | Oct 26, 2016 | 56 |
| 510 | Oct 27, 2016 | 69 |
| 511 | Oct 28, 2016 | 43 |
| 512 | Oct 29, 2016 | 45 |
| 513 | Oct 30, 2016 | 15 |
| 514 | Oct 31, 2016 | 37 |
| 515 | Nov 01, 2016 | 39 |
| 516 | Nov 02, 2016 | 50 |
| 517 | Nov 03, 2016 | 43 |
| 518 | Nov 04, 2016 | 47 |
| 519 | Nov 05, 2016 | 27 |
| 520 | Nov 06, 2016 | 15 |
| 521 | Nov 07, 2016 | 42 |
| 522 | Nov 08, 2016 | 52 |
| 523 | Nov 09, 2016 | 32 |
| 524 | Nov 10, 2016 | 31 |
| 525 | Nov 11, 2016 | 21 |
| 526 | Nov 12, 2016 | 28 |
| 527 | Nov 13, 2016 | 13 |
| 528 | Nov 14, 2016 | 39 |
| 529 | Nov 15, 2016 | 35 |
| 530 | Nov 16, 2016 | 50 |
| 531 | Nov 17, 2016 | 36 |
| 532 | Nov 18, 2016 | 34 |
| 533 | Nov 19, 2016 | 37 |
| 534 | Nov 20, 2016 | 15 |
| 535 | Nov 21, 2016 | 41 |
| 536 | Nov 22, 2016 | 30 |
| 537 | Nov 23, 2016 | 33 |
| 538 | Nov 24, 2016 | 38 |
| 539 | Nov 25, 2016 | 15 |
| 540 | Nov 26, 2016 | 23 |
| 541 | Nov 27, 2016 | 7 |
| 542 | Nov 28, 2016 | 21 |
| 543 | Nov 29, 2016 | 23 |
| 544 | Nov 30, 2016 | 16 |
| 545 | Dec 01, 2016 | 27 |
| 546 | Dec 02, 2016 | 02 |
| 547 | Dec 03, 2016 | 21 |
| 548 | Dec 04, 2016 | 4 |
| 549 | Dec 05, 2016 | 13 |
| 550 | Dec 06, 2016 | 16 |
| 551 | Dec 07, 2016 | 29 |
| 552 | Dec 08, 2016 | 27 |
| 553 | Dec 09, 2016 | 17 |
| 554 | Dec 10, 2016 | 15 |
| 555 | Dec 11, 2016 | 10 |
| 556 | Dec 12, 2016 | 9 |
| 557 | Dec 13, 2016 | 20 |
| 558 | Dec 14, 2016 | 21 |
| 559 | Dec 15, 2016 | 16 |
| 560 | Dec 16, 2016 | 15 |
| 561 | Dec 17, 2016 | 58 |
| 562 | Dec 18, 2016 | 3 |
| 563 | Dec 19, 2016 | 17 |
| 564 | Dec 20, 2016 | 24 |
| 565 | Dec 21, 2016 | 20 |
| 566 | Dec 22, 2016 | 26 |
| 567 | Dec 23, 2016 | 29 |
| 568 | Dec 24, 2016 | 17 |
| 569 | Dec 25, 2016 | 7 |
| 570 | Dec 26, 2016 | 30 |
| 571 | Dec 27, 2016 | 14 |
| 572 | Dec 28, 2016 | 37 |
| 573 | Dec 29, 2016 | 22 |
| 574 | Dec 30, 2016 | 31 |
| 575 | Dec 31, 2016 | 26 |
| 576 | Jan 01, 2017 | 6 |
| 577 | Jan 02, 2017 | 29 |
| 578 | Jan 03, 2017 | 34 |
| 579 | Jan 04, 2017 | 20 |
| 580 | Jan 05, 2017 | 21 |
| 581 | Jan 06, 2017 | 31 |
| 582 | Jan 07, 2017 | 42 |
| 583 | Jan 08, 2017 | 13 |
| 584 | Jan 09, 2017 | 45 |
| 585 | Jan 10, 2017 | 53 |
| 586 | Jan 11, 2017 | 50 |
| 587 | Jan 12, 2017 | 36 |
| 588 | Jan 13, 2017 | 24 |
| 589 | Jan 14, 2017 | 22 |
| 590 | Jan 15, 2017 | 37 |
| 591 | Jan 16, 2017 | 34 |
| 592 | Jan 17, 2017 | 35 |
| 593 | Jan 18, 2017 | 35 |

| Sl No | Date | No.of applications |
|---|---|---|
| 594 | Jan 19, 2017 | 61 |
| 595 | Jan 20, 2017 | 37 |
| 596 | Jan 21, 2017 | 93 |
| 597 | Jan 22, 2017 | 13 |
| 598 | Jan 23, 2017 | 47 |
| 599 | Jan 24, 2017 | 67 |
| 600 | Jan 25, 2017 | 51 |
| 601 | Jan 26, 2017 | 31 |
| 602 | Jan 27, 2017 | 46 |
| 603 | Jan 28, 2017 | 52 |
| 604 | Jan 29, 2017 | 18 |
| 605 | Jan 30, 2017 | 46 |
| 606 | Jan 31, 2017 | 64 |
| 607 | Feb 01, 2017 | 81 |
| 608 | Feb 02, 2017 | 91 |
| 609 | Feb 03, 2017 | 47 |
| 610 | Feb 04, 2017 | 69 |
| 611 | Feb 05, 2017 | 34 |
| 612 | Feb 06, 2017 | 76 |
| 613 | Feb 07, 2017 | 80 |
| 614 | Feb 08, 2017 | 70 |
| 615 | Feb 09, 2017 | 77 |
| 616 | Feb 10, 2017 | 58 |
| 617 | Feb 11, 2017 | 56 |
| 618 | Feb 12, 2017 | 15 |
| 619 | Feb 13, 2017 | 74 |
| 620 | Feb 14, 2017 | 82 |
| 621 | Feb 15, 2017 | 71 |
| 622 | Feb 16, 2017 | 69 |
| 623 | Feb 17, 2017 | 69 |
| 624 | Feb 18, 2017 | 54 |
| 625 | Feb 19, 2017 | 17 |
| 626 | Feb 20, 2017 | 74 |
| 627 | Feb 21, 2017 | 58 |
| 628 | Feb 22, 2017 | 92 |
| 629 | Feb 23, 2017 | 67 |
| 630 | Feb 24, 2017 | 37 |
| 631 | Feb 25, 2017 | 37 |
| 632 | Feb 26, 2017 | 30 |
| 633 | Feb 27, 2017 | 69 |
| 634 | Feb 28, 2017 | 55 |
| 635 | Mar 01, 2017 | 50 |
| 636 | Mar 02, 2017 | 60 |
| 637 | Mar 03, 2017 | 57 |
| 638 | Mar 04, 2017 | 63 |
| 639 | Mar 05, 2017 | 18 |
| 640 | Mar 06, 2017 | 56 |
| 641 | Mar 07, 2017 | 73 |
| 642 | Mar 08, 2017 | 54 |
| 643 | Mar 09, 2017 | 46 |
| 644 | Mar 10, 2017 | 46 |
| 645 | Mar 11, 2017 | 36 |
| 646 | Mar 12, 2017 | 16 |
| 647 | Mar 13, 2017 | 53 |
| 648 | Mar 14, 2017 | 57 |
| 649 | Mar 15, 2017 | 54 |
| 650 | Mar 16, 2017 | 52 |
| 651 | Mar 17, 2017 | 35 |
| | TOTAL | 20,076 |

Annexure-II

District wise details of Dulhan Scheme

| Sl. No | Name of the District | No.of applications received | No.of applications sanctioned | Amount paid | No.of applications pending |
|---|---|---|---|---|---|
| 1 | West Godavari | 608 | 467 | 2,33,50,000 | 141 |
| 2 | Krishna | 1,467 | 1,085 | 5,42,50,000 | 382 |
| 3 | Guntur | 2,539 | 1,537 | 7,68,50,000 | 1002 |
| 4 | Anantapur | 2,555 | 1,584 | 7,92,00,000 | 971 |
| 5 | Visakhapatnam | 148 | 96 | 48,30,000 | 52 |
| 6 | Nellore | 1,747 | 1,006 | 5,03,00,000 | 741 |
| 7 | Vizianagaram | 79 | 49 | 24,50,000 | 30 |
| 8 | Prakasam | 1,142 | 567 | 2,83,50,000 | 575 |
| 9 | East Godavari | 323 | 241 | 1,20,50,000 | 82 |
| 10 | Kurnool | 4,940 | 2,929 | 14,64,50,000 | 2011 |
| 11 | Kadapa | 3,003 | 2,026 | 10,13,00,000 | 977 |
| 12 | Chittoor | 1.452 | 803 | 4,01,50,000 | 649 |
| 13 | Srikakulam | 24 | 16 | 8,00,000 | 8 |
| | Totals | 20027 | 12406 | 62,03,00,000 | 7621 |

Annexure - III

| S.No | Name of the District | Total Budget released 2015-16 | Total Budget released 2016-17 | Total amount Relesed |
|---|---|---|---|---|
| 1 | VISAKHAPATANAM | 5700000 | 15650000 | 21350000 |
| 2 | EAST GODAVARI | 5900000 | 10500000 | 16400000 |
| 3 | WEST GODAVARI | 8900000 | 18000000 | 26900000 |
| 4 | KRISHNA | 18150000 | 47300000 | 65450000 |
| 5 | GUNTUR | 25200000 | 55700000 | 80900000 |
| 6 | PRAKASAM | 9250000 | 35800000 | 45050000 |
| 7 | NELLORE | 11300000 | 50050000 | 61350000 |
| 8 | KURNOOL | 24900000 | 121550000 | 146450000 |
| 9 | ANANTAPUR | 16600000 | 64300000 | 80900000 |
| 10 | CHITTOR | 14900000 | 34550000 | 49450000 |
| 11 | Y.S.R CUDDAPA | 16800000 | 84750000 | 101550000 |
| 12 | VIZIANAGARAM SRIKAKULAM | 2400000 | 9550000 | 11950000 |
| | TOTALS | 160000000 | 547700000 | 707700000 |

**మిస్టర్ స్పీకర్ :** గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి గారూ..

**శ్రీ డా.గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి (నరసరావుపేట):** అధ్యక్షా, ఈ దుల్హన్ పథకం గురించి 2015-16 సంవత్సరంలో మొత్తం 7343 అప్లికేషన్లు వచ్చాయి. దీనికి గాను శాంక్షన్ అయిన అప్లికేషన్లు 2584 మాత్రమే. ఈ మిగిలిన 4759 అప్లికేషన్లను కూడా 2015-16వ సంవత్సరంలో పెండింగు పెట్టి, వీటిని 2016-17కి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అయితే, 2016-17 సంవత్సరంలో గమనిస్తే, డిసెంబరు నాటికి, మొత్తంగా 13783 అప్లికేషన్లు సేకరిస్తే, ఇందులో మంజూరైన అప్లికేషన్లు 6827 మాత్రమే. దాదాపు 7000 అప్లికేషన్లు డిసెంబరు నాటికి పెండింగులో ఉన్నాయి. మేము కోరేదేమంటే, ఏ సంవత్సరం అయితే అప్లికేషన్లు పెట్టుకున్నారో, ఆ సంవత్సరపు ఫైనాన్సియల్ ఇయర్‌లోనే వాటికి పూర్తి చేయాల్సిన అవసరముందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అలాగే, 2015-16లో రూ.16కోట్ల బడ్జెట్ అలాట్ చేస్తే, దీనికి ఖర్చుపెట్టింది సుమారు రూ.13 కోట్లు మాత్రమే. రూ.3 కోట్లు 2015-16లో మిగిలిపోయి ఉన్నాయి. అలానే, 2016-17కు సంబంధించి దాదాపు రూ.10 కోట్ల చిల్లర ఇప్పటికి కూడా మిగిలి ఉన్నాయి. మరి, దీన్నిబట్టి గమనిస్తే అపికేషన్ల పరిష్కారమనేది చాలా స్లోగా జరుగుతోంది. దాదాపు 60 శాతం అప్లికేషన్లు ప్రతీ సంవత్సరం కూడా వాయిదా పడుతూ వస్తున్నాయి. కాబట్టి, ఈ పథకాన్ని ఏవిధంగా అమలుచేస్తున్నారో ఒక్కసారి ఈ ఫిగర్లు చూస్తే అర్థమవుతుంది. అలానే, ఈ పథకం దరఖాస్తు చేసుకోవడం కోసం, ప్రభుత్వం జీవోలో కాలపరిమితిని నిర్ణయించారు. అదేంటంటే, పెళ్ళైపోయిన తరువాత 6 నెలల వరకు కూడా ఈ కాలపరిమితి అప్లై చేసుకోవడానికి ఉండే సమయాన్ని, ఈ ప్రభుత్వం రెండు నెలలకు కుదించింది. మేమనేదేమంటే, గ్రామీణ ప్రాంతాల్లో చాలా మందికి ఈ పథకం గురించి తెలియకపోవచ్చు, కొన్ని కారణాలవలన అప్లై చేసుకోవడం లేటు కావచ్చు. కాబట్టి, అప్లై చేసుకోవడానికి చెందిన ఈ కాలపరిమితిని 6 నెలలకు పొడిగించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే, కుటుంబ ఆదాయం లక్ష రూపాయలకు మించి పరిమితి ఉండడానికి వీలులేదని ఈ పథకంలో సూచించడం జరిగింది. ఇదే పథకం తెలంగాణలో ఆదాయ పరిమితి రూ.2లక్షల లోపు వరకు ఉన్నది. కాబట్టి, దయచేసి దీన్ని రెండు లక్షల వరకు పెంచవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. అలానే, ఈ పథకం ద్వారా వధువు అకౌంట్‌లో డిపాజిట్ చేయడం జరుగుతోంది. కానీ, ఇది తల్లిదండ్రుల పేరుమీద, ముఖ్యంగా తల్లి పేరు మీద ఉన్న ఖాతాలో నగదు జమ చేయవలసినదిగా కోరుతున్నాను. అలానే, ఏ సంవత్సరంలో అప్లై చేసుకున్నారో, ఆ సంవత్సరంలోనే వీళ్ళకి అందేటట్లు చూడాలనీ, దీనికి జీరో అకౌంట్, డ్వాక్రా బ్యాంక్ అకౌంటు కావాలని దీనికి పరిమితి విధించారు. దీనిని సడలించి తల్లిదండ్రి పేరుమీద విడుదల చేసే బాగుంటుందనీ, అలానే, ఏ సంవత్సరంలో కేటాయించిన నిధుల్ని, ఆ సంవత్సరలోనే విడుదల చేయాలనీ, అలాగే అప్లికేషన్లను వేగవంతంగా పరిష్కారం చేసి వాళ్ళకి అందించేవిధంగా చూడాలని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ ః** అమ్జద్ బాషా గారూ..

**శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి(కడప):** అధ్యక్షా, ఈ దుల్హన్ పథకం గురించి మంత్రిగారు సమాధానం ఇవ్వడం జరిగింది. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 2015–16, 2016–17 సంవత్సరాలకు గాను 20,027 అప్లికేషన్స్ రావడం జరిగిందని, దానిలో 12,406 అప్లికేషన్స్ శాంక్షన్ చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. దానికి మొత్తంగా రూ.62 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, మిగిలిన 7000ల చిల్లర అప్లికేషన్స్‌ను ఏవైతే పెండింగులో ఉన్నాయో అవికూడా పరిష్కరిస్తామని మంత్రిగారి సమాధానంలో చెప్పడం జరిగింది. అధ్యక్షా, నేను ఒక ఉదాహరణ చెప్తున్నాను. వైఎస్సార్ కడప జిల్లాకు 2015–16 సంవత్సరానికి సంబంధించి, వాళ్ళకు రాష్ట్ర ప్రభుత్వం 331 అని టార్గెట్ ఇచ్చారు. మరి, 2016–17 సంవత్సరానికి సంబంధించి 1695 టార్గెట్ ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, వైఎస్సార్‌కడప జిల్లాలో 3,003 అప్లికేషన్స్ రావడం జరిగింది. ఇప్పటివరకు 2,026 మాత్రమే పరిష్కరించడం జరిగింది. మిగిలిన వెయ్యి అప్లికేషన్స్‌ను అవి అతి త్వరలోనే మంత్రిగారు పరిష్కరించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. కానీ, గవర్నమెంటు టార్గెట్ ఎందుకు ఫిక్స్ చేసిందో మాకు అర్థం కావడం లేదు. అక్కడ అధికారులు ఏమి చెప్తున్నారంటే, 'మాకు టార్గెట్ ఇవ్వడం జరిగింది, దానికన్నా మనం ఎక్కువ ఇవ్వలేము, కేవలం గవర్నమెంటు ఎంత వరకు టార్గెట్ ఇచ్చిందో, అంతవరకే మాకు ఫండ్స్ కూడా రిలీజు కావడం జరుగుతుంది, దానికన్నా ఎక్కువ మేము ఇవ్వలేము' అని కూడా అక్కడి ప్రభుత్వాధికారులు చెప్పడం జరుగుతోంది. (బెల్) దీని ద్వారా గౌరవ మంత్రివర్యులకు చెబుతున్నాను. ఇది పేద ప్రజలకు సంబంధించింది. గతంలో ఆ మహానేత, దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర రెడ్డి గారు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఎందుకంటే, ముస్లిం మైనార్టీలు చాలా వెనుకబడి ఉన్నారు. వారు వారి పిల్లలకు పెళ్ళిళ్ళు కూడా చేసే పరిస్థితిలో లేరు. చాలా వెనుకబడిన ప్రాంతాల్లో చాలామంది పేద ప్రజలున్నారు. అలాంటోళ్ళను ఆదుకోవాలని ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

**9.20A M**

మీద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేసేదేమంటే ఈ పథకం పేద ప్రజలకు సంబంధించినది. గతంలో మహానేత, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ముస్లిం మైనారిటీలు చాలా వెనుకబడి ఉన్నారని, వారి పిల్లల పెళ్లిళ్లు కూడా చేయలేని పరిస్థితిలో చాలా మంది ఉన్నారు కాబట్టి అలాంటివారిని ఆదుకోవాలని ఇలాంటి మంచి పథకం ప్రవేశపెట్టారు. కానీ ప్రస్తుతం ఆ పథకంలో పరిమితులు పెట్టకుండా ఎన్ని దరఖాస్తులు వస్తే అన్నింటికీ ఈ పథకంలో పూర్తి నిధులు కేటాయించి విడుదల చేయాలని మీద్వారా కోరుతున్నాను.

**డా.దేశాయ్ తిప్పారెడ్డి (మదనపల్లె):** అధ్యక్షా, ఈ పథకంలో ఫార్మాలిటీస్ ఎక్కువగా పెట్టడంవలన తహశీల్దారు, కలెక్టర్ వద్ద పెండింగ్‌లో ఉంటున్నాయి. దానితోబాటు ఆదాయపరిమితి పెంచాల్సిన అవసరముంది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందడానికి ముతవల్లీ ఇచ్చిన సర్టిఫికెట్ సమర్పించినా కూడా తహశీల్దారు, కలెక్టర్లు కొర్రీలు పెడుతున్నారు. వారిచ్చిన సర్టిఫికెట్ శాంక్టిటీ కూడా లేకుండా పోతుంది. మదనపల్లిలో ఇమామ్‌లు, మౌజన్‌లు చాలా మంది ఉన్నా వారందరికీ వేతనాలు అందడంలేదు. మదనపల్లిలో ఇమాంలు, మౌజన్‌లు 60 మంది ఉంటే కేవలం పది మందికే ఇస్తున్నారు. అందరికీ వేతనాలు ఇవ్వాల్సిన అవసరముందని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

**శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి):** అధ్యక్షా, దారిద్ర్యరేఖకు దిగువనున్న ముస్లిం మైనారిటీలను తమ కుమార్తె వివాహ సందర్భంలో ఆదుకోవాలన్న ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు 9.4.2014న దుల్హన్ పథకాన్ని ప్రవేశపెట్టారు. గతంలో మాస్ మ్యారేజ్ స్కీం ఉండేది. ఆ తరవాత 2008వ సంవత్సరంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టగా అపుడు ఈ పథకానికి రూ.5కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారు. ఒక్కో వివాహానికి రూ.15వేలు మాత్రమే ఇచ్చేవారు. కొత్త కుటుంబానికి కావలసిన సామగ్రి అనగా మంచాలు, బీరువా, వంటసామగ్రిలకు ఆ మొత్తం ఇచ్చేవారు. 2012-13 సంవత్సరలో ఆ మొత్తాన్ని రూ.25వేలకు పెంచడం జరిగింది. ఆ మొత్తం చాలాదని ముస్లిం మైనారిటీలు, క్రిస్టియన్ మైనారిటీలను ఆదుకోవాలనే ఉద్దేశంతో జీవో నం.67, తేది.29.4.2015 ద్వారా ఆ మొత్తాన్ని రూ.50వేలకు పెంచుతూ ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది. ముస్లిం మైనారిటీల యువతులకు అపూర్వమైన కానుకను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చింది. ముస్లిం మైనారిటీలు అసలే పేదరికంలో ఉంటారు, కష్టకాలంలో ఉంటారు. పెండ్లి సమయంలో సొంత రక్తం పంచుకొన్న అన్నదమ్ములు కూడా ఇవ్వలేని పరిస్థితులలో ఈ ప్రభుత్వం వారిని కుటుంబసభ్యులకంటె మిన్నగా భావించి రూ.50వేలు ఇవ్వడం చాలా గొప్ప విషయం. గతంలో ఆ మొత్తం ఒక కోటి రూపాయలుంటే దానిని 2014-15లో రూ.5కోట్లకు, 2015-16లో రూ.16కోట్లకు, 2016-17లో 54.75కోట్లకు పెంచాం. ఈ సంవత్సరం అనగా 2017-18లో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.60కోట్లకు పెంచాం. ఈ విషయాలను ఒకసారి గమనిస్తే ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లుగా రాష్ట్రంలో మొత్తం 20,027 దరఖాస్తులు వచ్చాయి. జిల్లావారీగా చూస్తే పశ్చిమ గోదావరి జిల్లాలో 608 వస్తే 467 క్లియర్ చేశాం, 141 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి, ఒకటి ట్రెజరీలో పెండింగ్‌లో ఉంది.

కృష్ణా జిల్లాలో 1467 దరఖాస్తులు రాగా 1080 క్లియర్ చేశాం, పెండింగ్‌లో 382 ఉన్నాయి, కొన్ని ట్రెజరీలో పెండింగ్‌లో ఉన్నాయి. గుంటూరు జిల్లాలో 2539 దరఖాస్తులు రాగా 1537 క్లియర్ చేశాం, 1002 పెండింగ్‌లో వివిధ దశలలో పరిశీలనలో ఉన్నాయి. అనంతపురం జిల్లాలో 2555 దరఖాస్తులు రాగా 1584 క్లియర్ చేశాం. ఆ విధంగా ఒక్కో జిల్లాలో వచ్చిన దరఖాస్తులు, క్లియరైన దరఖాస్తుల పూర్తి వివరాలున్నాయి. ఇంతవరకు రూ.62.03కోట్లు మంజూరుచేశాం. మిగతా దరఖాస్తులు 1132 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. 6409 వివిధ దశలలో ఉన్నాయి. ఆధార్ కార్డు సమర్పించి, బ్యాంక్ సర్టిఫికెట్ ఉంటే అవి ల్యాప్స్ కావు. దరఖాస్తు చేసినవారందరికి తప్పకుండా ఇస్తున్నాం.

ఆదాయ పరిమితి పెంపు గురించి కూడా సభ్యులు కొన్ని ప్రశ్నలు అడిగారు. గ్రామీణ ప్రాంతాలలో రూ.1.50లక్షలు, పట్టణ, నగర ప్రాంతాలలో రూ.2లక్షలు ఆదాయ పరిమితి పెట్టాం. పెండ్లికి నెల రోజుల ముందు, పెండ్లి తరవాత రెండు నెలలవరకు దరఖాస్తు చేసుకోవచ్చు. బడ్జెట్‌లో రూ.60కోట్లు పెట్టాం కాబట్టి అందరికీ ఇస్తున్నాం. అదే విధంగా ట్రెజరీలో పెండింగ్‌లో ఉన్నవి కూడా క్యారీ ఫార్వర్డ్ అవుతున్నాయి. అవి ల్యాప్స్ అయ్యే పరిస్థితి ఉండదు. శాచ్యురేషన్ విధానంలో ఇస్తున్నాం. కడప జిల్లాలో 3003 దరఖాస్తులు రాగా వాటిలో 2026 క్లియర్ చేశాం. వారికి రూ.10.13కోట్లు ఇవ్వడం జరిగింది. భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకంటె ఎంతో పకడ్బందీగా అమలుచేస్తున్నాం. ఈ పథకం కింద దరఖాస్తు చేయడానికి కార్యాలయానికి వెళ్లే అవసరం లేకుండా ఆన్‌లైన్‌లో, మీసేవ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. మేం 20వ తేదీవరకు అన్ని దరఖాస్తులు క్లియర్ అవుతాయి. శాచ్యురేషన్ విధానంలో చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER:** Question No.3196 is postponed at the request of the Member.

Now Question No.3002 (115)

**శ్రీ చిర్ల జగ్గిరెడ్డి, ఎమ్మెల్యే**

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా?

అ) గోదావరి పుష్కరాలలో జరిగినట్టి మరణాల గురించి ఒక విచారణ కమిటీని నియమించడమవుతుందని ప్రకటించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) సదరు కమిటీ తన నివేదికను సమర్పించడం జరిగిందా;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి;

ఉ) అందుకు బాధ్యులైన వ్యక్తులపై ఏదైనా చర్య తీసుకోవడం జరిగిందా;

ఊ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌ. ఆర్థిక శాఖమంత్రి (గౌరవ ముఖ్యమంత్రిగారి తరఫున) (శ్రీ యనమల రామకృష్ణుడు)ః

అ) అవునండీ.

ఆ) రాజమండ్రి పుష్కరఘాట్‌లో 14.07.2015వ తేదీన జరిగిన తొక్కిసలాట గురించి విచారణ జరిపేందుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి శ్రీ సి.వై.సోమయాజులుగారిని విచారణ కమిటీగా ప్రభుత్వం నియమించడం జరిగింది.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఊ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (కొత్తపేట)ః** అధ్యక్షా, 14.07.2015న పుష్కరాల తొక్కిసలాటలో 28 మంది మృతిచెందారని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. 31మంది గాయాలపాలైనట్లు తెలియజేశారు. వాస్తవంగా 31మందిలో కొంతమందికి ఈరోజు వరకు కూడా పరిహారం అందించలేదు. అలాగే పోలీసు కమీషనర్ రిపోర్టు ప్రకారం 51మందికి గాయలైతే అందులో కేవలం 31మందికి మాత్రమే డబ్బులిచ్చే కార్యక్రమం చేశారు. వారందరూ కూడా మానవ హక్కుల కమిషన్‌కు వెళ్లి పోరాటం చేస్తున్నారు. చాలా ఇబ్బందికర విషయమేమిటంటే ప్రభుత్వ వైఫల్యంవలన 28మంది ప్రాణాలు కోల్పోతే దానికి సంబంధించిన ప్రశ్న ఈ సభలో చర్చకు వస్తే ఈ ప్రశ్నకు సంబంధం లేదని ప్రభుత్వం చెప్పడం ఎంతవరకు సమంజసం? ముఖ్యంగా గోదావరి పుష్కరాలకు ముందు విపత్తుల నియంత్రణ కార్యక్రమం గురించి ఒక పుస్తకం విడుదల చేశారు. దానిలో సిసి కెమెరాలు ఏర్పాటుచేస్తామని, వాటిద్వారా 72 గంటల బ్యాక్ ఉంటుందని ప్రభుత్వం రూపొందించిన నిబంధనలలో పేజీ నం.17లో స్పష్టంగా ఉంది. కానీ కలెక్టర్ గారు కమిషన్‌కు ఇచ్చిన రిపోర్టులో తమ దగ్గర సిసి కెమెరాల ఫుటేజీ ఏమీ లేదు కాబట్టి సబ్మిట్ చేయలేమని కలెక్టర్ అఫిడవిట్ దాఖలు చేశారు. పుష్కరాలలో చాలా ఎక్కువ మొత్తం ఖర్చుచేసి విఐపిలకు ప్రత్యేక ఘాట్లను కేటాయించింది. కానీ ముఖ్యమంత్రిగారు అక్కడ పుష్కరాలను ప్రారంభించే సమయంలో పుష్కర ఘాట్ హఠాత్తుగా మార్చి తొక్కిసలాటకు కారణమయ్యారు. పుష్కర విపత్తు నియంత్రణ పుస్తకంలో అన్ని విషయాలు చాలా స్పష్టంగా పొందుపరచారు. ఎక్కువ రద్దీ ఉండే ప్రాంతాలలో తప్పనిసరిగా వాహనాలను అనుమతించకూడదని ఉంది. కానీ ఆ రోజు ఆ ప్రాంతంలోని ఫోటోలు చూస్తే అక్కడ సుమారు 80నుంచి 90 వాహనాలు అక్కడ ఉన్నాయి. ఆ ప్రాంతానికి వాహనాలను పోలీసులు ఎందుకు అనుమతించారో, అందుకు అమమతించిన అధికారులెవరు, వారిపై ఇంతవరకు చర్య తీసుకోకపోవడానికి గల కారణాలను ప్రభుత్వం చెప్పాలి. అలాగే బోయపాటి శ్రీను అక్కడ డాక్యుమెంటరీ తీస్తూ దానిని ఏదో పెద్ద విషయం చేసినట్లు ప్రచారంకోసం ఆయన ముఖ్యమంత్రిగారి పక్కన నిలుచుకొని మైక్ పట్టుకొని అక్కడ రెండు గేట్లు ఉంటే ఒక గేటు మూయించారు.

**9.30AM**

అధ్యక్షా, ఈ నియంత్రణ పుస్తకంలో ఉన్న దానిని బట్టి రెండు గేట్లు ఉంటే ఒక గేటు మూసేసే కార్యక్రమం చేయకూడదు. అటువంటి తరుణంలో బోయపాటి శీను అనే ప్రైవేటు వ్యక్తి ద్వారా ఈ కార్యక్రమం ఎందుకు చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. (బెల్) నిజంగా 28 మంది చనిపోయారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుందో కూడా తెలియదు. సిసి ఫుటేజీ ఇది కూడా అక్కడ కమాండ్ కంట్రోల్... టెక్నాలజీ మా చేతిలో ఉందని చెప్పే ప్రభుత్వం (పేపరులోని దృశ్యం చూపిస్తూ) కమాండ్ కంట్రోల్ అని చెప్పి ఇంత ఖర్చు పెట్టి ఒక్క కార్యక్రమం కూడా సక్రమంగా చేయలేకపోయారు. అలాగే కమీషన్ వేశారు. కమీషన్‌కు సరైన ఆధారాలు జిల్లా కలెక్టర్ గానీ లేదా అక్కడున్న వారు గానీ ఇచ్చే కార్యక్రమం చేయడం లేదు. ఇప్పటికి కమీషన్ సమయం పూర్తైతే మూడు సార్లు ఎక్స్‌టెండ్ చేశారు. ఇప్పుడు కూడా మరలా ఒక నెలలో సమయమైపోతుంది. ఇంకా ఎంత కాలం ఈ ప్రభుత్వం సాగదీస్తుందని అడుగుతున్నాను. కేవలం ముఖ్యమంత్రి గారికున్న మీడియా పిచ్చివల్ల.... (మైకు కట్ చేయబడింది) అధ్యక్షా, చనిపోయిన కుటుంబాలను చూడండి.

**మిస్టర్ స్పీకర్:** బుచ్చయ్య చౌదరి గారూ....

**శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం):** అధ్యక్షా, పిచ్చి అని అంటున్నారు. చంద్రబాబు గారు, తెలుగుదేశం పార్టీ ఛానల్స్ పెట్టలేదు, పత్రికలూ పెట్టలేదు. ఎవరికి పిచ్చో తెలుస్తుంది. అది పక్కనబెడదాం. గోదావరి పుష్కరాలను రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. అంతకు ముందు పుష్కరాలను కూడా చంద్రబాబు గారే దగ్గరుండి ఘనంగా నిర్వహించారు. ఎందుకంటే ఒక టూరిజమ్ లాగా, ప్రజలను భక్తి మార్గంలో పెట్టేలా ఈ కార్యక్రమం ఉండాలి. అదే సందర్భంలో ఇవేళ దాదాపుగా రూ.1500 కోట్లు ఖర్చు పెట్టిన ఈ ప్రాజెక్టులో, మా రెండు జిల్లాల్లో ఎగువ భాగంలో అన్ని ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతంలో కూడా రహదార్లు వేయడం జరిగింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వేయడం జరిగింది. దీనికి చాలా అడ్వాన్స్‌గా ప్లానింగ్ చేసుకుంటూ వెళ్లడం జరిగింది. నేను స్థానికంగా రెండు పుష్కరాలు చూశాను. మూడోసారి కూడా పుష్కరాల నిర్వహణలో అక్కడున్నాము. జరిగిన దానికి వక్రభాష్యం చెప్పనక్కర లేదు. మొదటి రోజున జరిగిన సంఘటన దురదృష్టకరం.. ఇక్కడ ఒకటి క్లారిటీ రావలసిన అవసరముంది. ఇవేళ సోమయాజుల కమీషన్ విచారణ చేస్తున్నది. ఎక్కువ విషయాలు మనం డీప్‌గా వెళ్లడానికి అవకాశం లేదు. ఎందుకంటే న్యాయ విచారణ చేస్తున్నారు. నివేదిక ఇస్తారు. శాసనసభలో పెడతారు. దానిమీద ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలియచేస్తాం. ఇక్కడ వక్రభాష్యం జరుగుతున్నది. గోదావరి పుష్కరాల ప్రాశస్త్యంలో ఏదైనా సరే పుష్కర ఘాట్‌లోనే ఆనాటి పరిపాలకులంతా స్నానాలు చేసేవారు. మహరాజుల కాలం దగ్గర నుంచి, కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రుల దగ్గర నుంచి మొన్న చంద్రబాబు గారి దాకా పుష్కర్ ఘాట్‌లోనే స్నానాలు చేయడం ఆనవాయితీగా పెట్టారు. నేను చొరవ తీసుకుని అంతకు ముందు గౌతమి ఘాట్ ఉంటే, సరస్వతి వివిపి ఘాట్ కట్టాము. ముఖ్యమంత్రి గారు కూడా సరస్వతి ఘాట్‌లో స్నానం చేస్తామని చెప్పారు. నేను ప్రత్యక్షసాక్షిగా చెబుతున్నాను. ఆరోజు దేవాదాయ శాఖ కమీషనర్ అనూరాధ గారు వచ్చి ఒకటే చెప్పారు. కంచికామ కోటి పీఠాధిపతి ముందు స్నానం చేస్తారు, ఆయనకు అక్కడ బట్టలివ్వాలి, కనుక మీరు వివిపి ఘాట్‌కు వెళ్లడం కుదరదు, మీరు కూడా ఇక్కడే చేయాలని అనూరాధ గారు చెప్పడం జరిగింది. కలెక్టర్ గారు గానీ, కమీషనర్ గారూ గానీ వాళ్లు చెప్పినందు వలనే అక్కడ ఘాట్‌లో చేస్తామని చెప్పినా, ముఖ్యమంత్రి గారిని బలవంతంగా ఒప్పించేసరికి ఇక్కడ చేశారు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

వినండి.... నేను సాక్షిని. ఆరోజున నాలుగు గేట్లున్నాయి. జగ్గిరెడ్డి గారు రెండు గేట్లంటున్నారు. గతంలో రెండు గేట్లు ఉండేవి. రైల్వే వాళ్లను ఒప్పించి, ఘాట్‌ను పొడిగించి రిలయన్స్ వైపు కూడా నాలుగో గేటు పెట్టించాం. నాలుగు గేట్లున్నాయి. ముఖ్యమంత్రి గారు అక్కడే ఎందుకు స్నానం చేశారు, విఐపి ఘాట్‌కు ఎందుకు వెళ్లలేదంటున్నారు. పుష్కరాలన్నీ పీఠాధిపతుల ఆధ్వర్యంలో జరిగేటప్పుడు ఆయన సూచన ప్రకారమే ముఖ్యమంత్రి గారు అక్కడకి వెళ్లారు. దానికి వక్రభాష్యం చెబుతున్నారు. రెండోది గేట్లు క్లోజ్ చేయలేదు. ముఖ్యమంత్రి గారు స్నానం చేశాక అక్కడ నాలుగు వాహనాలున్నాయి. తరువాత దూరదర్శన్ వాళ్ల వాహనం ఒకటి పెట్టారు. ఎలాంటి వాహనాలను అనుమతించవద్దని స్పష్టంగా చెప్పాం. కంచికామ కోటి పీఠాధిపతి వెళ్లిన తరువాత, అందరూ బయటకు వచ్చిన తరువాత అక్కడ జరిగిందేమిటంటే కోటి లింగాల ఘాట్ ఉంది. దాదాపు ఒకటిన్నర కిలోమీటరు పొడవున ఘాట్ నిర్వహించడం జరిగింది. దాదాపు అనేక ఘాట్లున్నాయి. ఒకేసారి రైళ్లలో వచ్చిన వారు, బస్సులలో వచ్చిన వారు తోసుకుంటూ వచ్చారు. ముందు నుంచీ వచ్చిన పోలీస్ సిబ్బంది ఎవరైతే ఉన్నారో వాళ్లు సకాలంలో అక్కడకు రాలేనందున సంఘటన జరిగింది. నేను వెళ్లాను. వారు చూసారో లేదో సంఘటనకు నేను ఫస్టు వెళ్లాను. నేను వెళ్లిన తరువాత అక్కడ జరిగిన సంఘటన మీద అంబులెన్స్‌లు తెప్పించి, ముఖ్యమంత్రి గారి దృష్టిలో పెట్టాను. ముఖ్యమంత్రి గారు అక్కడ లేరు. ఆయన కమాండ్ కంట్రోల్‌లో ఉన్నారు. తరువాత ఈ సంఘటన జరిగింది. 171 సిసి కెమెరాలు పెట్టారు. నభూతో నభవిష్యతిగా గోదావరి పుష్కరాలను, కృష్ణ పుష్కరాలను చరిత్రలో మిగిలిపోయేలా చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, గోదావరి హారతికి భారతదేశంలో ప్రాశస్త్యం వచ్చిందంటే, బోయపాటి శీను సూచనల ప్రకారం అక్కడ భారీ యెత్తున ఏర్పాటు చేశారు. దానికి డాక్యుమెంటరీ తీశారంటున్నారు. అవాస్తవాలు చెప్పడం దురదృష్టకరం. (మైకు కట్ చేయబడింది)

**శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి):** అధ్యక్షా, గౌరవసభ్యులు జగ్గిరెడ్డి గారు చాలా ప్రశ్నలు అడిగారు. బుచ్చయ్య చౌదరి గారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. అక్కడ జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన. దీనికి జగ్గిరెడ్డి గారు రెండు, మూడు ఇష్యూస్ చెప్పారు. సోమయాజులు కమీషన్ నివేదిక ఇంకా ఇవ్వలేదు. ఇచ్చిన తరువాత చూద్దాం. ప్రస్తుతం మా దగ్గరున్న లెక్కల ప్రకారం 27 మంది చనిపోయారు. 50 మందికి గాయాలయ్యాయని చెప్పారు. జగ్గిరెడ్డి గారు వీళ్లందరికీ కాంపెన్సేషన్ పూర్తిగా ఇవ్వలేదని చెప్పారు. నేను వెరిఫై చేస్తాను. తొందరలో రిపోర్టు కూడా వస్తుంది. జగ్గిరెడ్డి గారు చెప్పినట్లుగా చనిపోయిన వారిలో ఎవరికైనా కాంపెన్సేషన్ రాకపోతే ప్రభుత్వం వెంటనే కాంపెన్సేషన్ ఇస్తుంది. దాంట్లో రెండో ఆలోచన లేదు.

(బాధ్యత ఎవరు తీసుకుంటారు అని వైకాపా సభ్యులుశ్రీ దాడిశెట్టి రామలింగేశ్వరరావు అన్నారు)

Don't comment. బాధ్యత మీరే తీసుకోవాలి. అక్కడ బ్రహ్మాండంగా జరిగిందని ప్రజలందరూ మెచ్చుకుంటుంటే బాగా జరగలేదని అపోజిషన్ చెప్పే వెర్షన్. దానికి బుచ్చయ్య చౌదరి గారు సమాధానం చెప్పారు. దాంట్లో నేను వెళ్లద

లచుకోలేదు. కమీషన్ ఇంకా నివేదిక ఇవ్వలేదు. ఎక్స్‌టెన్షన్ అడిగారు. ఆ సమయం రేపు ఏప్రిల్‌తో అయిపోతుంది. నివేదిక ఇవ్వగానే వాస్తవాలు బయటకు వస్తాయి. ఎందుచేతనంటే అది sub judices అవుతుంది. ఈ అంశం ఇప్ప టికే సోమయాజులు కమీషన్ ముందు ఉంది కాబట్టి దీనిని ఎక్కువగా చర్చించడం మంచిది కాదు. రిపోర్టు వచ్చిన తరువాత మీరు చర్చించండి. ఆ రిపోర్టును ఆధారంగా చేసుకుని తప్పకుండా వాటన్నింటికీ సమాధానం చెబుతాం. అక్కడ చాలా వాహనాలు పార్క్ చేశామని చెబుతున్నారు. విఐపి ఘాట్‌ను ఎందుకు మార్చారని అడిగారు. విఐపి ఘాట్ అనేది మనం క్రియేట్ చేసుకున్న ఘాట్. ఎందుచేతనంటే ముఖ్యమైన వ్యక్తులు వస్తారు కాబట్టి అక్కడ స్నానం చేయడానికి అవకాశం ఉండేలా జనరల్ పబ్లిక్‌కు ఇబ్బంది లేకుండా ఉండేందుకు విఐపి ఘాట్ పెట్టుకున్నాం. కానీ ఇక్కడ పుష్కర ఘాట్ historical and mythological ghat. ప్రాముఖ్యత అనేది పుష్కర ఘాట్‌లో ఉంది. ఆరోజున కంచి స్వాముల వారు వచ్చారు. కంచి స్వాముల వారు కూడా అక్కడనే స్నానం చేయాలనేది ఒక విధానం అవడం వలన దేవాదాయ శాఖ, కమీషనర్ గారు కూడా ముఖ్యమంత్రి గారిని అక్కడే స్నానం చేస్తే బాగుంటుందన్నప్పుడు ముఖ్యమంత్రి గారు కూడా ప్రారంభోత్సవం పుష్కర ఘాట్‌లో చేశారు. దానిని తప్పు పట్టాల్సిన అవసరం లేదు. గేట్ల గురించి చెప్పారు. సఫిషియంట్ గేట్లు పెట్టాం. వెహికిల్స్ గురించి చెప్పారు. కంచి స్వాముల వారి వెహికిల్ దగ్గరిలో ఉంది తప్ప ఘాట్‌లోపల వేరే వెహికిల్స్ ఏమీ లేవు. వెహికిల్స్ పెట్టడానికి కూడా అవకాశం లేదు. బయట రోడ్డు మీద ఉన్నాయి. ఎన్నో వెహికిల్స్ అనుమతించామని చెప్పారు. అది కరెక్టు కాదు. ఆరోజున ఇదొక్కటి బాధాకరమైన ఇన్సి డెంట్ అయినప్పటికీ కూడా దాదాపుగా 3 కోట్ల మందికి పైగా జనాభా వచ్చారు.

**9.40 am**

ఇది Endowment Minister Answer చేయవలిసింది నాకు వచ్చింది అధ్యక్షా. దగ్గర దగ్గర ఐదు కోట్ల జనాభా వస్తే, తరువాత ఏ ఇన్సిడెంట్‌లో ఎక్కడా కూడా జరగలేదు. ఆ రోజు కొద్దిగా తొక్కిసలాట అయింది. Stamped అవడం బాధకరమైంది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంది. ప్రభుత్వం తప్పు ఏమీ లేదనేది మా యొక్క వాదన. అయినప్పటికీ కమీషన్ వేశాం. రిపోర్టు వచ్చిన తరవాత సభలో చర్చిండానికి అవకాశముంటుంది.

**MR.SPEAKER:** Question No:3200 Minister for Agriculture.

**ప్రశ్ననెం. 3200(116 )**

**సర్వశ్రీ**

**వనమాడి వెంకటేశ్వరరావు,**

**ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, ఎమ్మెల్యేలు**

గౌరవనీయులైన వ్యవసాయ & మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) 31-02-2002 తేదీకి ముందు తమ పడవలను రిజిస్టర్ చేసుకున్న మత్స్యకారులకు మాత్రమే ప్రభుత్వం డీజిల్ ఆయిల్‌పై సబ్సిడీని అందిస్తున్న విషయం వాస్తవమేనా ; అయితే, ఆ వివరాలు ఏమిటి ;

ఆ) 31-03-2002 తరువాత తమ పడవలను రిజిస్టర్ చేసుకున్న మత్స్యకారులకు కూడా డీజిల్ ఆయిల్‌పై సబ్సిడీ ఇవ్వడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**వ్యవసాయ & మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు) గారి సమాధానం :**

అ) అవునండీ.

ఎఫ్‌డిఆర్ (ఫిషరీస్ డెవలప్‌మెంట్ రిబేట్) అనే కేంద్ర ప్రభుత్వం యొక్క కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద బిపిఎల్ కేటగిరీకి చెంది, 9వ పంచవర్ష ప్రణాళిక వరకు అంటే 31-03-2002 నాటికి నమోదు చేసుకున్న మత్స్యకారులకు చెందిన పడవలకు డీజిల్ సబ్సిడీని అందించడమయింది. ఆంధ్రప్రదేశ్‌లోని 9 కోస్తా జిల్లాలలో 9వ పంచవర్ష ప్రణాళిక వరకు నమోదు చేసుకున్న మెకనైజ్డ్ మరియు మోటరైజ్డ్ పడవలకు, చేపలను ముమ్మరంగా వేటాడే మాసాలలో (2 నెలల చేపల వేట నిషేద కాలాన్ని మినహాయించి సంవత్సరానికి 10 నెలలు) ఒక్కో లీటరుకు రూ. 9.03 పైసల సబ్సిడీతో 818 మెకనైజ్డ్ పడవలకు ఒక్కో నెలకు 3000 లీటర్ల చొప్పున మరియు 601 మోటరైజ్డ్ పడవలకు ఒక్కో నెలకు 300 లీటర్ల చొప్పున సబ్సిడీ సదుపాయాన్ని (అమ్మకం పన్ను మినహాయింపు) వినియోగించుకుంటున్నారు. డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం యొక్క సబ్సిడీని లీటరుకు రూ.3/- కు పరిమితం చేయడమయింది. లీటరుకు రూ. 6.03 ల సబ్సిడీ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నది.

ఆ) 04-11-2009 తేదీగల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లేఖ నెం. 3383/మత్స్య.1/2009 మరియు 09-05-2012 తేదీగల మత్స్య పరిశ్రమల శాఖ కమీషనరు లేఖ నెం. 4439/జె2/2009 ద్వారా పంచవర్ష ప్రణాళికతో సంబంధం లేకుండా రిజిస్టరు చేసుకొన్న అన్ని పడవలకు హెచ్‌ఎస్‌డి ఆయిల్ (సిఇడి) పై సబ్సిడి ఇచ్చే విషయాన్ని పరిశీలించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమయింది. ఇదే అంశాన్ని 14-10-2016 మరియు 28-12-2016 తేదీలలో జరిగిన దక్షిణ మండల కౌన్సిల్‌లో ప్రస్తావించడం జరిగింది. అందుచేత, 31-03-2002 తరువాత నిర్మితమైన పడవలకు హెచ్‌ఎస్‌డి ఆయిల్‌పై రిబేటును ఇవ్వాలనే పడవల యజమానుల డిమాండ్‌ను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడమయింది.

**మిస్టర్ స్పీకర్ :** శ్రీ వనమాడి వెంకటేశ్వర రావు గారూ.

**శ్రీ వనమాడి వెంకటేశ్వర రావు (కాకినాడ నగరం):** అధ్యక్షా, ఈరోజు ఏదైతే ఈ రాష్ట్రంలో Marine Boats ఉన్నాయో వాటన్నింటిని కూడా ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడే 2002 వరకు ఏవైతే రిజిస్ట్రేషన్ చేసుకున్న బోట్లు ఉన్నాయో వాటికి సబ్సిడీ ఇచ్చారు. 2002 తరువాత రాష్ట్ర వ్యాప్తంగా బోట్లు అన్నీ కట్టుకోవడం

జరిగింది. 10 సంవత్సరాల నుంచి వారు అనేక ప్రభుత్వాలను కోరారు. మరలా ఈ ప్రభుత్వంపై నమ్మకం చేత మిగతా బోట్లకు సబ్సిడీ ఇస్తే బాగుంటుందని వారందరూ కోరుతున్నారు. మంత్రి గారు కేంద్రప్రభుత్వానికి పంపించారని ఇప్పుడే చెప్పడం జరిగింది. అది తొందరలో చేసినట్లైతే వారి పరిస్థితులు మారడానికి అవకాశాలుంటాయని తెలియజేస్తున్నాను. ఈనాడు ఈ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.282.36 కోట్లు కేటాయించినందుకు కూడా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రెండు విషయాలు మీ ద్వారా తెలియజేయాల్సి ఉంది అధ్యక్షా. ఏదైతే రెండు నెలలపాటు వేట నిషేధ సమయముందో, ఆ టైంలో గత ప్రభుత్వంలో ఒక వ్యక్తికి 35 కేజీల బియ్యం ఇచ్చేవారు. 35 కేజీల బియ్యంతో రెండు నెలలపాటు గడపాలంటే చాలా కష్టమైన జీవితం. ఇతర రాష్ట్రాలలో రూ.4,000 ఇస్తున్నారు. గత ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి కూడ అమౌంట్ ఇవ్వాలని కోరారు.  కానీ ఎప్పుడు కూడా పట్టించుకోలేదు. ఈనాడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ రూ.4,000 ప్రతిఒక్కరికీ ఇస్తున్నందుకు చాలా సంతోషిస్తున్నారు. రూ.4,000 లను ban period లో కాకుండా లేట్ అవుతోంది, in time లో ఇస్తే వారికి ఉపయోగముంటుంది. ఏదైతే ఆ లిస్టులున్నాయో ఆ ban period లో ఇచ్చేలా చేస్తే బాగుంటుంది.

**మిస్టర్ స్పీకర్ :** శ్రీ విష్ణుకుమార్ రాజు గారూ.

**శ్రీ వనమాడి వెంకటేశ్వర రావు :** అధ్యక్షా.. అధ్యక్షా.. రెండు విషయాలు ఉన్నాయి. చాలా ముఖ్యమైనవి అధ్యక్షా.

**MR.SPEAKER:** Put your question please.

**శ్రీ వనమాడి వెంకటేశ్వర రావు :** చాలా ముఖ్యమైనవి అధ్యక్షా. రెండు నెలలపాటు నిషేధిస్తున్న టైం ఏదైతే ఉందో దేశ వ్యాప్తంగా ఇది ban period అధ్యక్షా. తమిళనాడులో 45 రోజులు పాటిస్తున్నారు. 45 రోజులు పాటించి ముందుగా 15 రోజులు ముందు add చేయడం వల్ల, వారు మన బార్డర్‌లో వచ్చి add చేస్తున్నారు. దానివల్ల మన వాళ్లకు ఇబ్బంది కలుగుతోంది. తమిళనాడు మనం ఒకే టైం పెట్టుకున్నట్లైతే ఇబ్బంది లేని పరిస్థితి ఉంటుంది. తమిళనాడు ప్రభుత్వంతో మాట్లాడి, 45 రోజులకే వేట బ్యాన్ పీరియడ్ పెట్టుకున్నారు కాబట్టి ఆ 45 రోజులకే మనం చేసుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER:** Please conclude.

**శ్రీ వనమాడి వెంకటేశ్వర రావు :** మొన్న తుపాను వచ్చింది. అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్. గత సంవత్సరం, అనుకోకుండా వేటకు వెళ్లినపుడు బోట్లన్నీ కూడా చాలా మిస్ అయ్యాయి. సముద్రంలో ఉండగానే

గాలి కుమ్ముకొరావడం, వర్షం రావడంతో 45 బోట్లు మిస్ అయ్యాయి. ఆ సమయంలో వారు ఎక్కడుంటున్నారో, ఏమిటో మాకు తెలియని పరిస్థితి ఉంది. అలాంటప్పుడు ఈ ప్రభుత్వం ఒక ఆలోచన చేసి Boat Tracking Machine ను కొత్తగా మంత్రివర్యులు తీసుకొచ్చారు. ఐదు బోట్లకు శాంపిల్ ఇచ్చారు. అవి చాలా బాగా పనిచేస్తున్నాయి. సెల్‌ఫోన్ లేని వాళ్లు వాళ్ల బోట్ ఎక్కడుందో చూసుకొనే పరిస్థితి వచ్చింది. వారికి కమ్యూనికేషన్ కూడా బాగా వస్తుంది. అలాంటివన్నీ కూడా ప్రభుత్వం ద్వారా అన్ని బోట్లకు ఇచ్చినట్లైతే బోట్ ఎక్కడుందో తెలుసుకుంటారు. ఎక్కడ ఫిషింగ్ చేస్తున్నారో తెలుసుకుంటారు. కమ్యూనికేషన్ వల్ల ప్రాబ్లం ఉన్నప్పుడు బోట్ సేఫ్‌గా వడ్డుకు రావడానికి, కమ్యూనికేషన్ ఇచ్చుకోడానికి అవకాశాలుంటాయి. ఆ మిషన్స్ అందరికీ చేరేలా చేయాలని ప్రభుత్వానికి కోరుతున్నాను.

(బెల్)

మొన్న రామకృష్ణుడు గారు బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు సభ్యులు బుగ్గన రాజేంద్రనాథ్ గారు ఒక మాటన్నారు. వ్యవసాయంపై, ఫిషరీస్‌పై ఆదాయం పెరిగిందని చెప్పారు. వ్యవసాయంపై, ఫిషరీస్‌పై ఆదాయం పెరిగిందంటున్నారు, పెరిగినట్లు మాకు కనపడడం లేదు కానీ చేపల వాసన వస్తుందన్నారు. చేపలు ఎక్కువగా పడితేనే వాసనొస్తుందని ఈరోజు నేనంటున్నాను. ఆదాయం ఉన్నందుకు వాసన వస్తుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం):** అధ్యక్షా, డీజిల్ ను ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రంలో రేటు చాలా ఎక్కువగా ఉంది. ఈరాష్ట్రంలో కొన్ని వేలమంది లారీ ఓనర్స్ ఉన్నారు. దాని ద్వారా కొన్ని లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. మన రాష్ట్రం విడిపోయిన తరువాత Rs.4 per litre మంత్రి గారు అదనంగా వేయడం జరిగింది. దాని మూలాన లారీ ఓనర్స్ ఏమి చేస్తున్నారంటే మన రాష్ట్రం దాటే వరకు మాత్రమే డీజిల్‌ను ఫిల్ చేస్తున్నారు. ఈ రాష్ట్రం నుంచి దాటిన తరువాత ఒడిశా బార్డర్‌లోనే డీజిల్ పట్టిస్తున్నారు. తమిళనాడు బోర్డర్ దాటేవరకు ట్యాంక్‌ను ఫిల్ చేస్తున్నారు. తెలంగాణకు కూడా అలాగే ఫిల్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రూ.64.34 per litre diesel ఉంది.

**మిస్టర్ స్పీకర్ :** విష్ణుకుమార్ రాజు గారూ ప్రశ్నకు.. మీరు చెప్పే దానికి సంబంధం లేదు. You confine yourself to the question.

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు :** ఇది చాలా ఇంపార్ట్‌టెంట్ అధ్యక్షా. దయచేసి గౌరవ మంత్రివర్యులు రూ.4 పెంచారో దానిని తగ్గించాల్సిందిగా కొరుతున్నాం. దానితోపాటు counter signature permits తో లేని మూలాన చాలా ఇబ్బందిగా ఉంది.

(బెల్)

Counter signature permits మన ఆంధ్ర రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రం ఇద్దరూ ఒక సర్దుబాటు చేసుకొని Counter signature permits ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి (కావలి):** అధ్యక్షా, ఈరోజు crop holiday ని ప్రకటిస్తున్నారు. వేట నిషేధాన్ని 45 రోజులు ప్రకటిస్తున్నారు. కానీ గత రెండు సంవత్సరాల నుంచి కూడా ఈ మత్స్యకారులకు ఆ 45 రోజులు ప్రకటించినపుడు అమౌంట్ ఇస్తారు. చాలమందికి thumb impression పడటం లేదనో, ఆధార్ కార్డు ఫీడ్ కాలేదనో ఆపుతూవస్తున్నారు. అ అమౌంట్స్ ఎందుకు ఇవ్వడం లేదని ఇంతకుముందు మేము కమీషనర్ గారిని కూడా అడిగాం. ఆ వివరాలు సక్రమంగా ఫీడ్ కాలేనందున ఇవ్వడం లేదని చెప్పారు. ఈమధ్య మేమడిగినపుడు అన్నీ ఫీడ్ అయ్యాయని చెప్పారు.

**9.50 a.m.**

కానీ, రెండు సంవత్సరాల నుండి మత్స్యకారులకు ఎరియర్స్ చెల్లించకుండా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ పెండింగ్‌లో ఉంచడం జరిగింది. సత్వరమే ఆ ఎరియర్స్ మత్స్యకారులకు చెల్లించవల్సిందిగా మేం అడగడం జరిగింది. ఆ ఎరియర్స్ చెల్లించడానికి వీలుపడదనే విషయాన్ని ఆరోజను జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ వారు ఆ శాఖ కమీషనర్ గారికి చెప్పడం జరిగింది. అందులో తప్పిదాలు జరిగిఉంటే వాటిని అధికారులు సరిదిద్దాల్సి ఉంటుంది గానీ, ఆ నెపం చదువుకోని మత్స్యకారుల మీదకు నెట్టి ఆ ఎరియర్స్ చెల్లింపులో జాప్యం జరగడంవల్ల ఈరోజున ఇబ్బందుల పడేది మత్స్యకారులే. సత్వరమే మత్స్యకారులకు పాత ఎరియర్స్ చెల్లించాల్సిన బాధ్యత అధికారుల పైన ఉంది.

**MR. SPEAKER:** Please, conclude..........

**శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి (కావలి):** అధ్యక్షా, మత్స్యకారుల గ్రామాల్లో చాలా మందికి చదువుకోవాలినే కాంక్ష ఉంది. కానీ, మత్స్యకార గ్రామాల్లో తమ పిల్లలను స్కూలుకు పంచించాలంటే బస్సు సౌకర్యం లేనందున చాలా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో సరైన స్కూలు సౌకర్యం లేనందున మత్స్యకారులు తమ పిల్లలను పట్టణాలకు పంపించి చదువుచెప్పించే పరిస్థితి నెలకొని ఉంది. కానీ, సరైన ఆర్టీసి బస్సు ద్వారా రవాణా సౌకర్యం లేనందున తమ పిల్లలను పట్టణాలకు పంపి చదువుచెప్పించే పరిస్థితికి దూరమవుతున్నారు. కేవలం బస్సు సౌకర్యం లేని కారణంగానే విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు. మత్స్యకారుల గ్రామాల్లో జనం కూడా ఆర్టీసి బస్సులో ఎక్కక ఆటోల్లో పయనిస్తున్నారు. వాళ్లకు ఆదాయం కూడా తక్కువగా ఉండటం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి సత్వరమే మత్స్యకార గ్రామాల్లోని విద్యార్థుల విషయంలో రవాణా సౌకర్యం మెరుగుపర్చాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

**శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (విశాఖపట్టణం సౌత్):** ధన్యవాదాలు అధ్యక్షా, రాష్ట్ర GSDP లో మన మత్స్యసంపద 5% వాటను కల్గి ఉన్నది. అంటే, మత్స్య సంపదలో ఎంతపెట్టుబడి పెడితే అంత లాభాలు వస్తున్నాయి.

సుమారు రూ. 30,420.00 కోట్ల మేరకు భారతదేశంలో మత్స్యసంపదకు సంబంధించిన ఎగుమతులు జరిగితే అందులో 44% వాటా మన రాష్ట్రానిదే. అంటే, రూ. 13,500.00 కోట్ల మేరకు మన రాష్ట్రం నుంచి మత్స్య సంపదకు సంబంధించిన ఎగుమతులు జరుగుతున్నాయి. అందువల్ల ప్రభుత్వం మత్స్యసంపదను పెంచుకునే విషయంలో మరింత శ్రద్ధకనబర్చాల్సిన అవసరముంది. ఎందుకంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికి 1,63,427 కుటుంబాలు మత్స్య పరిశ్రమ మీద ఆధారపడి ఉన్నాయి. సుమారు 5 లక్షలకు పైగా మత్స్యకార కుటుంబాలు ప్రత్యామ్నాయంగా అందుకు సబంధించిన **related business** చేయడం జరుగుతోంది. మన రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం నాలుగు ఫిషరింగ్ హార్బర్స్ మాత్రమే ఉన్నాయి. ఒకటి మేజర్ ఫిషరింగ్ హార్బర్ ఉంది. ఉన్న ఆ నాలుగు ఫిషరింగ్ హార్బర్స్‌ను మేజర్ ఫిషరింగ్ హార్బర్స్ క్రిందకు కన్వర్ట్ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవల్సిందిగా సంబంధిత మంత్రివర్యులను కోరుతున్నాను. అందులో 1) కాకినాడ; 2) నిజాంపట్టణం; 3) భావనపాడు మరియు 4) మచిలీపట్నం నందు ఫిషరింగ్ హార్బర్స్ ఉన్నాయి. అలాగే, విశాఖపట్టణం నందలి ఫిషరింగ్ హార్బర్ లోనే సుమారు 12,000 మత్స్యకారుల కుటుంబాలు ప్రస్తుతం మత్స్య సంపద మీద ఆధారపడి ఉన్నాయి. మరో 50,000 మత్స్యకారుల కుటుంబాలు కూడా ఇన్‌డైరెక్ట్‌గా మత్స్య పరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్నాయి.

**MR. SPEAKER:** Mr Ganesh, please confine to the Question........

**శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్:** అధ్యక్షా, మీ ద్వారా దయచేది గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, **700 mechanized boats** విశాఖపట్టణం హార్బర్‌లో **un-authorized** గా ఉన్నాయి. వాటికి ప్రభుత్వం సబ్సిడీ సౌకర్యం కల్పించగల్గితే తద్వారా మరింత ఆదాయాన్ని తెప్పించగల్గితే ప్రయోజనం చేకూరుతుంది. మన దగ్గర రూ.30/ ల డీజల్ ఒక లీటర్ ధర ఉన్నప్పుడు ప్రభుత్వం రూ.6/ ల సబ్సిడీ క్రింద ఇచ్చేది. ప్రస్తుతం డీజల్ ధర పెరుగుతూ ఉంది కాబట్టి అందుకు తగ్గట్టుగా పర్సంటేజ్ ప్రకారం సబ్సిడీ శాతాన్ని పెంచగల్గితే మత్స్యకారులకు లబ్ధిచేకూరుతుంది. అలాగే, యాభై సంవత్సరాల పైబడిన మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కూడా ప్రభుత్వాన్ని మీ ద్వారా నేను కోరుతున్నాను. గతంలో కూడా మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందనే మాట ప్రజానీకానికి ఇచ్చాం. ఎందుకంటే, ఈ మధ్యే హార్వర్డ్ యూనివర్శిటీ తరఫున ఒక బృందం మత్స్యకారుల గ్రామాలను తిరిగి అన్ని విషయాలను అధ్యయనం చేసిన తరువాత ఒక నివేదికను ఇవ్వడం జరిగింది. మత్స్యకారులు ఎవరైతే చేపల వేటకు సముద్రంలో బోట్లపై వెళ్లుతున్నారో, వాళ్లు డీజల్ గాలి పీల్చడం వల్ల గానీ, **ultra violated rays trace** చేయడం వల్ల గానీ మత్స్యకారుల కళ్లు, కిడ్నీస్‌పైన ఎఫెక్ట్ పడుతోంది. యాభై సంవత్సరాలకే 70 సంవత్సరాలు వచ్చిన వారి లాగా మత్స్యకారులు కనిపిస్తున్నారు. తద్వారా మత్స్యకారుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికావడం జరుగుతోంది. కావున 50 సంవత్సరాలు పైబడిన మత్స్యకారులకు పెన్షన్ అందించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** మంత్రి గారు....

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట)**: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు గారు, పి. విష్ణుకుమార్ రాజు గారు, కావలి శాసనసభ్యులైన శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గార్లు మరియు వాసుపల్లి గణేష్ కుమార్ గారు సంబంధిత ప్రశ్నకు సంబంధించిన వివిధ అంశాలపై మాట్లాడటం జరిగింది. మత్స్యకారులకు సంబంధించిన బోట్లకు అవసరమైన డీజల్ సబ్సిడి నిమిత్తం రూ.12.00 కోట్లు **2016-17** సంవత్సరానికి గానూ ఇవ్వడం జరుగుతోంది. ప్రతి సంవత్సరం డీజల్‌పై సబ్సిడి ఇవ్వడం జరుగుతోంది. చేపల వేట చేయు పది నెలల కాలానికే మత్స్యకారులకు సంబంధించి 500 లీటర్ల చొప్పున డీజల్‌పై సబ్సిడీని సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తోంది. అదే విధంగా పంచవర్ష ప్రణాళిక ఆరంభానికి ముందు ఉన్నటువంటిదే అంటే 31.03.2012 వ తేది లోపునే సెంట్రల్ గవర్నమెంట్ ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం రూ.3/- లు 1 లీటర్ డీజల్ రేటుపై మత్స్యకారులకు సబ్సిడి క్రింద ఇచ్చినా మరో రూ.6.03 పైసల సబ్సిడి రాష్ట్ర ప్రభుత్వం భారాన్ని భరించి మత్స్యకారులకు మేలు చేకూర్చడం జరుగుతోందనే విషయాన్ని నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 31.03.2012 వ తేది తరువాత వచ్చినటువంటివి గానీ, అంతకు ముందు ఉన్నటువంటివి గానీ, అంటే పదవ పంచవర్ష ప్రణాళిక కంటే ముందు ఉన్నటువంటివి గానీ మీరు చూస్తే రాష్ట్రంలో ఈరోజున **1,606 mechanized boats** ఉన్నాయి అదే విధంగా 16,897 మోటారు పడవలున్నాయి. అన్నింటిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాయడం జరుగుతోంది. ఆ అంశాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు **pursue** చేయడం జరుగుతోందనే విషయాన్ని నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. **Ban period** ను 45 రోజులకు తగ్గించమని గౌరవ సభ్యులు అడిగారు. కానీ, ఆ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నది కాదు. భారత ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయం అది. ప్రతి సంవత్సరం **April, 15** నుంచి జూన్ 14 వరకు చేపల వేటను నిషేదిస్తూ ఆదేశాలను భారత ప్రభుత్వం జారీ చేయడం జరిగింది. అదే విధంగా చేపల వేట నిషిద్ధ కాలం **(ban period)** లో గతంలో ఆనాటి ప్రభుత్వాలు కేవలం 31 కేజిల బియ్యాన్ని మాత్రమే మత్స్యకారుల కుటుంబాలకు ఒక్కింటికి ఇచ్చేవి. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో **2015-16** సంవత్సర కాలంలో రూ.2,000/ లు ఇవ్వడం జరిగింది. **2016-17** లో ఆ మొత్తం రూ.4,000/- లు ఇవ్వడం జరిగింది. ఆ మొత్తాన్ని సుమారు 70 వేల మత్స్యకారుల కుటుంబాలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఇస్తోంది. సుమారు రూ. 30.00 కోట్లు ఆ **ban period** లోనే ఇవ్వడం జరుగుతోందనే విషయాన్ని నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా గౌరవ సభ్యులు శ్రీ వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ, ఈస్ట్ గోదావరి జిల్లాకు సంబంధించిన రూ. 2,83,30,000/- ల విలువైన వలలు గానీ, బోట్లు గానీ నష్టపోయిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. కానీ, ఆ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా వారు చెప్పనప్పటికి కూడా ప్రమాదం వల్ల 15 మంది మరణించడం జరిగింది. మరణించిన వారికి రూ.75.00 లక్షల ఎక్స్‌గ్రేషియాను కూడా ప్రభుత్వం సంబంధీకులకు చెల్లించడమైనది.

మరో అంశం గణేష్ కుమార్ గారు ఫిషింగ్ హార్బర్స్ గురించి సభ దృష్టికి తీసుకువచ్చారు. నెల్లూరు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ గానీ, ప్రకాశం ఓడరేవు, తూర్పు గోదావరి ఉప్పాడ వద్ద నూతనంగా ఫిషింగ్ హార్బర్స్ నిర్మాణం చేయడానికి వ్యాప్కో ద్వారా సర్వే చేయడం జరిగింది. అది "సాగర మాల పథకం" క్రింద మంజూరు ప్రతిపాదనలు కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది.

అదే విధంగా కావలి శాసన సభ్యులు చెప్పినటువంటి అంశంలో మత్స్యకారుల కుంటుంబాల్లో చదువుకునే విద్యార్థుల విషయంలో చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు రెసిడెన్షియల్ స్కూల్స్‌ను కేవలం మత్స్యకారుల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చాలనే యోచనలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. వారు ట్రాన్స్‌పోర్ట్ విషయాన్ని కూడా సభ దృష్టికి తీసుకువచ్చారు. అది కూడా వెరిఫై చేసి మత్స్యకారుల గ్రామాల్లో చదివే విద్యార్థుల కొరకు కన్వినియంట్‌గా రవాణా సౌకర్యం ఉండేట్టుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**MR. SPEAKER:** Question No. 3003 (117) Deputy Chief Minister for Revenue...........

**ప్రశ్న నంబర్: 3003 (117) సర్వశ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఆదిమూలపు సురేష్, ఐజయ్య ఎక్కాలదేవి, ఎమ్మెల్యేలు**

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 2014, జూన్ నుండి ఏదేని జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏదేని భూమిని కేటాయించడమయిందా;

ఆ) రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను సమకూర్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా;

ఇ) అయితే,అందుకు సంబంధించిన వివరాలేమిటి?

**<u>గౌరవ ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి (పత్తికొండ) గారి సమాధానం:</u>**

అ) లేదండి

ఆ) లేదండి

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

* **

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి):** అధ్యక్షా, రెవెన్యూ శాఖ తరపున గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి నుంచి సింపుల్‌గా కనీసం "పరిశీలన చేస్తాం" అనే సమాధానమైనా వస్తుందని నేను ఎక్స్‌పెక్ట్ చేశాను. కానీ,

"ఏ మాత్రం అవకాశం లేదు" అనేట్టుగా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ప్రశ్నకు సమాధానం గా ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన ఇంటి స్థలాల కేటాయింపు విషయంలో. కానీ, తెలుగు దేశం పార్టీ ఎన్నికల మెనిఫెస్టోను ఒకసారి వాళ్లు చూసుకుంటే చాలా క్లియర్‌గా ఉద్యోగస్తులు తమ పదవి విరమణ సమయానికి ఇళ్లు అందుబాటులో ఉండే విధంగా అన్ని ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలను కేటాయిస్తాం, తక్కువ వడ్డీతో ఇంటి నిర్మాణానికి రుణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పి వాళ్ల పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో చాలా క్లియర్‌గా పెట్టారు. ఒకటే, ఈరోజున నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. విజయవాడ నగరం నందలి రవాణా శాఖ కమీషనర్ వారి కార్యాలయంలో నిన్న జరిగిన సంఘటనపై కూడా మా పార్టీ సభ్యులు సభ బయట నిరసన చేస్తున్నాడు. ఒకవైపున తెలుగు దేశం పార్టీ నాయకులు ప్రభుత్వోద్యోగుల పైన తీవ్రమైన దాడులు చేస్తున్నారు. అవమానపరుస్తున్నారు. మరోవైపున ఉద్యోగస్తులు వాళ్ల పనిని వాళ్లు తమ కార్యాలయాల్లో నిర్వహించుకోనీయకుండా అడ్డుపడి ఆదేశాలివ్వడమనేది జరుగుతోంది. తరువాత ఉద్యోగస్తులు ఈరోజున రాష్ట్ర రాజధాని మార్పు విషయంలో వాళ్లు చేసినటువంటి కృషిని ఏ మాత్రం గుర్తించకపోగా, ఎన్నికల సమయంలో ఉద్యోగస్తులకు చెప్పినటువంటి హౌస్ సైట్స్ కేటాయింపు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం వ్యవహారిస్తోందో సమాధానం చెప్పాల్సిన అవసరముంది. ఆ ఇంటి స్థలం కేటాయింపుకు సంబంధించిన అంశం ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టడం జరిగింది. పరిపాలనకు సంబంధించి అధికారులు ఏ విషయంలో గానీ రూల్స్ ప్రకారం నడుచుకుంటున్నా తెలుగు దేశం పార్టీ నేతలు అడ్డుకోవడమే గాకుండా క్రింది స్థాయి ప్రభుత్వోద్యోగులను అవమానకర రీతిలో మాట్లాడటం జరుగుతోంది. చివరకు పై స్థాయిలో విధులు నిర్వహిస్తున్నటువంటి ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారుల విషయంలో కూడా ప్రభుత్వం ఏ రకంగా threaten చేస్తుందనే విషయాన్ని మనం చూస్తున్నాం.

**మిస్టర్ స్పీకర్**: శ్రీకాంత్ రెడ్డి గారు, please conclude..........

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి**: స్పీకర్ సార్, ఇంపార్టెంట్ ఇష్యూ. ఆరోజున తెలుగు దేశం పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన విధంగా అధికారంలోకి వచ్చిన తరువాత కనీసం ఆ అంశాన్ని పరిశీలనలోనైనా ఉంచుకోకుండా ప్రభుత్వం వ్యవహారిస్తోంది. ఇప్పటికైనా సరే ప్రభుత్వోద్యోగస్తులందరికి వాళ్ల సొంత మండలాల్లోనైనా, నియోజకవర్గ కేంద్రాలల్లో గానీ, జిల్లా కేంద్రంలో గానీ ఇంటి స్థలాలను ప్రభుత్వం ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఆదిమూలపు సురేష్ (సంతనూతలపాడు)**: అధ్యక్షా, రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగుల పరిస్థితి చాలా దారుణంగా మారింది. అధికారంలోకి రాకముందు ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాట మాట్లాడటమనేది ఏ విధంగా ప్రభుత్వానికి సబబు. సాక్షాత్తు రెవెన్యూ శాఖ గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ఈ శాసనసభ సాక్షిగా ఇంతకు ముందు ప్రభుత్వోద్యోగులకు ఇండ్ల స్థలాల కేటాయింపు గురించి ఒక ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందని గతంలో ఇంతకు ముందు ఒకసారి ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని ఒకసారి నేను గుర్తుచేస్తున్నాను. ప్రస్తుతం "ప్రభుత్వోద్యోగులకు ఇంటి స్థలాన్ని సమకూర్చే ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వపరిశీనలనలో ఉందా" అనే

ప్రశ్నకు గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందు "పరిశీలనలో ఉంది" అనే సమాధానాన్ని చెప్పిన ప్రభుత్వం ప్రస్తుతం అదే ప్రశ్నకు "లేదండి" అనే సమాధానం చెప్పడం జరిగింది. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉందా అనే ప్రశ్నకు గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు " ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండి" అని చెప్పడం జరిగింది. ఈ అంశంలో నేను ఒకటే ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వోద్యోగుల మీద నాకైతే అర్థంకావడం లేదు కానీ, కక్ష సాధింపు ధోరణిలో పోతోంది. వారికివ్వాల్సిన డి.ఎ. బకాయిల విషయంలోనైతే నేమి, పి.ఆర్.సి. ఎరియర్స్ విషయంలోనైతే నేమి చివరకు హెల్త్ కార్డ్స్ ఇంప్లిమెంటేషన్ విషయంలో కూడా ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం ఉద్యోగస్తులకు సంబంధించి వారి స్కేల్ ప్రకారం మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం, మెడికల్ రీఎంబర్స్‌మెంట్ ఇస్తామని చెప్పి వారి నుంచి ప్రతి నెల డబ్బు వసూలు చేస్తోంది కానీ, వాళ్లకు మెడికల్ ఇన్సూరెన్స్ వంటి వాటిని ప్రభుత్వం వర్తింపజేయడం లేదనే విషయాన్ని నేను ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వ attitude ఎట్లా ఉందంటే, "మీకు జీతాలు ఇవ్వడమే ఎక్కువ, అంతకన్నా ఇంకేమి ఉందని" చెప్పే రీతిలో ఉంది. ప్రభుత్వోద్యోగులతో చట్టానికి వ్యతిరేకంగా వారి వ్యక్తిగత పనులు చేయించుకోవడం, వాళ్లను భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతోంది.

అధ్యక్షా, First time ప్రభుత్వంలో రాజకీయ నాయకుల జోక్యం ఎక్కువైంది. ఈ ప్రభుత్వంలోనే రాజకీయ వ్యక్తుల ప్రమేయం ప్రభుత్వ శాఖలో ఉంది. దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో ఈ విధంగా లేదు. This is not correct.

**10.00 AM**

మొదటిసారిగా రాజకీయ వ్యక్తుల జోక్యం పెరిగింది. బహుశా ఈ ప్రభుత్వంలోనే తప్ప దేశంలో ఎక్కడా లేదు This is not correct. ల్యాండ్ బ్యాంకులు అని ప్రతి జిల్లాలో లక్ష ఎకరాలకు టార్గెట్ పెడుతున్నారు. ప్రతి జిల్లా కలెక్టర్‌కు ల్యాండ్ బ్యాంకు ఉంచాలని చెబుతున్నారు. వీళ్లకు స్థలాలు ఇవ్వడానికి కూడా మనసు ఒప్పడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎంత దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నారో ఏవిధంగా వాళ్లు భయ భ్రాంతులతో ఈరోజు ఉద్యోగం చేస్తున్నారో నిన్న జరిగిన ఉదంతం ఒక ఉదాహరణగా ఈరోజు మనం ఒక చర్చగా తీసుకోవల్సిన అవసరం ఉంది.పోలీసు అధికారులు లెక్కలేదు. రెవెన్యూ అధికారులు లెక్కలేదు.

**శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం) ః** స్పీకర్ సార్, ప్రశ్న ఉద్యోగుల ఇళ్ల స్థలాలకు సంబంధించినది. నిన్న జరిగిన ఒక దురదృష్టకరమైన సంఘటన మీద మా పార్టీ అధ్యక్షులు గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా ఎవరైతే అక్కడకు వెళ్లారో వాళ్లను వెళ్లి క్షమాపణ చెప్పమని చెప్పారు, క్షమాపణలు కోరడం జరిగింది, క్షమాపణ చెప్పడం జరిగింది. ఆ విషయం అంతటితో ముగిసింది. ఈ సందర్భంగా మీద్వారా గౌరవ వైఎస్ఆర్ సీపి సభ్యులును అడుగుతున్నాను మా పార్టీ సభ్యులు ఏదైనా పొరపాటు చేస్తే వెంటనే సవరిస్తామన్నాం. మీ పార్టీ అధ్యక్షులు విశాఖ పట్నంలో అధికారుల మీద దౌర్జన్యం చేశారు. స్వయంగా జిల్లా కలెక్టరు గారి మీద దౌర్జన్యం చేశారు. మీపార్టీ అధ్య క్షులను తొలగించే సామర్థ్యం మీకు ఉందా, ఆ ప్రకారం మీ పార్టీలో తీర్మానం మీరు చేస్తారా చెప్పండి. అనవసరంగా

ఈ సభలో సంబంధం లేని విషయం తీసుకువచ్చి చెప్పడం కరెక్టు కాదు. స్వయంగా మీ పార్టీ అధ్యక్షుడే అనేక సందర్భాలలో అధికారుల మీద చాలా దుర్మార్గంగా దౌర్జన్యం చేశారు. అతనిని పార్టీ అధ్యక్ష స్థానం నుండి తొలగించే ప్రయత్నం చేస్తారా చెప్పమని మీద్వారా డిమాండ్ చేస్తున్నాను.

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి సార్ చెబుతాం సార్. టాపిక్ డైవర్ట్ సార్ అన్నారు. సభ్యులు డా. ఎ.సురేష్ వాళ్లను అరెస్ట్ చేయాలి సార్ అన్నారు. )

**మిస్టర్ స్పీకర్ ః** డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ఫర్ రెవెన్యూ..

**శ్రీ కంబాలపాడు ఈడిగ కృష్ణమూర్తి (పత్తికొండ)ః** అధ్యక్షా గౌరవ సభ్యులు శ్రీ కాంత్ రెడ్డి గారు, సురేష్ గారూ...

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభకు అంతరాయం )

(ఈదశలో కార్మిక మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు తమస్థానం నుండి మాట్లాడుతూ, చెప్పనీయండయ్యా.. మీలాంటి మూర్ఖులం కాదు మేము అన్నారు.)

అడిగిన ప్రశ్నకు ఆ ప్రశ్నలకు సూటిగా సమాధానం అంతమాత్రమే ఇచ్చాను కాని, సంయుక్త రాష్ట్రంలో జీ.వో నం.142,143,144లు ఇచ్చారు. ఇందులో 144 జీవో గృహ నిర్మాణం కోసం ప్రభుత్వ ఉద్యోగులకు ఇతర్లకు ఎంత విస్తీర్ణం గల భూమిని కేటాయించగలరో క్లారిఫికేషన్ ఇచ్చారు. అవసరం అయితే సమాచారం కూడా ఇవ్వగలను. జారీ చేయబడిన జీవో నం.522 ప్రకారం హైకోర్టు న్యాయమూర్తులకు, ఎంపీలకు, ఎంఎల్ఏలకు, పాత్రికేయులకు విశిష్ట సేవలందించిన వ్యక్తుల కొరకు రంగారెడ్డి జిల్లాలో 245 ఎకరాలు కేటాయించారు. ఈ కేటాయింపులు వ్యతిరేకిస్తూ జీ.వోను రద్దు చేయవలసిందిగా హైకోర్టును ఆశ్రయించారు. ఇంతకు మునుపున్న తరహాలోనే రాయితీ ధరకు హౌసింగ్ సొసైటీలో సభ్యులుగా ఉన్న వ్యక్తులు మాత్రమే స్థలాలు పొందేందుకు అర్హులు. పై ఉత్తర్వులకు అనుగుణంగా న్యాయమూర్తులు, ఐ.ఏ.ఎస్ ఆఫీసర్స్‌కు, హౌసింగ్ సొసైటీలకు భూములు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జీవో 551ను జారీ చేసింది. కాని ఈ కేటాయింపులను కూడా సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టు పై కేటాయింపులను రద్దు చేస్తూ, కింది ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

ఏ వ్యక్తికాని, అతని భార్యకు కాని, పిల్లలుకు కాని, ఇల్లు లేదా ఇంటి స్థలము ఉన్నట్లు అయితే అతను రాయితీ ధరపై హౌసింగ్ సొసైటీల ద్వారా ప్రభుత్వ భూములు పొందేందుకు అనర్హులు. హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ, 2010వ సంవత్సరంలో సుప్రీం కోర్టులో మేము ఇంట్రస్ట్ తీసుకొని స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేయడం జరిగిందని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. నేను సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. తెలుగుదేశం ప్రభుత్వానికి ఉద్యోగస్తులపైన ప్రత్యేక శ్రద్ధ ఉంది. ప్రతి ఒక్కరికీ గృహ సదుపాయం

కల్పించాలన్నది మా ధ్యేయం. ఈ విషయాన్ని మా ముఖ్యమంత్రి గారు చాలా సార్లు ప్రస్తావించారు. కాబట్టి సుప్రీంకోర్టులో దాఖలు చేయబడిన స్పెషల్ లీవ్ పిటీషన్‌పై నిర్ణయం వెలువడిన తరువాత అన్ని రకాల చర్యలు తీసుకుంటాం.

**మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నం.3035 (118), మినిష్టర్ ఫర్ లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్..**

సర్వశ్రీ

**శ్రీ బొండా ఉమామహేశ్వర రావు,**

**శ్రీ మోదుగుల వేణు గోపాల రెడ్డి,**

**శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ – ఎమ్మెల్యేలు**

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) పెట్టుబడులపై మంత్రి మండలి కమిటి తన ప్రకటన జారీ చేసినప్పటి నుండి ఆమోదించిన భారీ పెట్టుబడి ప్రతిపాదనల సంఖ్య ఎంత ?

బి) ఇప్పటికీ పెండింగులో ఉన్న పెట్టుబడి ప్రతిపాదనల సంఖ్య ఎంత, అవి పెండింగులో ఉండటానికి గల కారణాలు ఏమిటి ?

సి ) గత మూడు సంవత్సరాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో దేశీయ, విదేశీ పెట్టుబడి మొత్తం ఎంత ?

డి ) గత సంవత్సరాలతో పోల్చినప్పుడు పెట్టుబడులలో తగ్గుదల ఉందా ?

ఇ ) అయితే, అందుకు గల కారణాలేమిటి మరియు మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**<u>కార్మిక, ఉపాధి, పరిశ్రమలు మరియు యువజన సర్వీసుల శాఖా మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు (ముఖ్యమంత్రి గారి తరపున) గారి సమాధానం</u>**

**ఎ**) ఎస్ఐపిబి (రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ) తన ప్రకటన తరువాత 247 భారీ పెట్టుబడి ప్రాజెక్టులను ఆమోదించింది.

బి ) రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమక్షంలో ఎటువంటి ప్రతిపాదనలు పెండింగ్‌లో లేవు

సి ) గత 3 సంవత్సరాలలో మౌలిక సదుపాయాల రంగంలో రూ.9000 కోట్ల పెట్టుబడి మరియు రూ.16359 కోట్ల దేశీయ పెట్టుబడి రాష్ట్రానికి వచ్చింది.

డి ) లేదండి

ఇ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

**మిస్టర్ స్పీకర్ :** బొండా ఉమామహేశ్వర రావు గారు..

**శ్రీ బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్):** అధ్యక్షా, ఈరోజు మన నూతన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులు అనేది చాలా కీలకమైన పాత్ర వహిస్తుంది. ప్రభుత్వం ఏదైతే ఎస్ఐబిపి పెట్టిందో దానిద్వారా పెట్టుబడులు పెట్టేందుకు అనేకమంది వస్తున్నారని పత్రికల్లో చూస్తున్నాం. ప్రభుత్వం ప్రకటన చేస్తుంది. ఇప్పుడే మంత్రి గారు 243 ప్రాజెక్టులకు పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. అలాగే 9000 కోట్లు విదేశీ పెట్టుబడులు కాని, 1350 కోట్లు స్వదేశీ పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు, సంతోషం. ఇంకా అనేకరకాలైన పెట్టుబడులు మనవైపు చూస్తున్నారు. పారిశ్రామిక పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వారికి మనం ఏమేమి సదుపాయాలు కల్పించాలి, ఎన్ని రకాలు సదుపాయాలు కల్పించబడాలి, ఎన్ని రోజుల్లో అనుమతులు ఇవ్వగలుగుతున్నాం. దీనివల్ల 243 పరిశ్రమలు వచ్చినందువల్ల ఉద్యోగాలు మనకు ఎన్ని వస్తున్నాయనేది తెలపాల్సిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాం. ఎక్కడెక్కడ వస్తున్నాయినేది కూడా ప్రజలకు తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. సమైక్యాంధ్రప్రదేశ్ గత పది సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా కాలంలో కాని, ఇక్కడ ఆంధ్ర ప్రదేశ్‌లో కాని, పరిశ్రమల రావాలంటేనే భయపడిపోయారు.

గతంలో ఓక్స్‌వ్యాగన్స్ వంటి పెద్దపెద్ద కంపెనీలు వచ్చి కూడా ఇక్కడున్న అవినీతి పరుల వల్ల ఆయా కంపెనీలు భయపడి ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లారు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని చూసి ఈవేళ భారతదేశంలోనే కాదు ప్రపంచం మొత్తం కూడా మన ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకా ఎక్కువుగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను ఆకర్షించే విధంగా ప్రభుత్వం చురుకుగా వ్యవహరించి, మంత్రిగారు కాని, అధికారులు కాని గుర్తిస్తారని, ఎక్కువ ఆసక్తి కనపరచినట్లైతే మరిన్ని పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రయత్నించాలని తమద్వారా వారిని కోరుతున్నాం. ఇప్పటికి వచ్చిన పరిశ్రమలలో ఎన్ని ఉద్యోగాలు ఏ యే ప్రాంతంలో వచ్చాయో తెలియజేయాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** మినిష్టర్ గారూ..

**శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి):** గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎవరైనా పెట్టుబడులు పెట్టాలంటే భయపడి పరుగెత్తేవారు. భయపడే పరిస్థితి ఉండేది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గత మూడు సంవత్సరాలుగా ఆ వాతావరణాన్ని పూర్తిగా మార్చివేసి, దేశంలోనే పెట్టుబడులు పెట్టాలంటే మొట్టమొదటిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే పెట్టే వాతావరణాన్ని తీసుకువచ్చాం. ఆ వాతావరణం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారి నాయ

కత్వంలో రెండుసార్లు సీఐఐ సదస్సు నిర్వహించడం లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందాలు కూడా జరిగాయి. మీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చి అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలకు ఇవ్వాల్సిన అన్ని రకాల అనుమతులు ఇచ్చిన తరువాత పూర్తి స్థాయిలో నెలకొల్పబడేందుకు మరికొన్ని క్లియరెన్స్‌లు ఇవ్వాల్సి ఉంది. గత మూడు సంవత్సరాలలో రూ.9000 కోట్ల రూపాయలు విదేశీ పెట్టుబడులు, రూ.16350 కోట్ల రూపాయల స్వదేశీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన కంపెనీలకు ఎస్ఐబిపిలో అనుమతులు ఇవ్వడం జరిగింది. అవి వివిధ దశలలో ఉన్నాయి. అందులో కొన్ని పరిశ్రమలు పూర్తి స్థాయిలో స్థాపితం అయ్యి పనులు ప్రారంభించగా, మరికొన్ని పరిశ్రమలు భూమిపూజ దశలోనూ, కొన్ని పరిశ్రమలు త్వరలోనే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఒక్కసారి మనం తీసుకుంటే 2004-14 వరకు మన రాష్ట్రంలో 126 పరిశ్రమలు మన రాష్ట్రంలో పెట్టుబడుల పెట్టేందుకు మందుకు వస్తే రూ.192543 కోట్లు పెట్టు బడులు వచ్చాయి.

**10.10AM.**

ఒకసారి మనం 2004 నుంచి 2014 వరకు తీసుకుంటే, మన రాష్ట్రంలో 126 ప్రతిపాదనలు పెట్టుబడులు పెట్టడానికి వస్తే రూ.1,92,543 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. Over all గా employment తీసుకుంటే, యావరేజ్‌గా సంవత్సరానికి రూ.19,000 కోట్ల పెట్టుబడులే మన రాష్ట్రంలో వచ్చాయి. ఎంప్లాయిమెంట్ కూడా 34,845 మందికి యావరేజ్‌గా సంవత్సరానికి 2004 నుంచి 2014 వరకు వచ్చాయి. ఈ మూడు సంవత్సరాలు తీసుకుంటే, 2014లో తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ కాలంలో 71 ప్రతిపాదనలను SIPB లో క్లియర్ చేశాము. దీనివల్ల ఈ మూడు సంవత్సరాల్లో రూ.98,639 కోట్లు పెట్టుబడులు మన రాష్ట్రంలో పెట్టడం జరిగింది. గతంలో మనం చూసుకుంటే, per year కు average investment రూ.34,456 కోట్లు వస్తే, ఈరోజు మనకు రూ.84,141 కోట్లు average గా రెట్టింపు అయింది. ఇది ఈ మధ్యనే స్టార్ట్ అయింది. మొన్ననే వైజాగ్‌లో CIS సదస్సులో విపరీతంగా పెట్టుబడులు పెట్టడానికి MoUs అయ్యాయి. వారందరికీ కూడా lands allot చేయడం గాని, ఈరోజు పర్మిషన్స్, గతంలో ఎవరైనా ఒక ప్రాజెక్టు ఇక్కడ పెట్టాలంటే, అడుగడుగునా అడ్డంకులు, అడుగడుగునా అవినీతి. ఈరోజు ఆ సిస్టాన్ని మొత్తం మార్చి, ఎవరైనా సరే ప్రాజెక్టు పెట్టడానికి ఆంధ్రప్రదేశ్‌కు వస్తే, గౌరవ ముఖ్యమంత్రిగారు ఎయిర్‌పోర్టు నుంచి రిసీవ్ చేసుకుని వారికి కావలసిన అనుమతులన్నీ కూడా, సింగిల్ డెస్క్ పాలసీని తీసుకొని ఎక్కడా కూడా రికమెండేషన్ లేకుండా, దానింతట అదే పర్మిషన్స్ వచ్చి, ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వడానికి ఈ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేసింది కాబట్టే మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి చాలామంది ముందుకు వస్తున్నారు. ఇప్పటికే డబుల్ అయ్యాం. గత 10 సంవత్సరాల్లో చేసినదానికి ఈ మూడు సంవత్సరాల్లో డబుల్ అయ్యాం. ఈ రానున్న రెండు సంవత్సరాల్లో మొన్న MoUs అయినవన్నీ కూడా మనం గ్రౌండ్ చేసుకోగలిగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు ఒక నిలయంగా తయారవుతుంది. చాలామంది అంటారు.

"చంద్రబాబునాయుడు వస్తే జాబు వస్తుందని". ఇప్పటికీ కట్టుబడి ఉన్నాం. "బాబు వస్తే జాబు 100 శాతం వస్తుంది". (అధికారపక్ష సభ్యులు టేబుల్స్‌ను చరిచారు) ఈరోజు ఈ పెట్టుబడులన్నీ, పరిశ్రమలన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించబడి, ప్రతీ ఇంటికి కూడా ఒక ఉద్యోగం ఇచ్చే కార్యక్రమం చేస్తాం. మానిఫెస్టోలో "నిరుద్యోగ భృతి" అని పెట్టాం. ఏమీ తెలియకుండా పెట్టలేదు. నూటికి నూరు శాతం పరిశ్రమలను తీసుకొచ్చి, ప్రతీ ఇంటికి కూడా ఒక ఉద్యోగం ఇచ్చే కార్యక్రమం చేస్తాం. ఒకవేళ ఇవ్వలేకపోతే "నిరుద్యోగ భృతి" ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది తప్ప, ప్రజలకు ఒక మాట ఇచ్చి తప్పుకునే ప్రశ్న ప్రభుత్వానికి, చంద్రబాబునాయుడుగారికి లేదని మీద్వారా సభ్యులకు తెలియజేస్తూ, పరిశ్రమలు పెట్టేవారికి పూర్తిగా సహకరిస్తామని కూడా తెలియజేస్తున్నాము.

**MR SPEAKER:** Question No. 2966 (119), Minister for Minorities Welfare.

**ప్రశ్న నెం.2966 (119)**

**సర్వశ్రీ**

**అంజాద్ బాషా, మహ్మద్ ముస్తఫా, దేశాయి తిప్పారెడ్డి, వై. సాయి ప్రసాద్ రెడ్డి – ఎమ్మెల్యేలు.**

గౌరవనీయులైన సమాచార, పౌర సంబధాలు, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం, సాధికారత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) 2016-17 లో అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖకు కేటాయించిన మరియు విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత?

బి) 2014-15 మరియు 2015-16 ఆర్థిక సంవత్సరాల్లో అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమానికి కేటాయించిన మరియు విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత?

సి) వాటిలో ఖర్చు చేసిన మొత్తం ఎంత?

**గౌరవనీయులైన సమాచార, పౌర సంబధాలు, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం, సాధికారత శాఖ మంత్రి (శ్రీ పల్లె రఘునాథరెడ్డి) గారి సమాధానంః**

2014-15, 2015-16 మరియు 2016-17 సంవత్సరంలో అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖకు సంబంధించిన నిధుల కేటాయింపులు, విడుదల మరియు ఖర్చుకు సంబంధించిన సమాచారాన్ని దిగువ చూపడమయింది.

(1) 2014-15 ఆర్థిక సంవత్సరంలో, రూ.54759.93 లక్షల మొత్తాన్ని కేటాయించడం జరిగింది. రూ.38972.72 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. రూ.34624.23 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

(2) 2015–16 ఆర్థిక సంవత్సరంలో, రూ.46832.27 లక్షల మొత్తాన్ని కేటాయించడం జరిగింది. రూ.44182.67 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. రూ.33572.96 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

(3) 2016–17 ఆర్థిక సంవత్సరంలో, రూ.71859.70 లక్షల మొత్తాన్ని కేటాయించడం జరిగింది. రూ.70255.82లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. రూ.63101.00 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

**మిస్టర్ స్పీకర్:** అంజాద్ బాషా.

**శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (కడప):** అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ ప్రశ్నకు కేవలం ఒక పేపర్ ద్వారా 3 సంవత్సరాలకు గాను 2014–15కు ఎంత బడ్జెట్ కేటాయించారు, ఎంత ఖర్చు చేశారు మరియు 2015–16కు సంబంధించి ఎంత బడ్జెట్ కేటాయించారు, ఎంత ఖర్చు చేశారు, అదేవిధంగా 2016–17కు సంబంధించి ఎంత కేటాయించారు, ఎంత ఖర్చు చేశారని ఒక పేపర్లో ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఎక్కడా కూడా డీటెయిల్డ్‌గా హెడ్ కింద ఏ దానికి ఎంత కేటాయించారు, ఎంత ఖర్చు పెట్టారనేది ఎక్కడా కూడా పొందుపరచడంలేదు.

అధ్యక్షా, గత సంవత్సరపు బడ్జెట్ సమావేశాలలో ఇదే ప్రశ్నకు సమాధానంగా ఆనాడు మంత్రివర్యులు 2014–15కు సంబంధించిన బడ్జెట్ అలొకేషన్, వాళ్లు ఇచ్చిన సమాధానమిది అని చూపిస్తూ, రూ.369 కోట్లు నాన్ ప్లాన్, ప్లాన్ గ్రాంట్ల కింద కేటాయించడం జరిగింది. దానికి రూ.430 కోట్లు రిలీజ్ చేయడం అయింది. మరి రూ.344కోట్లు ఖర్చు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. అంటే, ఇవాళ ఇచ్చిన రూ.547 కోట్లు 2014–15కి బడ్జెట్ కేటాయించడం జరిగిందని ఇచ్చారు. (పేపర్స్‌ను చూపిస్తూ,) అంటే ఈ ఫిగర్స్ కరెక్టా? లేకుంటే గతసవంత్సరం ఇదే మంత్రివర్యులు ఇచ్చిన ఈ ఫిగర్స్ కరెక్టా అని ఒకసారి మంత్రిగారిని మీద్వారా నేను అడుగుతున్నాను. (మైకు కట్ చేయడం జరిగింది.)

**మిస్టర్ స్పీకర్:** ముస్తఫా గారు.

**శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి :** సర్ సర్ సర్..ఇంకొకటి ఉంది సర్, ఏంటి సర్.

**మిస్టర్ స్పీకర్:** ఎంతసేపు మాట్లాడతారండీ.. ఎంతసేపు మాట్లాడతారు. Put your questions. Please ask your supplementaries, he has given information.

**శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి :** అధ్యక్షా, ఇప్పుడు ఎందుకంటే పొంతన లేదు. గత సంవత్సరం ఇచ్చిన ఫిగర్స్‌కు, ఈ ఫిగర్స్‌కు ఎలాంటి పొంతన లేదు. మనం ఏమని అనుకోవాలి? వాళ్లు గత సంవత్సరం ఇచ్చిన ఫిగర్స్‌కు, ఈ సంవత్సరం ఇచ్చిన ఫిగర్స్‌కు పొంతన లేకుండా ఉంది.

**మిస్టర్ స్పీకర్:** అడిగారు కదా అది. వారు చెబుతారు, వినండి.

**శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి :** ఈ సంవత్సరం 2016-17కు సంబంధించి రూ.710 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. కానీ రూ.631 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని చెప్తున్నారు. ఏ హెడ్ కింద ఎలాంటి ఖర్చు చేశారనేది పొందుపర్చడం లేదు. మా సోదరుడు జనవరి నెలలో RTI Act ప్రకారం కమీషనర్‌గారికి ఒక లేఖ రాయడం జరిగింది. RTI Act ద్వారా కమీషనర్‌గారు సమాధానం ఇవ్వడం జరిగింది. 2016-17కు సంబంధించి జనవరి 31వ తేదీ నాటికి కేవలం రూ.469 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. ఎక్కడా కూడా పూర్తి వివరాలు ఇవ్వకుండా కేవలం ఫిగర్స్ మాత్రమే ఇస్తే, మనం ప్రజలకు ఏం సమాధానం చెప్పాలి? ఎందుకంటే మైనార్టీలంటేనే ఈ ప్రభుత్వం చులకనగా చూస్తుంది. (బెల్స్ బెల్స్) ఎలాంటి కరెక్ట్ ఫిగర్స్ ఇవ్వకుండా ప్రజలను మభ్య పెట్టేదానికోసం ఈరోజు ఈ మంత్రిగారు ఈవిధంగా.. (మైకు కట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్:** ముస్తఫా గారు.

**శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ (గుంటూరు తూర్పు):** అధ్యక్షా, మైనార్టీలకు సంబంధించి బడ్జెట్‌లో మేము కొన్ని లక్షలు పెట్టామని చెబుతున్నారు. 2014-15లో సుమారు రూ.547 కోట్లు పెట్టారు. దాంట్లో ఖర్చు పెట్టింది రూ.346 కోట్లు. అంటే రూ.155 కోట్లు మిగిల్చారు.

**మిస్టర్ స్పీకర్:** అడిగారండీ వారు. No repetitions.

**శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ :** అడిగారు సార్.. అంటే మిగిల్చింది చెప్పలేదు సర్. 2015-16లో దాంట్లో ఏమి చేశారు? 2015-16లో రూ.468 కోట్లే పెట్టారు. దాంట్లో రూ.335కోట్లు ఖర్చు పెట్టారు. రూ.133 కోట్లు మిగిల్చారు. అంటే మైనార్టీలకు సబంధించి మీరు బడ్జెట్‌లో చెప్పడం మాత్రం కోట్ల రూపాయలు పెడుతున్నామని చెబుతున్నారు. మేమందరం బాగానే ఉందని అనుకొంటాం, కానీ ఖర్చు పెట్టకుండా మిగులుస్తారు. అదేవిధంగా ఇప్పుడు గుంటూరు నగరంలో మైనార్టీ గురుకుల కళాశాలలకు సబంధించి అద్దె భవనంలో నివశిస్తున్నారు. దాంట్లో ఏడెకరాల నలభై సెంట్ల భూమి ఉంది. కాబట్టి, మిగిలిన డబ్బులు అటువంటి మైనార్టీల గురుకుల పాఠశాలలకు కేటాయిస్తే ఎంతో బాగుంటుంది. ఈరోజు మైనార్టీలను చూస్తే, నిజంగా, కూలీనాలీ చేసుకొని, లారీ మెకానిక్‌లుగా చేసుకొని ఎంతో దీనస్థితిలో ఉన్నారు కాబట్టి, ఇకనైనా సరే మైనార్టీలకు ఎంత కేటాయిస్తారో, అంతా ఖర్చు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** మినిస్టరు గారూ.

**10.20 am**

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డి :** సార్ సభ్యులు మాట్లాడుతూ, బడ్జెట్ గురించి మాట్లాడారు. అధ్యక్షా, ఒకటి తమరి దృష్టికి తీసుకురావాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, 2004-05 సంవత్సరంలో, 23 జిల్లాలుండే సమగ్ర ఆంధ్రప్రదేశ్‌లో, 35 కోట్ల 93 లక్షల రూపాయలు బడ్జెట్‌లో పెట్టారు. ...

('ఎప్పుడో పదేళ్ళ గురించి ఇప్పుడెందుకు, ఇప్పటి విషయం చెప్పండి' – తమస్థానాల్లోనుండి ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు)

అధ్యక్షా, ఇంకొకసారి రిపీట్ చేస్తున్నాను. రాజశేఖరరెడ్డి గారు అధికారంలోకి వచ్చినప్పుడు, 23 జిల్లాల సమగ్ర ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు, 35 కోట్ల 93 లక్షల రూపాయలు కేటాయిస్తే, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత, ఈరోజున 13 జిల్లాలకు మాత్రమే 840 కోట్ల 20 లక్షల రూపాయలు కేటాయిస్తున్నారంటే, వాళ్ళకు మైనార్టీలపై అభిమానముందా? మాకు మైనార్టీల మీద అభిమానముందా అని రాష్ట్ర ప్రజలు ఒక్కసారి ఆలోచన చేసుకోవాలని కోరుతున్నాను.

('సర్, అప్పటి నుంచి ఎందుకు? ఇప్పటి నుండి చెప్పమనండి సార్' – తమస్థానాల్లోనుండి ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు అడగసాగడంతో సభకు స్వల్ప అంతాయం కలుగసాగింది)

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్. వినండి. మీరు అడిగారు కదా. చెప్పనీయండి. వినండి.

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డి :** అంతేకాకుండా, ఈరోజు మేము పెట్టిన బడ్జెట్ ప్రక్కనున్న తమిళనాడు రాష్ట్రం కంటే, కర్నాటక రాష్ట్రం కంటే, కేరళ రాష్ట్రం కంటే...

('సార్, ప్రక్కనున్న తెలంగాణ రాష్ట్రం గురించి చెప్పమనండి సార్' – తమస్థానాల్లోనుండి ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు)

తెలంగాణ రాష్ట్రం కంటే కూడా, మైనార్టీల రేషియో ప్రకారం, పాపులేషన్ ప్రకారం చూస్తే, 12.15 శాతం ఉండే తమిళనాడు రూ.787 కోట్లు బడ్జెట్టులో పెట్టింది, 15.96 శాతం ఉండే కర్నాటక రూ.1347 కోట్లు పెట్టింది, 46.98 శాతం ఉండే కేరళ రూ.38.50 కోట్లు పెట్టింది. తెలంగాణలో 14.19 శాతం ఉంటే, రూ.1200 కోట్లు పెట్టింది. మైనార్టీ పాపులేషన్ 8.8 శాతం ఉండే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం, ఇతర ప్రక్కనున్న రాష్ట్రాలకంటే కూడా.., రూ.840 కోట్లు బడ్జెట్‌లో కేటాయించిందంటే, ఈ మైనార్టీల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో, ఎంత డెడికేషన్ ఉందో దీన్నిబట్టి అర్థమవుతుంది.

అంతేకాకుండా, ఈ ప్రభుత్వం ట్రాన్సఫరెంటుగా ఉంటుంది. ఎంత బడ్జెట్ కేటాయిస్తుందో, అంతా ఖర్చు పెట్టాలనే ఆలోచనలో ఉంది. ప్రతిపక్షసభ్యులు 2014–15లో లెక్కలు అడిగారు, ఖచ్చితంగానే కమీషన్‌కు రూ.405 కోట్లు కేటాయిస్తే, దాని ఖర్చు చేసింది రూ.271.38 కోట్లు. అదేవిధంగా 2015–16లో రూ.325 కోట్లు కమీషన్‌కు కేటాయిస్తే, దానిలో ఖర్చు చేసింది రూ.232.23 కోట్లు. కాబట్టి, కేటాయింపులన్నీ స్పష్టంగా, క్లియర్‌గా ఉన్నాయి. దీనిలో ఎక్కడా కూడా పొరపాటు లేదు.

అధ్యక్షా, వీళ్ళకి(ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ) మైనార్టీల గురించి మాట్లాడే నైతిక విలువ గానీ, అర్హత గానీ లేవు అధ్యక్షా. గతంలో ఎన్నడూలేనంత బడ్జెట్‌ను కేటాయించడమే కాకుండా, ఈ మైనార్టీల సంక్షేమం కోసం, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ గానీ, హాస్టల్స్‌గానీ ఇటువంటివాటి నిర్మాణానికి రూ.185 కోట్లు కేటాయించిన ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వమే. అంతేకాకుండా మొట్టమొదటిసారిగా ఇమాములకు రూ.5000, Mouzens కు రూ.3000... పదివేల మందికి అధ్యక్షా, ఒక్కరు కాదు, ఇద్దరు కాదు, పదివేలమందికి ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఈ ప్రభుత్వం అధ్యక్షా. అంతేకాకుండా దుల్హన్ పథకంలో రూ.50 వేలు చొప్పున దాదాపు రూ.60 కోట్లు కేటాయించాం, 12 వేల కుటుంబాలకు ఇస్తున్నాం.

అధ్యక్షా అదేవిధంగా, జాబ్‌మేళా. మైనార్టీలకు ఉద్యోగాలు కావాలి, వాళ్ళకు అవకాశాలు కల్పించాలని, నిన్న కూడా గుంటూరు జిల్లాలో జాబ్‌మేళా నిర్వహించాము. దాదాపు 5 వందల మందికి ఉద్యోగాలిచ్చాము. మైనార్టీల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. బడ్జెట్ కూడా, గత సంవత్సరం పది కోట్లు కేటాయిస్తే, ఇమామ్‌లకు, Mouzens కు రూ.8 కోట్లు అదనంగా కేటాయించాము, రూ.75 కోట్లు ఆర్.టి.ఎఫ్.కు ఇచ్చాము. ఎమ్.ఎల్.జి.పి. కింద కూడా 1.9 కోట్లు కేటాయించడం జరిగింది. ఎక్కడా కూడా మైనార్టీ సంక్షేమమునకు చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వంలో అన్యాయం జరగదని ఈ సందర్భంగా తమకి మనవి చేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.2903, మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.**

**ప్రశ్న నెం.2903 (120)**

**డా. అప్పలనాయుడు కొండపల్లి, ఎం.ఎల్.ఏ.**

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసే క్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ మరియు అధునాతన వ్యవసాయ పద్ధతులను పాటించే విధంగా రైతులను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా,

ఆ) వ్యవసాయ యాంత్రీకరణ కోసం ప్రభుత్వం ద్వారా రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు ఏమిటి?

**<u>వ్యవసాయ, అగ్రి-ప్రాసెసింగ్, మార్కెటింగ్, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు) సమాధానం:</u>**

అ) అవునండీ,

ఆ) వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ప్రభుత్వం చిన్న/సన్నకారు/ ఇతర రైతులకు 50 శాతం సబ్సిడీతోనూ మరియు ఎస్‌సి, ఎస్‌టి రైతులకు 70 శాతం సబ్సిడీతోనూ ప్రోత్సాహకాలను ఇస్తున్నది.

**మిస్టర్ స్పీకర్ :** డా.అప్పలనాయుడు గారూ.

**డా. కొండవల్లి అప్పలనాయుడు (గజపతినగరం) :** అధ్యక్షా, ఈరోజు మన ప్రభుత్వం వ్యవసాయంలో మంచి వృద్ధిరేటు సాధించినందుకు సంతోషంగానూ, గర్వంగానూ ఉంది. భారతదేశంలోనే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యవసాయంలో మంచి వృద్ధి రేటు సాధించినందుకు, మేము ఎక్కడ మాట్లాడినా కూడా చాలా గొప్పగా చెప్తున్నాం. వ్యవసాయంలో farm mechanisation కి 50 శాతం నుండి 70 శాతం సబ్సిడీగా ఇవ్వడం వలన రైతులకి చాలా ఉపయోగకరంగా ఉంది. అలాగే, customaries centre నుంచి ట్రాక్టర్లు, మిగతా implements వంటివి ఇవ్వడం వలన, చిన్న, సన్నకారు మరియు కౌలు రైతులకు ఖరీదైన యంత్రాలను ఉపయోగించే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా, నా నియోజకవర్గమైన గజపతి నగరంలో హార్టీకల్చర్ ఎక్కువగా ఉంది కాబట్టి, బ్యాటరీ స్ప్రేయర్స్‌ని రైతులకి ఎక్కువ సంఖ్యలో ఇస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అధ్యక్షా, బాగా వెనుకబడిన నియోజకవర్గం మాది. మా నియోజకవర్గంలో హార్టీకల్చర్, మ్యాంగో తోపులు ఉండడం వలన, ట్రాక్టర్లను కూడా కొంచెం ఎక్కువ సంఖ్యలో మన ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగితే రైతులందరికీ సదుపాయంగా ఉంటుందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** డా. రామానాయుడు గారు.

**డా. నిమ్మల రామానాయుడు (పాలకొల్లు) :** ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు తగ్గించాలి, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఆలోచనకు అనుగుణంగా, మనకు ప్రక్కనే, పొరుగున ఉన్నటువంటి తమిళనాడు, కర్నాటక, తెలంగాణ వంటి మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాలు కూడా ఇవ్వలేనటువంటి విధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోటు బడ్జెటులో ఉన్నప్పటికీ కూడా 50 నుండి 70 శాతం వ్యవసాయ యంత్ర పరికరాల మీద సబ్సిడీ ఇస్తున్న ప్రభుత్వంగా, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి రాష్ట్ర రైతాంగం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, గతంలో పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఆరోజు వ్యవసాయ యంత్రపరికరాల కోసం అరకొర నిధులు కేటాయించారు. ఆరోజు మేము చూశాం. మా నియోజకవర్గంలో పవర్‌టిల్లర్స్ కోసం వందమంది అప్లై చేసుకుంటే, కేవలం పది మాత్రమే ఇచ్చేవారు. ఇరవై కంబైన్డ్ హార్వెస్టర్స్ కొరకు అప్లై చేసుకుంటే, కేవలం ఒక్కటే ఇచ్చేవారు. దీనివల్ల రైతులకు ఒకపక్క ఖర్చులు పెరిగిపోతూ, మరొకపక్క కూలీల కొరత వల్ల నష్టపోయినటువంటి పరిస్థితి ఉండేది. వ్యవసాయమంటే అదును, పదును ఉంచి చేయాలంటారు. కానీ దానికి భిన్నంగా ఆరోజున్నటువంటి ప్రభుత్వం సరైన ప్రోత్సాహం ఇవ్వకపోవడం వల్ల, రైతాంగం నష్టపోయిన పరిస్థితి ఉంది. పశ్చిమగోదావరి జిల్లా, వ్యవసాయానికి పేరుగల జిల్లా కాబట్టి, వ్యవసాయ యాంత్రీకరణకు ఇచ్చే నిధుల్లో

పశ్చిమగోదావరి జిల్లాకు అధికమొత్తాల్లో కేటాయింపులు చేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, వ్యవసాయ యంత్రపరికరాలలో ప్యాడీడ్రయ్యర్ అనేది చాలా అవసరమవుతుంది. ఎందుకంటే, రైతులు గతంలో ధాన్యాన్ని నేరుగా మిల్లర్స్‌కి అమ్మేవారు. కానీ, ఈరోజు మనం ఐ.కె.పి. సెంటర్స్ ద్వారా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయడం వలన, 17 శాతం మాయిశ్చర్ పైన ఉంటేనే ప్రభుత్వం తీసుకునే పరిస్థితి ఉంది. అంచేత, వరికోత యంత్రాల ద్వారా నూర్పిడి చేస్తున్నాం కాబట్టి, రైతుల వద్ద ఉండేటువంటి ధాన్యంలో 14 శాతం, 15 శాతం మాయిశ్చర్ మాత్రమే ఉంటుంది. అందువల్ల ఐ.కె.పి. సెంటర్ల ద్వారా కొనుగోలు చేయకపోవడంతో, రైతులు అటుపక్క మాన్యువల్‌గా ఎండబెట్టలేక పోతున్నారు. దీని నిమిత్తం, ప్యాడీ డ్రయ్యర్స్... అధ్యక్షా, గతంలో ప్యాడీ డ్రయ్యర్ రూ.16 లక్షలు ఉంటే, దానిని రూ.4 లక్షలకు మాత్రమే ఇచ్చారు కానీ, దానియొక్క టెక్నాలజీ రైతులకి ఉపయోగపడలేదు. ఈ ప్యాడీడ్రయ్యర్ అవసరం రైతులకి చాలా ఉంది కాబట్టి, అవసరమైతే, విదేశీ టెక్నాలజీ అయినా తీసుకొని ఆ ప్యాడీ డ్రయ్యర్‌ని ఆధునీకరించి రైతులకి ఉపయోగపడేవిధంగా ఇస్తే, ఖచ్చితంగా ప్రభుత్వం నిర్దేశించినటువంటి 17 శాతం మాయిశ్చర్‌కి రైతులు ధాన్యం అమ్మే అవకాశం కలుగుతుంది కాబట్టి, ఆరకమైనటువంటి ప్రయత్నం చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి గారు.

**శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి (కోవూరు):** అధ్యక్షా, నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ పరిధిలో ఎక్కువ డెల్టా ప్రాంతముంది. ప్రాంతాలు వారీగా వ్యవసాయం చేసే పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రంలో ఉన్న కొన్ని ప్రాంతాల్లో మెట్టపైర్లు పండించే పరిస్థితి ఉంది. మరి కొన్ని ప్రాంతాల్లో వరినాట్లు వరిపైరు పండించేటువంటి పరిస్థితి ఉంది. ప్రధానంగా మా ప్రాంతంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకాల్లో హార్వెస్టింగ్ మెషీన్స్, ప్యాడీడ్రయ్యర్స్, ట్రాక్టర్లను ఎక్కువగా ఉపయోగిస్తున్నటువంటి పరిస్థితులున్నాయి.

**10.30 am**

నేను ఈ సందర్భంలో గౌరవ మంత్రిగారికి మనవి చేసేదేమంటే, ఏ ప్రాంతంలో రైతులకు ఏయే యాంత్రీకరణ పరికరాలు అవసరం, ఆ యాంత్రీకరణ పరికరాలను గుర్తించి దానికి అనుగుణంగా ఆయా ప్రాంతాలు, జిల్లాలకు ప్రత్యేకంగా సరఫరా చేసినట్లయితే బాగుంటుంది. ఈరోజు రైతుల కోసం రైతుల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చిన పరిస్థితుల్లో, ఈ వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను కూడా ఆయా ప్రాంతాలు, జిల్లాల్లో సాగు చేస్తున్న పంటలకు అనుగుణంగా యాంత్రీకరణ పరికరాలను కూడా సబ్సిడీ మీద సరఫరా చేసినట్లయితే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

**శ్రీ పులపర్తి రామాంజనేయులు (భీమవరం):** అధ్యక్షా, వ్యవసాయ యాంత్రీకరణ అనే ఆలోచన వచ్చినప్పుడు, వ్యవసాయం గిట్టుబాటు కావాలంటే ఒక్క యాంత్రీకరణ వల్లనే సాధ్యపడుతుంది. ఎందుచేతంటే, ఏ కార్యక్రమం చేయాలన్నా మ్యాన్యువల్ లేబర్‌తో చేయిస్తే రైతుకు గిట్టుబాటు కావడం లేదు. ఈ యాంత్రీకరణ అనేది ఏ ప్రాంతానికి ఏ యంత్రాలు ఉపయోగపడతాయి? ఆ యంత్రాలను ఏవి ఉపయోగిస్తే రైతుకు మేలు జరుగుతుందనేది ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇప్పుడు డ్రైయ్యర్స్ ఉన్నాయి, కోత మెషిన్స్ ఉన్నాయి. కోత మెషిన్ కోసిన ధాన్యాన్ని నూడ్చి గట్టు మీదకు తీసుకొస్తుంది. ఆ నూడ్చి ధాన్యాన్నే కోత మెషిన్‌లోనే డ్రై చేసి పట్టుకొస్తే రైతుకు మేలు జరుగుతుంది. అంతేకాకుండా డ్రై మెషిన్‌ను వేరేచోట పెట్టి ఈ తడి ధాన్యాన్ని తీసుకెళ్లి ఆ డ్రైయ్యర్‌లో వేసి, అది ఆరబెడితే రైతుకు గిట్టుబాటు కావడం లేదు. కోత మెషిన్‌లోనే డ్రైయ్యర్ వచ్చే విధంగా టెక్నాలజీని కనిపెట్టగలిగితే రైతుకు ఎంతో మేలు జరుగుతుంది. పశ్చిమ గోదావరి జిల్లా అన్నదాతకు నిలయం. దీనికి కావలసిన యాంత్రీకరణలో ఎక్కువ సబ్సిడీనిచ్చి, ఎక్కువ అవకాశం కల్పించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట) :** అధ్యక్షా, వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దయెత్తున యాంత్రీకరణకు పెద్దపీట వేయడం జరిగింది. ఎందుకంటే తమరి ద్వారా గౌరవ సభ్యులకు కూడా తెలియజేయాల్సిన అవసరం ఉంది. 2013–14లో కేవలం రూ.72 కోట్ల 13 లక్షలు ఉన్న బడ్జెట్‌ని, 2014–15లో రూ.166 కోట్ల 2 లక్షలకు తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా 2015–16లో రూ.160 కోట్ల 18 లక్షలకు తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా 2016–17 వచ్చేటప్పటికి రూ.286 కోట్ల 57 లక్షలకు తీసుకెళ్లి, ఈ ప్రభుత్వంలో రైతుకు కావాల్సిన కోరుకున్న కంపెనీని ఇస్తూ, కోరుకున్న కంపెనీతోబాటు ఎక్కడా కాంపిటీషన్ లేకుండా, ట్రాక్టర్ తీసుకుంటే రోటోవేటర్ తీసుకోవాలనో, అట్లా పోటీ లేకుండా, ఏ కంపెనీ కావాలంటే ఆ కంపెనీకి సంబంధించిన వ్యవసాయ యంత్ర పరికరాలను ఇవ్వడం జరుగుతోంది. ఈరోజు గౌరవ సభ్యులు డా.అప్పల నాయుడు గారు మాట్లాడుతూ, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు అదనంగా కావాలని అడుగుతున్నారు. ఈరోజు నారా చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, జిల్లా వైజ్ ఏది కావాలంటే అది ఇస్తున్నాం. ఈ సంవత్సరం శ్రీకాకుళం జిల్లాలో హార్వెస్ట్ మెషిన్స్ ఇచ్చాము. ఇక్కడ హర్వెస్ట్ వద్దు మెషిన్స్ కాకుండా మాకు రేఫర్స్ కావాలంటే రేఫర్స్‌ని అదనంగా కేటాయించడం జరిగింది. అదేవిధంగా ఈస్టు వెస్ట్‌లో టిల్లర్స్ ఎక్కువ పోతున్నాయి. గౌరవ సభ్యులు డా.అప్పల నాయుడు గారు మాట్లాడుతూ, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు కావాలని అడిగారు. అక్కడ ఉన్న పంటను బేస్ చేసుకొని, ఏ జిల్లాకు ఏ పరికరాలు కావాల్నో ఆ పరికరాలను ఆ జిల్లాకు కేటాయించడం జరుగుతోందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అన్నింటికన్నా మించి గతంలో 50 పర్సెంటుగా ఉన్న సబ్సిడీని, చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఎస్సీ, ఎస్టీలకు 70 శాతం సబ్సిడీ మీద ఈ యంత్ర పరికరాలను ఇస్తున్నామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ప్యాడీ డ్రైయ్యర్లను కూడా 75 పర్సెంటు సబ్సిడీ మీద ఇస్తున్నాం. అంతకు ముందు ఎప్పుడు లేదు. 20 లక్షల పైన ఉన్నది ఈరోజు 10 లక్షల పైన సబ్సిడీ మీదనే ఇస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఆ విధంగా ఈ యంత్ర పరికరాలను డ్రైయ్యర్లు, హార్వెస్ట్ మెషిన్లను, ఇంకా లెటెస్ట్ టెక్నాలజీతో అందిస్తే బాగుంటుందని గౌరవ సభ్యులు డా.రామానాయుడుగారు, శ్రీనివాసులురెడ్డి గారు, రామాంజనేయులు గారు కూడా సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. అయితే ఇతర దేశాల్లో ఇంకా లేటెస్ట్ మెషినరీ ఏమి అందుబాటులో ఉన్నాయి, వాటిని మన రాష్ట్రానికి తీసుకువచ్చే ప్రయత్నం ఒక ప్రక్క చేస్తూనే, మరొప్రక్క కష్టమర్ హైరింగ్ సెంటర్లను తీసుకురావడానికి గౌరవ ముఖ్యమంత్రి గారి సూచనలు సలహాల మేరకు, ఈ రాష్ట్రంలో Uberization system లో రైతులకు భారాన్ని తగ్గించే విషయంలో, కష్టమర్ హైరింగ్ సెంటర్లను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం 665 మండలాలు ఉండగా మొదటి విడతగా 200 కష్టమర్ హైరింగ్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆ కష్టమర్ హైరింగ్ సెంటర్లు, ఆ జిల్లాలో అవసరమైన అగ్రికల్చరల్ ఎక్విప్‌మెంట్స్, ఆ జిల్లాకు అవసరమైన అన్నీ పరికరాలు ఆ కష్టమర్ హైరింగ్ సెంటర్‌లో అందుబాటులో ఉంచి, రైతులకు అవసరమైన **Uberization**, ఫోన్ చేస్తే వారికి కావాల్సిన పరికరాలను పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. దీనిని దశల వారీగా మూడు నాలుగు గ్రామాలకు ఒక క్లష్టర్‌గా ఏర్పాటు చేసి రాష్ట్రం మొత్తం కూడా ఈ యొక్క కష్టమర్ హైరింగ్ సెంటర్స్ Uberization systemలో రైతాంగానికి అందించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయబోతోందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తూ, ఈ ప్యాడీ డ్రైయ్యర్స్ విషయంలో ఇంకా ఏదైతే లేటెస్ట్ టెక్నాలజీ అందుబాటులో ఉందో, ధర తగ్గించే ప్రయత్నం ఒక ప్రక్క చేస్తూనే మరొపక్క సులభతరమైన డ్రైయ్యర్ సిస్టాన్ని తీసుకురావడానికి మేము ప్రయత్నం చేయడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER: Short Notice questions120A Minister for Endowments.**

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.163 (120-A)**

**శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ఎమ్మెల్యే.**

గౌరవనీయులైన దేవాదాయ శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వం, పిఆర్‌సి సిఫార్సు మేరకు 2015లో ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త వేతన స్కేళ్లను అమలు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) దేవాదాయ శాఖ పరిధిలోని దేవాలయాలలో పని చేస్తున్న ఉద్యోగులకు కొత్త వేతన స్కేళ్లను అమలు చేయడం కాదన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి? అట్టి వేతనాలను సదరు ఉద్యోగులకు ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది?

**దేవాదాయ శాఖామంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాల రావు)**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు):** అధ్యక్షా, దేవాదాయ శాఖ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులకు కొత్త వేతన స్కేళ్లను అమలు చేయడం లేదన్న విషయం వాస్తవమేనా? అని ప్రశ్న అడిగితే లేదని మంత్రి గారు సమాధానం చెప్పారు. అది సత్యదూరమైన సమాధానంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే, రాష్ట్రంలో మొత్తం 28 వేలకు పైగా దేవాలయాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కొత్త వేతన స్కేళ్లను ఉద్యోగులకు అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్న తర్వాత, మాకు ఉన్న సమాచారం మేరకు, కేవలం ఎనిమిద దేవాలయాలు ఏవైతే 1994లో మేజర్ టెంపుల్స్‌గా డిక్లేర్ చేశారో, ఆ దేవాలయాల్లో మాత్రమే కొత్త పీఆర్‌సీని అమలు చేస్తున్నారు. మిగతా దేవాలయాలు దాదాపు 28 వేలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. ఎక్కడా కూడా కొత్త పీఆర్‌సీని దేవాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు అమలు చేయని మాట వాస్తవమో కాదో గౌరవ మంత్రి గారు చెప్పాల్సిందిగా కోరుతున్నాను. గతంలో ఉన్న విధానాన్ని మనం చూసుకుంటే ఎప్పుడైనా ప్రభుత్వం పీఆర్‌సీలను ప్రకటించినప్పుడు, ఏదైతే వాళ్ల టెంపుల్స్‌కి ఉన్న ఆదాయాలు ఉన్నాయో, దాని అడ్మినిస్ట్రేటీవ్ కాస్ట్ 30 శాతం దాటకూడదనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. కాబట్టి ఆ 30 శాతానికి లోబడి ఏ దేవాలయాలకైతే అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్ ఉంటుందో, ఆ టెంపుల్స్‌లో ఆటోమేటిక్‌గా ఈ పీఆర్‌సీని అమలు చేసే విధంగా ఉత్తర్వులను ఇవ్వడం ఆనవాయితీగా ఉండేది. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో పీఆర్‌సీని అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న తర్వాత, దేవాలయాల్లో ఎక్కడైతే ఈ యొక్క అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్ తక్కువగా ఉన్నా కూడా దాదాపు 28 వేల దేవాలయాల్లో సగం దేవాలయాల్లో 30 శాతం కంటే తక్కువగానే అడ్మినిస్ట్రేటివ్ కాస్టులు ఉన్నాయి. ఆ యొక్క దేవాలయాల్లో పీఆర్‌సీలను ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. అదేవిధంగా గతంలో ఎండోమెంట్ ఉద్యోగులందరికీ సంబంధించిన 65–ఏ అనే దేవాదాయ శాఖ చట్టానికి అమెండ్‌మెంట్ తీసుకొచ్చారు. దాని ద్వారా ట్రెజరీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులందరికీ వేతనాలను చెల్లించాలని ఈ అమెండ్‌మెంటును తీసుకురావడం జరిగింది. దానిని ఎప్పటిలోగా అమలు చేయాలనుకొంటున్నారో తెలియజేయాల్సిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా ప్రమోషన్స్ కూడా చాలా కాలంగా, దేవాలయాలకు సంబంధించిన అసిస్టెంట్ కమీషనర్స్ కావచ్చు మిగతా ప్రమోషన్స్ కావచ్చు దాదాపు 2009 నుండి పెండింగ్‌లో ఉన్నాయి. గౌరవ మంత్రి గారిని నేను కోరుతున్నాను. వారు కూడా ధార్మిక భావాలు కలిగిన మంత్రులు, ఇవాళ ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో ఉద్యోగస్తులు ఎవరైతే ఉన్నారో వాళ్లకు కొత్త పీఆర్‌సీని అమలు చేసినప్పుడు, ఎండోమెంటు శాఖలో పని చేస్తున్న వేల మంది ఉద్యోగులు, ఎనిమిది దేవాలయాలు మినహా మిగతా దేవాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులెవ్వరికీ ఈ యొక్క కొత్త పీఆర్‌సీ అమలు

చేయని విషయాన్ని గౌరవ మంత్రి గారు దృష్టిలో ఉందా లేదా అనేది తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. కాబట్టి గతంలో ఇచ్చిన విధంగా ఏ టెంపుల్స్‌కి అయితే అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్ 30 శాతానికి లోబడి ఉంటుందో ఆ టెంపుల్స్‌కి గతంలో ఇచ్చిన విధంగా ఈ యొక్క కొత్త పీఆర్‌సీని అమలు చేసే విధంగా ఎప్పటిలోగా నిర్ణయం తీసుకుంటారో చెప్పాల్సిందిగా నేను గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

**ఉ.10.40**

**శ్రీ పి. మాణిక్యాలరావు (తాడేపల్లిగూడెం):** అధ్యక్షా, ఏదైతే నరేంద్రకుమార్‌గారు చెప్పారో, దేవదాయశాఖ డైరక్ట్ ఉద్యోగులందరికీ కూడా ఆటోమేటిక్‌గా ప్రభుత్వం ఇచ్చిన పి.ఆర్.సి వర్తిస్తుంది. మా దగ్గర రెండు రకాల ఉద్యోగులు ఉంటారు. గౌరవసభ్యులు చెప్పినట్లుగానే టెంపుల్ ఉద్యోగులకి 30శాతం administration cost కి మించి ఇవ్వడానికి అవకాశం లేదు. ఆ ఉన్న 11 దేవాలయాలకి సంబంధించి.., ఇచ్చేఅవకాశం ఉన్న దేవాలయాలకి పి.ఆర్.సి implement చెయ్యడం జరిగింది. మిగిలిన దేవాలయలకి కనుక ఇస్తే, ఆ దేవాలయాల భవిష్యత్తు, దేవుడికి సంబంధించిన కార్యక్రమాలన్నీ కూడా ఆగిపోయే అవకాశం ఉంటుంది కనుక ఆ దేవాలయాల ఆర్థిక పరిస్థితి ఆధారంగా తప్పనిసరిగా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తూ ఉన్నాం. గౌరవసభ్యులు చెప్పినట్టుగా ఆదాయం పెరుగుతున్న పరిస్థితుల్లో తప్పనిసరిగా ఎంప్లాయిస్ అందరికీ కూడా మంచి ఆర్థిక పరిస్థితి కల్పించాలనే ఆలోచన ఉంది. అయితే దేవాలయానికి ఇబ్బంది కలగని పర్థిసితుల్లో ఈ 30 శాతం administration cost దాటకుండా చెయ్యవలసిన పరిస్థితిలో కొంతమేరకు తప్పనిసరి చర్యలు తీసుకుంటామని మనవి చేసుకుంటూ, అలాగే 30శాతంలోపు ఉన్నచోట కూడా కోర్టు కేసుల వలన వచ్చిన ఇబ్బంది కారణంగా కూడా ఇవ్వడమైంది.

అలాగే ప్రమోషన్స్‌కి వచ్చేటప్పటికీ ఈ గ్రేడ్–1, గ్రేడ్–2, గ్రేడ్–3 కి సంబంధించిన ప్రమోషన్స్‌ని ఆల్‌రెడీ ఇవ్వడం జరిగింది. ఈ కోర్టు కేసులకి సంబంధించిన విషయాలు అడ్డం ఉన్న కారణంగా higher officers కి సంబంధించి కొన్ని పరిష్కరించడం కొంత ఇబ్బందికరమైన వాతావరణం. దానికి సంబంధించి ఆల్‌రెడీ legal side mattersని కూడా పరిశీలించి తప్పనిసరిగా ఈ ప్రమోషన్స్ ఇవ్వడం ద్వారా ఎక్కడా కూడా ఖాళీ లేకుండా అన్ని చోట్ల కూడా అధికారులు ఉండడం ద్వారా ఒక accountability ని క్రియేట్ చెయ్యాలన్న పరిస్థితులు తప్పనిసరిగా దేవదాయశాఖ ఆలోచిస్తుంది.

**MR. SPEAKER: Question No.120-B, Minister for Municipal Administration.**

**స్వల్ప వ్యవధి ప్రశ్నసెం. 159 (120— B)**

**శ్రీ పెన్మెత్స విష్ణు కుమార్ రాజు, ఎం.ఎల్.ఏ.,**

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) విశాఖపట్నం జిల్లాలోని అమాయకులైన కొంతమంది రైతులకు చెందిన అసైన్డ్ భూముల విక్రయంపై కొంతమంది ప్రైవేటు వ్యక్తులు దురుద్దేశంతో ఒప్పందాలు కుదుర్చుకుని, సదరు భూములకు చెందిన అసలు పట్టాలను తమ స్వాధీనంలోనే ఉంచుకుంటున్నారనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ;

ఆ) సదరు భూములను భూ సమీకరణ క్రింద ఉడా సేకరిస్తోందన్న విషయం వాస్తవమేనా ;

ఇ) అయితే, ఈ భూమిని తృతీయ పక్షం పేరుతో ఇవ్వడమవుతుందా ; తృతీయ పక్షానికి ఇవ్వనున్న భూ విస్తీర్ణం ఎంత ;

ఈ) సదరు రైతులు మోసపోకుండా చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ;

ఉ) విశాఖపట్నం జిల్లా, ముడపాక మండలంలోని పోలిసులు జరుపుతున్న విచారణ ఏ స్థితిలో ఉంది ?

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖమంత్రి తరపున పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ పి. నారాయణ) గారి సమాధానం**

అ) అవునండీ.

ఆ) ముడపాక గ్రామంలో రాము అనే ఒక వ్యక్తి సమావేశాలను నిర్వహించి, 2016, అక్టోబరులో కొంత సొమ్మును చెల్లిస్తూ అసైనీల నుండి బలవంతంగా ఒరిజినల్ పట్టాలను, పట్టదారు పాసు పుస్తకాలను, హక్కు దస్తావేజులను తీసుకున్నారని, అసలు దస్తావేజులను ఈ రోజు వరకు ఆయన దగ్గరే ఉంచుకున్నారని ఆరోపిస్తూ 2017, ఫిబ్రవరిలో విశాఖపట్నం జిల్లా కలెక్టరు, విశాఖపట్నం పోలీసు కమీషనరు, విశాఖపట్నం ఉడా ఛైరన్ సమక్షంలో విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, ముడపాక గ్రామంలోని ప్రభుత్వ భూములలోని అసైనీలు వినతి పత్రాలను దాఖలు చేశారు. మధ్యవర్తి ద్వారా భూ సమీకరణ పథకానికి తమ అసైన్డ్ భూములను ఇవ్వవలసి ఉంటుందని, భూ సమీకరణకు భూములను ఇవ్వడానికి ఆసక్తి లేదని వారు ఆందోళన చెందుతున్నారు.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ) భూ సమీకరణ పథకానికి సంబంధించి ముడపాక గ్రామం మరియు ఇతర గ్రామాలలో 31-01-2017 తేదీన ఉడా వైస్-ఛైర్మన్ పత్రికా విలేఖరుల సమావేశాన్ని నిర్వహించి ప్రతి సమాధానం ఇవ్వడమయింది. భూమిని కేటాయించదగిన హక్కులను కలిగివున్న వారికి మాత్రమే అంటే జిరాయితీ భూముల పట్టాదారు భూ ధృవపత్రాలను కలిగివున్నట్టి వారికి మాత్రమే భూమి కేటాయింపును అనుమతించడమవుతుందని అసైనీలకు వర్తించదని, ప్రభుత్వం 13-12-2016 తేదీగల తమ లేఖ నెం. 325/44/ హెచ్1/2016 ద్వారా స్పష్టం చేసింది. అసైన్డ్ భూముల విషయంలో స్థిరమైన అసలు అసైనీలకు మాత్రమే భూ సమీకరణ యాజమాన్య ధృవప్రతాన్ని (ఎల్‌పిఓసి) జారీ చేయడమవుతుంది.

ఇ) ఐపిసి 34, ఏపిఎల్‌జిఎలోని 4, 5 విభాగాలతో సహా 447, 427, 506 విభాగాల క్రింద నేరం నెం. 749/2016 మరియు 2015, ఎస్‌సి, ఎస్‌టి, పిఓటి చట్టంలోని ఐపిసి 3(1)ఆర్)(ఎస్) 506 విభాగం క్రింద నెం. 139/2017 లో పెందుర్తి పోలీసు స్టేషనులో క్రిమినలు కేసులను నమోదు చేయడమయింది. ఈ కేసులు దర్యాప్తులో ఉన్నాయి.

**మిస్టర్ స్పీకర్:** విష్ణుకుమార్ రాజుగారు..

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం):** అధ్యక్షా, దయచేసి ఈ క్వశ్చన్‌కి నాకు కొంత సమయం ఇవ్వాలి. ఎందుకంటే.. అట్లైతే నేను చెయ్యగలిగింది ఏమి లేదు. దయచేసి.. ఎందుకంటే గౌరవముఖ్యమంత్రిగారు కూడా ఉన్నారు. ఇది చాలా ముఖ్యమైంది...

**మిస్టర్ స్పీకర్:** కావచ్చు. మీరు చెప్పదలుచుకుంది చెప్పండి.

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు:** కొన్ని వందలమంది ప్రాణాలకు సంబంధించిన విషయం.

**మిస్టర్ స్పీకర్:** మీరు అడగదలుచుకుంది అడగండి.

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు:** అధ్యక్షా, దయచేసి మీరు ఎప్పుడు బెల్ కొట్టేస్తారోనని బి.పి.వచ్చేస్తోంది.

(సభలో సభ్యుల నవ్వులు)

**మిస్టర్ స్పీకర్:** మీరు క్లుప్తంగా మీ సబ్జెక్ట్‌ని కంప్లీట్ చేసుకోండి.

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు:** కొంచెం ఈ సెషన్‌లో నేను ఇంక ఎప్పడూ ఎక్కువ సమయం ఇవ్వమని అడగను.

**మిస్టర్ స్పీకర్:** అడగాలి. అడగకపోతే ఎట్లా? అడుగుదురు గానీ, కానీ ఎంతవరకూ పరిమితమో అంతవరకూ చేయాలి.

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు:** అధ్యక్షా, 15 డిసెంబర్, 2016లో డెక్కన్ క్రానికల్‌లో మొత్తం entire State కి తెలిసేటట్టు Rs.650 crores scam in Visakhapatnam అని చెప్పి, కొంతమంది వ్యక్తులు తీసేసుకున్న అసైన్డ్ ల్యాండ్స్ గురించి ల్యాండ్ స్కాం అని చెప్పి పబ్లిష్ చేసింది. (వార్తా పత్రికలను సభకు చూపిస్తూ), ఇదొకటే కాకుండా సాక్షి పేపర్ అప్పుడప్పుడూ నిజాలని కూడా ప్రచురిస్తుంది.

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరిచారు)

31 జనవరి,2016లో విశాఖ శివారు భూములలో దోపిడి (వార్తా పత్రికలను సభకు చూపిస్తూ)

(బెల్)

**మిస్టర్ స్పీకర్:** ఒక్కమాట పేపర్స్‌ని బేస్ చేసుకుని ఇక్కడ arguments చెయ్యడం కరెక్టు కాదు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

దయచేసి కూర్చోండి. పేపర్స్‌ని తీసుకుని చదవడం it's against the rules. మీ సమాచారాన్ని మీరు చెప్పండి. So paper reading cannot be allowed.

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు:** ఈనాడులో కూడా....

**మిస్టర్ స్పీకర్:** మీ సమాచారాన్ని చెప్పండి కానీ పేపర్స్ చదవడం కరెక్టు కాదు.

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు:** అధ్యక్షా, వాస్తవమేమిటంటే ఇది అన్ని డిపార్ట్‌మెంట్లకి సంబంధించిన వ్యవహారం. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో నీతిగా, transparent గా ఇక్కడ అమరావతి భూముల్ని ల్యాండ్‌పూలింగ్‌లో సేకరించిన విషయం అందరికీ తెలుసు. కానీ విశాఖపట్నంలో వచ్చేటప్పటికి కొంతమంది ప్రైవేటు వ్యక్తులు పొలిటికల్ అండదండలు, ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారుల అండదండలు చూసుకుని తరువాత ఇంకా ఎక్కువ మాట్లాడితే బాగోదేమో, చట్టాలని ఎవరైతే చేస్తున్నారో వాళ్ల అండదండలు కూడా చూసుకుని కోర్టుల్లో ఉన్న పెద్ద, పెద్ద ఉన్నతాధికారులని దృష్టిలో పెట్టుకుని ఈ పెద్ద స్కాం చెయ్యబడింది. ఈ స్కాం ఏమిటంటే ఎవరైతే అమాయకులైన రైతులకి ఇదివరకు ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్ భూములని కేటాయించిందో ఆ రైతుల దగ్గరికి వెళ్లి మీ భూముల్ని మేము కొనుక్కునేదానికి, తీసుకునే దానికి ప్రభుత్వం మాకు అధికారం ఇచ్చిందని చెప్పి.., మొత్తం మాకు వచ్చిన సమాచారం ప్రకారం సుమారు 1000ఎకరాలు విశాఖపట్నం జిల్లాలో అసైన్డ్ ల్యాండ్స్‌ని ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ ల్యాండ్స్‌ని land less poor గా ఉన్న రైతుల దగ్గర్నుంచి అన్యాయంగా.., అంటే వాళ్లకి ఏవిధంగా చెప్పారు. లక్ష రూపాయలు చెక్కులు ఇచ్చారు. లక్ష రూపాయలు చెక్కులు ఇచ్చి రూ.10లక్షలకు అగ్రిమెంట్ చేసుకున్నారు.

అధ్యక్షా, ఇవి పేపర్లు కాదు. ఈ స్కాం ఏమిటంటే (ఫొటోలు సభకు చూపిస్తూ)ఇది 26.11.2016కి గూగుల్ మ్యాప్. దీంట్లో రోడ్లు లేవు. తరువాత 16.12.2016కి రోడ్లు వేశారు. ప్రైవేటు వ్యక్తులు రోడ్లు వేసెయ్యడమంటే మామూలుగా చిన్న అప్రోచ్ రోడ్ కాదు. 4.కి.మీలు. ఇది చూడండి. ఏమాత్రం పర్మిషన్స్ లేకుండా పూర్తిగా రోడ్లు వేశారు. ఇదైతే మనం హైవే అనుకుంటాం. హైవే కాదు వాళ్లు సొంతంగా వేసిన రోడ్లు. ఇదైతే మొత్తం గడ్డల్ని పూడ్చేశారు. గడ్డల్ని పూడ్చేసి వాళ్ల ఇష్టం వచ్చినట్టు చేశారు. ఇదొకటే కాదు ఎవరైతే ల్యాండ్స్ ఇవ్వమన్నారో వాళ్ల భూముల్ని అన్యాయంగా ఆక్రమించి చెట్లు కొట్టేసి, నరికేసి వాళ్ల ఇష్టం వచ్చిన పనులు చేశారు. ఇవన్నీ ఉన్నాయి. అధ్యక్షా, ఇది కాకుండా ఈ రోడ్లు చూస్తే మనం రహదారులు అనుకుంటాం. ఎవరైతే చెక్కులు ఇచ్చారో ఈ చెక్కుల

తాలుకా జిరాక్స్ (ఫొటోలు అన్నీ సభకు చూపించడం జరిగింది) చెక్కు ఎప్పుడిచ్చారు. 24.09.2016లో అంటే ల్యాండ్ పూలింగ్ జి.ఓ రాకముందే వాళ్లు వాళ్ల దగ్గర acquire చేశారు. అంటే రెండు నెలల ముందే ఎవరైతే ఈ ప్రభుత్వాన్ని మోసం చెయ్యడంలో సిద్ధహస్తులై ఉన్నారో వాళ్లు ఈ ల్యాండ్ అక్విజిషన్ చేసి, ఈ land less poor దగ్గర్నుంచి 1000ఎకరాలు మాత్రం తీసుకున్నారు.

అధ్యక్షా, ప్రభుత్వం జి.ఓ.నెం.290 ఇచ్చింది. 14.11.2016 తరువాత జి.ఓ.నెం.304 ఇచ్చింది. 304లో ఈ భూములన్నీ కూడా ల్యాండ్ పూలింగ్‌లో తీసుకునేదానికి జి.ఓ. నెం.తో సహా, సర్వే నెం.తో సహా ఇచ్చింది. ఇది విశాఖపట్నం దగ్గర్లో సౌభాగ్యరాయపురం, పెందుర్తి, దబ్బండ, ఒమ్మాది, నేరెళ్లవలస, గండిగుండం. నేరెళ్లవలస, గండిగుండంలో అయితే 183ఎకరాలు. ఇదే ముందు చెప్పినదాంట్లో 359ఎకరాలు. ఈ నేరెళ్లవలస, గండిగుండంలో ఈ 183ఎకరాలు only assigned lands. Land less poor కి ఇచ్చినవాళ్లవే తప్ప, బయట వాళ్ల ఎవరివి లేవు. వీళ్లందరూ కూడా ఏమి చేశారంటే సుమారు 1000ఎకరాలు. ఇది ఎందుకంటే దీని తరువాత నేను ఎంక్వైరీ డిమాండ్ చేస్తున్నాను. ముడసాక, గోవిందపురం, బొడ్డువారిపాలెం, రామవరం ఊర్లు, ఊర్లు కబ్జా చేసేశారు. ఎంత white collar offence అంటే ప్రభుత్వం పేరు చెప్పి ఎవరైతే అక్కడ విలేజ్ సర్పంచ్‌కి రూ.2లక్షలు బ్రోకరేజ్ ఛార్జెస్‌కి ఇచ్చి, అమాయకమైన రైతులతోటి మేము రూ.10లక్షలు ఇస్తామని చెప్పి రూ.10లక్షలకి, లక్ష రూపాయలు అడ్వాన్స్ ఇచ్చి బ్యాలెన్స్ రూ.9లక్షలు తరువాత ఇస్తామని చెప్పారు. చూడటానికి అంతా voluntary గా ఇచ్చినట్లు అనిపిస్తుంది. వీళ్లు లక్ష రూపాయలు ఇచ్చిన తరువాత ఒరిజినల్ పట్టాలు, తరువాత వాళ్ల దగ్గరున్న పేపర్స్, ప్రామిసరీ నోట్లు సంతకాలు పెట్టించి, మేము ల్యాండ్ పూలింగ్‌కి ఇస్తున్నామని చెప్పి ఒక లెటర్ తీసుకుని ఈ లెటర్స్ అన్నీ కనెక్ట్ చేసి VUDA వారికి ఇచ్చారు. VUDA తరువాత ల్యాండ్ పూలింగ్ చేసి 1210గజాలు వీళ్లకి ఇవ్వడానికి. ఎవరికీ ఎవరైతే లక్ష రూపాయలు అడ్వాన్స్ ఇచ్చి కొన్నాడో వారికి 12010 గజాలు ఇవ్వాలి.

10.50am

అధ్యక్షా, దయచేసి నాకు ఇంకా మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి. కొన్ని వేలమంది రైతులు చూస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్నారు కాబట్టి నాకు చెప్పకునే అవకాశమివ్వండి. ఇప్పుడు ఈ1210గజాలు.. అక్కడ లేఅవుట్ వేసిన తరువాత ఎకరానికి 30లక్షలు, 40లక్షల రూపాయలు ల్యాండ్‌ను డెవలప్ చేసిన తరువాత వాళ్లకు వచ్చేది గజానికి 20వేల రూపాయలు. ఎందుకంటే, మధురవాడ, భీమిలి ఇవన్నీ కూడా ఒక ఎకరానికి రెండు కోట్ల 40లక్షలు వస్తుంది. వీళ్లకు ఖర్చయేది 10 లక్షలో, 12లక్షలో. కానీ, ఇక్కడ జరిగిందేమంటే రైతులను మోసం చేశారు. ఎవరైతే రైతులు ముదపాక ఏరియాలో ఇవ్వలేదో ... వాళ్ల ఏరియాలో మొత్తం కొట్టేసి దౌర్జన్యంగా రోడ్లు వేశారు. వాళ్లు ఎక్కడికి వెళ్లాలో తెలియక నా దగ్గరకు వస్తే, నేను సిపి యోగానంద్ గారికి చెప్పాను. వీళ్లకు అన్యాయం జరుగుతోందని చూడమని చెప్పాను. వెంటనే యాక్షన్ తీసుకున్నారు. ఇప్పుడు రైతుల ద్వారా అక్కడ వెయ్యి ఎకరాలు కొన్నారు, కాబట్టి బ్రోకర్లందరూ ఒక మీటింగ్ పెట్టి, 'ఈ విష్ణుకుమార్ రాజు ల్యాండ్స్ అడిగాడు, వాడు.., మేము

ఇవ్వలేదు కాబట్టి మా మీద రివర్స్.. ఇటువంటి గొడవ చేస్తున్నారని' చెప్తున్నారు. ఐనా, I am not bothered. ఇది ప్రభుత్వానికి ఒక మచ్చ తెచ్చే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు. ఎవరంటే, హైదరాబాదులో జలవిహార్ అని ఉంది. వాళ్ళు ఏవేవో మాటలు మాట్లాడుతున్నారు. చెప్పేదానికి కూడా అవకాశం లేని మాటలు ప్రభుత్వంలో ఉన్న నేతల మీద అంటే వాళ్ల సహాయంతో చేస్తున్నాం, రకారకాలుగా అవన్నీ కూడా ప్రస్తావించడానికి ఇది సందర్భం కాదు. ఇంత దారుణం జరుగుతున్నప్పుడు వెంటనే నేను నవంబర్ 13న రావడం జరిగింది. గౌరవ ప్రిన్సిపల్ సెక్రటరి గారి ఆఫీసుకు వెళ్లడం జరిగింది. అత్యద్భుతమైన పని చేశారు. జీవోలో ఏవైతే లొసుగులు ఉన్నాయో వాటికి క్లారిఫికేషన్ ఇచ్చారు. 1210 గజాలు కూడా డైరెక్టుగా రైతుకే చెందుతాయని చెప్పి ఒక మంచి జీవో ఇచ్చారు. ఇప్పుడు ఏమిటంటే, ఇప్పుడు వాళ్లు టోటల్‌గా ఒక వెయ్యి ఎకరాలు back dated తో అంతకుముందు జీవో రాకముందే అమాయకులైన రైతుల దగ్గర కొని, వాళ్ల దగ్గర నుంచి.., ఇప్పుడు రైతులు వెనక్కి ఇద్దామంటే రైతులు భయమేంటంటే మేము అమ్మినాము, అమ్మకూడదు. ఐనా సరే మాకు తెలియకుండా మేము చేశాం కాబట్టి, మీరు కనుక బయటకు చెబితే మీ ల్యాండ్స్ పోతాయని చెప్పి బెదిరిస్తున్నారు. ఎవరైతే ల్యాండ్స్ ఇవ్వలేదో వాళ్ల మీద ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులు పెట్టారు. ఆ కేసు పెట్టింది ఎవరిమీద అధ్యక్షా, ల్యాండ్స్ ఇవ్వని వాళ్ల మీద. ఇది ఎక్కడ అన్యాయం. ఒక్క నిమిషం అధ్యక్షా, దయచేసి వినండి. ఇది వాల్టా చట్టాన్ని ఉల్లంఘించారు. రోడ్లు వేసినందుకు మైన్స్ డిపార్ట్‌మెంట్‌ను ఉల్లంఘించారు. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ చట్టంలోకి వస్తుంది. ఫారెస్టు డిపార్ట్‌మెంట్ చట్టంలోకి వస్తుంది. కట్టలను పూడ్చివేశారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చట్టంలోకి వస్తుంది. తరువాత అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో కూడా చూడవలసిన అవసరం ఉంది. అందుకని, తమరి ద్వారా కోరేదేమంటే, ఇది ప్రభుత్వానికి తెలియకుండా చేసిన ప్రక్రియ. వెనకాల ఇంటి దొంగల సహాయం తీసుకొని చేశారు కాబట్టి మీ ద్వారా కోరేది కనీసం హౌస్ కమిటీ వేయవలసిందిగా నేను కోరుతున్నాను.

**శ్రీ పి. నారాయణ (పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి) :** అధ్యక్షా, విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లు. జీవో నెం 304లో...

(ఆసందర్భంలో శ్రీ పీడిక రాజన్నదొర మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

**శ్రీ పీడిక రాజన్నదొర (సాలూరు):** అధ్యక్షా, ధన్యవాదాలు. గౌరవ శాసనసభ్యులు గారు చెప్పినట్లు చాలా చోట్ల కూడా అసైన్డ్ భూములు అన్యాక్రాంతం జరుగుతున్నాయి. సాలూరు నియోజవర్గంలో ఒక్క సాలూరు మండలంలోని వెయ్యి ఎకరాలు ఈవిధంగా అసైన్డ్ భూములు తీసుకున్నారని తహసిల్దారు విజయ్‌కుమారుగారు అందరికి నోటీసులు ఇచ్చారు. ఇంకా అవి పెండింగ్‌లో ఉన్నాయి. గత నెలలో మెంటాడ మండలంలోని గిరిజన భూములు.. అసైన్డ్ భూములు అన్ని కూడా, వారికి తెలియకుండానే విజయనగరం, గజపతినగరం సబ్ రిజిష్టర్ ఆఫీసులో రిజిస్టర్ చేయడం జరిగింది. ఇంకొకటి ఈ అసైన్డ్ భూమి కోసం కేటాయించిన రాళ్లగుట్ట భూమి అని..

**MR.SPEAKER:** Don't make it generalize. It is Visakhapatnam.

(ఆ సందర్భంలో వైజాగ్‌కు సంబంధించినది అని విష్ణుకుమార్ రాజు గారు అన్నారు)

**శ్రీ పీడిక రాజన్నదొరః** అధ్యక్షా, specific సర్వే నెం.141లోని 155 ఎకరాల భూమి ఉంది. దాంట్లోనుంచి కొంతమంది వ్యక్తులు ఆ భూమిని ఆక్రమించారు. అది మీ భూమి అనుకొని ప్రభుత్వానికి ఇచ్చేశారు. అది వారి భూమి కాదు ప్రభుత్వం భూమి. అసైన్డ్ ల్యాండ్ కోసం ఇవ్వాలి దళితులకు, గిరిజనులకు, పేదలకు ఇవ్వాలని జిల్లా కలెక్టరు గారు కూడా ఎంఎం నాయుడు గారికి కూడా 2015 ఫిబ్రవరినెలలో ప్రభుత్వానికి ఇవ్వాలని రాశారు. దాని ద్వారా ఇవి హరిజనులకు, గిరిజనులకు, పేదలకు ఇవ్వాలని రాశారు. ఎవరైతే తీసుకొని రియల్‌ఎస్టేట్‌కు భూములు అమ్మేశారో వాటిని రద్దు చేసి పేదలకు ఇవ్వాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్ః** రైట్.. నారాయణ గారూ.

**శ్రీ పి. నారాయణ (పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి) ః** అధ్యక్షా, జీవో నెం 304లో చాలా క్లియర్‌గా విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లు 183.34ఎకరాలు అది proposals to be taken up in the second sale.. చాలా క్లియర్‌గా ఇచ్చారు, ఇంతవరకు దానిని టేకప్ చేయలేదు. ఇప్పుడు టేకప్ చేసింది. Proposals to be taken up in the first sale అని 359.81 ఎకరాలు మాత్రమే టేకప్ చేశారు. అదేవిధంగా ఈ అక్టోబర్ 2016లో రాము అనే వ్యక్తి కొంతమంది దగ్గర ల్యాండ్స్ తీసుకొని కొంత సొమ్ము చెల్లించారనే కంప్లైట్ అటు కలెక్టర్ గారికి, పోలీసు కమిషనర్‌గారికి, VUDA చైర్మన్ గారికి 2017 వ సంవత్సరం ఫిబ్రవరిలో కంప్లైట్ చేయడం జరిగింది. దానిమీద ఇందాకే చెప్పాను. ఐపిసి 34 APLGA 4-5 విభాగాల్లో సహా 447,427,506 విభాగాల నేరం కింద 749/216 కింద కేసు నమోదు చేశారు. అది దర్యాప్తులో ఉంది. ఖచ్చితంగా ఎవరైతే తప్పు చేశారో వాళ్ల మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

**MR.SPEAKER:** Now, we will move the Demands.

**SRI PALLE RAGHUNATH REDDY:**(MINISTER FOR COMMUNICATIONS, NON-RESIDENT INDIAN EMPOWERMENT & COMMUNICATION) On behalf of Minister for Labour & Employment: Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 432,06,42,000/- under Demand No. XX(20) – Labour and Employment".

**SRI PYDIKONDALA MANIKYAL RAO) ; (MINISTER FOR ENDOWMENTS):** Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 147,54,69,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments".

**SRI BOJJALA GOPALAKRISHNA REDDY (MINISTER FOR ENVIRONMENT & FORESTS, SCIENCE & TEHNOLOGY) :** Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 383,68,59,000/- under Demand No. XXIX (29) – Forest, Science, Technology and Environment: Sir, with your permission I beg to move:

**SRI PALLE RAGHUNATH REDDY:(MINISTER FOR COMMUNICATIONS, NON-RESIDENT INDIAN EMPOWERMENT & COMMUNICATION)** On behalf of Chief Minister: Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2085,96,11,000/- under Demand No. XXXVI (36) – Industries and Commerce".

"That the Government be granted a sum not exceeding Rs. 370,45,59,000/- under Demand No. XXXVII (37) – Tourism, Art and Culture".

**SRI PALLE RAGHUNATH REDDY:(MINISTER FOR COMMUNICATIONS, NON-RESIDENT INDIAN EMPOWERMENT & COMMUNICATION):** Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 364,47,77,000/- under Demand No. XXIX (39) – Information Technology and Communications".

ఉ.11.00

**SRI PALLE RAGHUNATH REDDY:(MINISTER FOR COMMUNICATIONS, NON-RESIDENT INDIAN EMPOWERMENT & COMMUNICATION)** On behalf of the Chief Minister: Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1,56,57,000/- under Demand No.XL (40) – Public Enterprises."

**SRI PALLE RAGHUNATH REDDY: (MINISTER FOR COMMUNICATIONS, NON-RESIDENT INDIAN EMPOWERMENT & COMMUNICATION)** On behalf of Finance and Legislative Affairs Minister: Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 129,70,31,000/- under Demand No. I (1) – State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs,23585,19,55,000/- under Demand No.IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statics."

**SRI PALLE RAGHUNATH REDDY: (MINISTER FOR COMMUNICATIONS, NON-RESIDENT INDIAN EMPOWERMENT & COMMUNICATION)** On behalf of Chief Minister: Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.12,24,26,000/- under Demand No.II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.828,44,95,000/- under Demand No.III (3) – Administration of Justice".

"That the Government be granted a sum not exceeding Rs.415,40,33,000/- under Demand No.IV (4) – Administration of Justice.

**SRI PALLE RAGHUNATH REDDY: (MINISTER FOR COMMUNICATIONS, NON-RESIDENT INDIAN EMPOWERMENT & COMMUNICATION)** On behalf of Finance & Planning Commercial Taxes, Legislative Affairs: Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.151,48,92,000/- under Demand No.XIX (19) – Information and Public Relations."

**MR.SPEAKER:** Demands are moved and cut motions number 143 to 166 are deemed to have been moved.

ఇపుడు రూల్ నం.344 కింద కరవు మీద డిస్కషన్‌కు ఇచ్చారు. దానిని డిమాండ్స్‌తో కలిపి చర్చిద్దాం. Now, we will go to Zero Hour. లక్ష్మీదేవి గారూ.

## ZERO HOUR

**శ్రీ గుండా లక్ష్మీదేవి (శ్రీకాకుళం):** అధ్యక్షా, కొత్త శాసనసభ భవనంలో తొలిసారిగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు, నమస్కారాలు. నా నియోజకవర్గంలోని సతివాడ గ్రామంలో పాములవారు ఉన్నారు. వారికి గతంలో కుల ధ్రువీకరణపత్రాలు ఇచ్చేవారు. కానీ ప్రస్తుతం వారికి కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలేదు. దానివలన వారి పిల్లలు చదువుకోవడానికి, చదువుకున్నవారు ఉద్యోగాలు పొందడం చాలా కష్టంగా ఉంది కాబట్టి దాని మీద తగిన చర్య తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట):** అధ్యక్షా, గౌరవసభ్యులు సభ దృష్టికి తెచ్చిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధించిన మంత్రిగారికి తెలియజేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి (పీలేరు):** అధ్యక్షా, గత మూడు సంవత్సరాల నుంచి ఒక తంతు ఈ సభలో చూస్తున్నాను. అదేమంటే జీరో అవర్‌లో గౌరవసభ్యులు వారి వారి నియోజకవర్గ సమస్యల గురించి ప్రస్తావించడం, మంత్రులు తూతూ మంత్రంగా నోట్ చేసుకోవడం జరుగుతున్నదని చెబుతున్నారు. గత మూడు సంవత్సరాలుగా సభలో ప్రస్తావించిన విషయాలకు ప్రభుత్వం నుంచి సమాధానాలు వచ్చిన సందర్భం లేదు. దానిమీద దయచేసి స్పీకర్‌గా తమరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను. రెండోది, చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గ కేంద్రంలోని పీలేరు, కలికిరి, వాల్మీకిపురం ప్రభుత్వ ఆసుపత్రులను 100 పడకల ఆసుపత్రిగా పెంచుతూ 2013వ

సంవత్సరంలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 100 పడకలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసి ఇప్పటికి మూడు సంవత్సరాలు దాటినప్పటికీ ప్రభుత్వం ఆ ఉత్తర్వులను ఇంతవరకు అమలుచేయలేదు. ఎందుకంటే పీలేరు నియోజకవర్గంనుంచి వైఎస్సార్‌సీపీ శాసనసభ్యుడు ఉన్నాడు కాబట్టి వాటిని అమలుచేయడంలేదు. పీలేరు, వాల్మీకిపురం, కలికిరి ఆసుపత్రులను 100 పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్వర్వులు వెలువడినా కూడా వాటిని ఇంతవరకు అమలుచేయలేదు. పీలేరు నియోజకవర్గ కేంద్రంలో, చుట్టుపక్కల రోడ్డు ప్రమాదాలు జరిగితే పీలేరు ఆసుపత్రిలో ట్రామా సౌకర్యం లేదు, ఎమర్జెన్సీ వార్డు లేదు, ఐసియు అంతకంటె లేదు. రోడ్డు ప్రమాదాలు జరిగితే బాధితులను 60 కి.మీ.దూరంలోని తిరుపతికి తీసుకెళ్లాలి. పీలేరు నియోజకవర్గంలోని ఆసుపత్రిని అత్యవసరంగా 100 పడకలకు పెంచాల్సిన అవసరముంది. ఈ అంశాన్ని నేను హైదరాబాద్‌లో జరిగిన సమావేశాలలో కూడా ప్రస్తావించాను. 2013లో జీవో జారీ చేసినప్పటికీ వాటిని అమలుచేయమని గతంలో కోరినా కూడా ఇంతవరకు అమలుచేయకపోవడానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. వైఎస్సార్‌సీపీ శాసనసభ్యుడిగా నేను ఆ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నాను కాబట్టి గత ప్రభుత్వం జారీచేసిన జీవోను అమలుచేయకపోవడం, తొక్కిపెట్టడం చాలా దుర్మార్గం, చాలా అన్యాయం కాబట్టి మీద్వారా మరోసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పీలేరు, కలికిరి, వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రులను వంద పడకల ఆసుపత్రిగా పెంచుతూ జారీచేసిన జీవోలను వెంటనే అమలుచేయాలని మీద్వారా మరోసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానం వహించారు)

**శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి):** అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ చింతల రామచంద్రారెడ్డిగారు జీరో అవర్‌లో ప్రస్తావించిన విషయాలను మంత్రులు నోట్ చేసుకోవడంలేదు, చర్యలు తీసుకోవడంలేదని చెప్పడం సరైనది కాదు. ప్రతి ఒక్క విషయాన్ని రికార్డు చేసుకుంటున్నాం. విషయాన్ని సంబంధిత మంత్రులకు తెలియజేస్తున్నాం.

("ఈ సమస్యను ప్రస్తావించి మూడు సంవత్సరాలైనా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు, సమాధానం లేదు" అని శ్రీ చింతల రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు)

(అంతరాయం)

తప్పకుండా చర్యలు తీసుకుంటాం. అందులో సమస్య ఏమీ లేదు. గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాం. సంబంధిత శాఖ మంత్రికి తెలియజేస్తాం.

**డా.బెందాళం అశోక్ (ఇచ్ఛాపురం):** అధ్యక్షా, నూతన శాసనసభ భవనంలో మొట్టమొదటిసారి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ ప్రస్తుత అంశం గురించి అనగా మత్స్యకారులకు సబ్సిడీ డీజిల్ అందించడం గురించి ప్రస్తావించావాల్సిన అవసరం ఉంది. 9వ పంచవర్ష ప్రణాళికా కాలంలో రిజిస్టరైన

బోట్లకు మాత్రమే డీజిల్‌కు సబ్సిడీ ఇస్తూ, 10వ పంచవర్ష ప్రణాళికలో, ఆ తరవాత కొన్న బోట్లకు సబ్సిడీ డీజిల్ ఇవ్వకపోవడం చాలా విచారకరం. మత్స్యకారులను ముఖ్యంగా ఆధునికతవైపు మళ్లించాల్సిన పరిస్థితులలో సంప్రదాయ బోట్లలో చేపల వేటకు వెళుతున్నవారికి కూడా సబ్సిడీ డీజిల్ అందించాల్సిన అవసరముంది. 10వ పంచవర్ష ప్రణాళికా కాలంలో రిజిస్టరైన బోట్లను కూడా పరిగణనలోకి తీసుకొని డీజిల్ సబ్సిడీ ఇవ్వడంద్వారా మత్స్యకారులు వలసలు వెళ్లకుండా నివారించవచ్చు. వారిని మత్స్యకార గ్రామాలలోనే ఉంచాలనుకుంటే వారికి కూడా సబ్సిడీ డీజిల్ అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రస్తుతమున్న బోట్లను కూడా పరిగణనలోకి తీసుకొని డీజిల్ సబ్సిడీ అందించినచో మత్స్యకారులకు మేలుచేసే విధంగా ఉంటుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు:** అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు చర్యలు తీసుకుని గౌరవసభ్యులకు తెలియజేస్తాం.

**శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు గ్రామీణం):** అధ్యక్షా, ధన్యవాదాలు. నేను ప్రస్తావిస్తున్న అంశాలు ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన సమస్యలు. ప్రభుత్వోద్యోగులకు, రిటైరైన ప్రభుత్వోద్యోగులకు కరవు భత్యం వెంటనే చెల్లించాలి. పీఆర్సీ బకాయిలు కూడా వెంటనే ఇవ్వాలి. మెడికల్ రీయింబర్స్‌మెంటు కింద వైద్యం చేయించుకుంటున్నావారికి ఆ వైద్యానికి అయ్యే ఖర్చులో సగం మొత్తం మాత్రమే వస్తున్నది. అలా కాకుండా వైద్యానికి అయిన ఖర్చు మొత్తం పూర్తిగా వచ్చేలా చూడాలి. రూ.50వేల లోపు మెడికల్ రీయింబర్స్‌మెంట్ కింద పెట్టినపుడు వాటిని గతంలో జిల్లా ఆసుపత్రికి పంపే విధానం ఉండేది. కానీ ఇపుడు దానిని రాష్ట్ర స్థాయికి తీసుకొచ్చారు. దీనివలన రీయింబర్స్‌మెంట్‌లో చాలా ఆలస్యం జరుగుతున్నది. అలా కాకుండా రూ.50వేల లోపు బిల్లులను గతంలో ఉన్నట్లుగానే జిల్లా ఆసుపత్రులకు అధికారమిచ్చినట్లయితే తొందరగా రీయింబర్స్ కావడానికి అవకాశముంటుంది. పండుగ అడ్వాన్స్ విషయంలో పదో వేతన సవరణ సంఘం సిఫార్సులను ఆమోదిస్తూ జీవోలు విడుదల చేయాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హోంగార్డుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. 'అందుగలడు, ఇందు గలడు, ఎందెందైనా గలడు' అన్నట్లుగా హోంగార్డులను మనం వాడుకుంటున్నాం. కానీ 1948 హోంగార్డుల చట్టంలో స్వచ్ఛంద సేవా సంస్థ అన్నదానికి సవరణ చేసి హోంగార్డులకు మేలు చేయాలని కోరుతున్నాను.

**11.10 am**

1948 హోంగార్డు చట్టంలో సవరణ చేయాలి. స్వచ్ఛంద సేవా సంస్థ అన్న సవరణ హోంగార్డు చట్టంలో చేసి 2016లో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ హోంగార్డులను పర్మినెంట్ చేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కోరు తున్నాను. పక్కన ఉండే తెలంగాణ రాష్ట్రంలో హోంగార్డుల కోసం ఏవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందో అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా హోంగార్డుల కోసం ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ప్రభుత్వానికి ఒక సూచన. ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్ల స్థలాలకు సంబంధించి... ఉద్యోగస్తులు వాళ్ల రిటైర్ మెంటు సమయంలో ఒక పూలమాల వేసి ఒక శాలువా ఏవిధంగా వేస్తామో అదే విధంగా ప్రభుత్వం ఒక ఇంటి స్థలం

వారికి అందించినట్లైతే వారి కళ్లల్లో చక్కగా వెలుగులు ఉంటాయి. ఎవరైతే ఉద్యోగస్తులు రిటైర్ అవుతారో, ఆ ఉద్యోగస్తులకి రిటైర్‌మెంటు నాటికి ఇళ్ల స్థలం ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉద్యోగులు ఉద్యోగం చేస్తూ వారికి జబ్బులు వచ్చినప్పుడు వారికి ఉద్యోగం ఇవ్వాలంటే మీరు సూచించిన 5 రకాల జబ్బుల మీద ఉద్యోగ సంఘాల నాయకుల్లో, ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. ముఖ్యంగా పెరాలసిస్ వస్తే కూడా అది కారుణ్య నియామకాల్లో రాలేదనుకుంటే అది సమంజసం కాదు. కాబట్టి కారుణ్య నియామకాల విషయంలో ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరిపి 5 రకాల జబ్బులే కాకుండా ఇంకా ఏయే జబ్బులను అందులో చేర్చాలనే విషయాన్ని ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడాలి. ఎందుకంటే ఏ ప్రభుత్వ పథకాలు గానీ, ప్రభుత్వ కార్యక్రమాలు గానీ ప్రభుత్వంలోకి పోవాలంటే ఉద్యోగులు మనశ్శాంతిగా, సంతోషంగా ఉండాలి. కాబట్టి వైఎస్ఆర్ కాంగ్రెస్ పక్షాన, జగన్మోహన్ రెడ్డి గారి పక్షాన జీర్ అవర్‌లో ఉద్యోగస్తుల కోసం, హోంగార్డుల కోసం ఒక శాసనసభ్యుడిగా చేసే సూచనలను పరిగణనలోకి తీసుకుని, నోట్ చేసుకుని మంత్రులకందించి ఆదేశాలు వచ్చే విధంగా పూర్తి స్థాయిలో మంత్రులు బాధ్యత తీసుకోవాలని ఆ రకంగా నోట్ చేసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డి :** సార్, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖా మంత్రికి తెలియచెప్పి తగిన చర్యలు తీసుకుంటాను.

**శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ (తణుకు):** ధన్యవాదాలు అధ్యక్ష. తణుకు పట్టణంలో గవర్నమెంటు కాలేజీ దేవాలయానికి చెందిన 13 ఎకరాల భూమిలో ఉంది. 1968 లో 30 సంవత్సరాల లీజు పీరియడ్‌తో ఆ భూమిలో ప్రభుత్వ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగింది. 1996లో ఆ కళాశాలను డిగ్రీ, జూనియర్ కాలేజీలుగా విభజించడం జరిగింది. 1998 లో లీజు అగ్రిమెంటు ముగిసినప్పటి నుంచి కూడా దేవాదాయ శాఖ నుంచి కాలేజీకి నోటీసులు రావడం జరుగుతోంది. 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆరోజున్న ఎండోమెంటు బోర్డు వారు, ఎండోమెంటు ట్రిబ్యునల్‌కు వెళ్లి కాలేజీని వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం జరిగింది. అప్పటి నుంచి కాలేజీకి సంబంధించి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేని పక్షంలో ఈరోజు RUSA నుంచి రూ.2 కోట్లు విడుదలైంది. అయినప్పటికీ కోర్టులో ఉండటం వలన 1998 నుంచి లీజు పీరియడ్ పొడిగించక పోవడం వలన కాలేజీలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోలేకుండా, ప్రతీ సంవత్సరం నోటీసులు అందుకుంటూ అక్కడ విద్యార్థులందరూ భయభ్రాంతులయ్యే విధంగా అసలు కాలేజీ ఉంటుందా, ఉండదా అనే విధంగా ఈరోజు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. దీనిని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దీని మీద ముఖ్యమంత్రి గారు కూడా సానుకూలంగా స్పందించారు. అధికారులు కూడా దీనిమీద త్వరితగతిన చర్యలు తీసుకోవాలి. వేల మంది విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్య, పేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ కాలేజీలో చదువుకుంటున్నారు కాబట్టి వారికి కలిగిన ఇబ్బందిని తొలగించాలి. ముఖ్యమంత్రి గారు వరమిచ్చినప్పటికీ కూడా అధికారుల అలసత్వం వలన ఈ సమస్య పరిష్కారం కావడం లేదు. కాబట్టి తణుకు నియోజక వర్గ ప్రజల తరపున దేవాదాయ శాఖ, విద్యాశాఖలను వేడుకునేది ఈ సమస్యకు పరిష్కారం చూపి కాలేజీ లీజు పొడిగించడం గానీ, గవర్నమెంటు డిపార్ట్‌మెంటు ఎక్స్‌ఛేంజీ ద్వారా ల్యాండుని పూర్తి స్థాయిలో కాలేజీకి alienation చేయడం ద్వారా గానీ ఈ సమస్యను పరిష్కరించాలని మీద్వారా విన్నవించుకుంటూ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డి :** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రాధాకృష్ణ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకు న్నాను. సంబంధిత శాఖా మంత్రి గారికి తెలియచెప్పి తగిన చర్యలు తీసుకుంటాను.

**శ్రీ వై.సాయి ప్రసాద్ రెడ్డి (ఆదోని):** సార్, ఆదోనిలో 2011లో వినాయకచవితి ఊరేగింపులో చిన్న గలాటాలు జరిగాయి. అది పెద్దయెత్తున మత ఘర్షణలకు దారితీసింది. ఆ ఘర్షణల్లో దాదాపుగా వెయ్యి మంది ముస్లిం, హిందువుల మీద కేసులు పెట్టడం జరిగింది. అప్పుడున్న అధికారులంతా ఇష్టానుసారంగా కేసులు పెట్టడం జరిగింది. ఇప్పటికి 6 సంవత్సరాలైంది. ఇప్పుడు ఎలాంటి గలాటాలు లేవు. హిందూ, ముస్లిమ్‌లంతా సోదరభా వంతో మెలుగుతున్నారు. వాళ్లమీద ఉన్న కేసులన్నీ ఎత్తివేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డి :** గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖా మంత్రికి చెప్పి తగు చర్యలు తీసుకుంటాము.

**శ్రీ శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట):** అధ్యక్షా, ఈనామ్ ల్యాండ్స్ యొక్క రిజిస్ట్రేషన్ ఆపేయాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. చాలా మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈనామ్ ల్యాండ్స్ అనేవి కొంత మంది దాతలు, కొన్ని రకాల సేవల కోసం పల్లకి మోయడానికి గానీ అర్చకులకు గానీ, మంగలులకు గానీ కొంత భూమి ఇచ్చారు. ఆ ల్యాండుని చాలా మంది అమ్ముకున్నారు. ఆ భూములను అమ్ముకునేటప్పుడు దేవదాయ శాఖ గానీ, రిజిస్ట్రేషన్ శాఖ గానీ ఎవరూ అభ్యంతర పెట్టలేదు. ఎంతో మంది చేతులు మారి, అప్పులు చేసి ఇళ్లు కట్టుకున్న వాళ్లు చాలా మంది ఉన్నారు. నేను దయచేసి మీద్వారా ప్రభుత్వానికి చెప్పేదేమంటే ఈనామ్ ల్యాండ్స్ వేరు, ఎండో మెంట్ ల్యాండ్స్ వేరు. ఎండోమెంటు ల్యాండ్స్‌ని కాపాడాలి. ఈనాం ల్యాండ్స్ వాళ్ల సేవకోసం ఇచ్చారు కాబట్టి ప్రభుత్వం ఒకసారి అధికారులతో, న్యాయ నిపుణులతో మాట్లాడి ఈనాం ల్యాండ్స్ కొన్నవాళ్లకి తగు న్యాయం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డి:** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖమంత్రికి తెలియచేసి తగు చర్యలు తీసుకుంటాను.

**శ్రీ గుమ్మనూరు జయరాం (ఆలేరు):** అధ్యక్షా, దాదాపు 50, 60 సంవత్సరాల నుంచి వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని భారీయెత్తున ధర్నాలు చేపట్టడం జరుగుతున్నది. రాష్ట్రంలో 13 జిల్లాలకు గాను 5 జిల్లాల్లో వాల్మీకులు ఎస్టీలుగా ఉన్నారు. 8 జిల్లాలో బి.సి.లుగా ఉన్నారు. అదే విధంగా పక్క రాష్ట్రమైన కర్ణాటకకు మా నియో జక వర్గం 40 కి.మీ.ల దూరంలో ఉంది. కర్ణాటకలో ఎస్టీలుగా ఉన్నారు. నా దురదృష్టమేమంటే నా కొడుకు అక్కడ ఎస్టీగా ఉన్నాడు. నేను ఈ రాష్ట్రంలో బి.సి.గా ఉన్నాను. ఒక సంవత్సరం క్రితం గవర్నర్ ప్రసంగంలో వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని చెప్పారు. కానీ సంవత్సరమైనా ఎక్కడి గొంగళి అక్కడే ఉంది. అంతే కాకుండా బి.సి.ల్లో 139 కులాలున్నాయి. బి.సి.లకు సంవత్సరానికి రూ.10,000 కోట్లు కేటాయిస్తామని చెప్పడం జరిగింది. కానీ 3 సంవత్సరాల్లో రూ.15,000 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఇంకా బి.సి.లకు రూ.35,000 కోట్లు అప్పుగా ఉంది.

కాబట్టి రాష్ట్ర జనాభాలో 50 శాతం కంటే ఎక్కువగా బి.సి. జనాభా ఉంది కాబట్టి రూ.35,000 కోట్లు ఇచ్చి బిసిలకు న్యాయం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

మరొక విషయం, ప్రతీ ఒక్కరికి కులవృత్తి ఉంది గానీ, వాల్మీకులకు కులవృత్తి లేదు. కాపులకు రూ.1000 కోట్లు కేటాయించిన విధంగా రాయలసీమలో 4 జిల్లాల్లో బిసిలు భారీయెత్తున ఉన్నారు కాబట్టి రూ.1000 కోట్లు కేటాయించాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం):** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు తీసుకుంటాను.

***11.20 am***

**శ్రీ నక్కా ఆనంద బాబు (వేమూరు):** అధ్యక్షా, కృష్ణా వెస్టర్న్‌డెల్టా ఆధునికీకరణ గురించి అడుగుతున్నాను. వెస్టర్న్ డెల్టా అధునికీరణ పనులు మొదలు పెట్టి ఏడు సంవత్సరాలు దాటింది. ఈరోజు గోదావరి జలాలను కృష్ణా నదిలో విలీనం చేసి పట్టిసీమ ద్వారా కృష్ణనదికి నీళ్లు అందించడం ద్వారా రైతాంగానికి ముఖ్యమంత్రిగారు ఎంతో మేలు చేస్తున్నారు. మోడ్రనైజేషన్ పనులను సత్వరమే పూర్తి చేసినట్లయితే మరింత ఉపయోగపడటానికి అవకాశం ఉంటుంది. నాకు తెలిసి డ్రైనేజీ వర్కులకు సంబంధించి 90 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. అదేవిధంగా ఇరిగేషన్‌కి సంబంధించిన మోడ్రనైజేషన్ పనుల నిమిత్తం రూ.835 కోట్లను కేటాయిస్తే ఇప్పటికి కేవలం రూ.365 కోట్లకు సంబంధించిన పనులు మాత్రమే జరిగాయి. అది మొత్తం 44 శాతంగా ఉంది. అదేవిధంగా ఫ్లడ్‌బ్యాంకుకు సంబంధించిన కరకట్ట పనులు కూడా ఈస్టర్న్ డెల్టాలో పూర్తయ్యింది. కానీ వెస్టర్న్ డెల్టాలో ఇప్పటికీ 70 శాతం పనులు కూడా పూర్తికాని పరిస్థితి ఉంది. ఈ మోడ్రనైజేషన్ పనులను సత్వరమే పూర్తి చేసినట్లయితే రైతాంగానికి మరింత మేలు చేసినట్లు అవుతుంది. కాబట్టి తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పల్లె రఘునాథరెడ్డి :** గౌరవ సభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రికి తెలియజేసి తగిన చర్యలను తీసుకుంటాము.

**శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ (పెదకూరపాడు):** అధ్యక్షా గత కొద్ది నెలల క్రితం పంచాయితీరాజ్ రోడ్లను ఆర్ అండ్ బి రోడ్లుగా మార్చుకోవడం, వాళ్లు కలుపుకోవడం కూడా జరిగింది. కానీ ఇంతవరకు ఆ రోడ్లకు మరమ్మత్తులు చేయడం గానీ, కొత్తరోడ్లను వేయడం గానీ జరగలేదు. దీని వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. వీటిని త్వరితగతిన బాగు చేయాలని గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ శిద్ధా రాఘవ రావు (దర్శి):** గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకుంటాము.

**శ్రీ కంబాల జోగులు (రాజాం):** ధన్యవాదాలు అధ్యక్ష. నూతన అసెంబ్లీలో మొదటిసారి మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు, మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాము. వాల్తేరు పంచాయితీలో బలసలరేవు అనే బ్రిడ్జ్ నిర్మాణం గురించి ఈరోజు మాట్లాడుతున్నాను. ఈ బ్రిడ్జీ శ్రీకాకుళం జిల్లా రాజోలు నియోజకవర్గం, సంతకావిటి మండలంలో ఈ బలసలరేవు బ్రిడ్జ్ అవసరం ఉంది. నాగావళి నదికి అటువైపు తొగరం పంచాయితీ ఇసుకులపేట ఉంది. ఈ ఇసుకులపేట ఆముదాలవలస నియోజకవర్గంలో ఉంది. అది విప్‌గారి నియోజక వర్గం. ఆయన మిగతా బ్రిడ్జ్‌లన్నీ చేస్తున్నారు గానీ ఈ బ్రిడ్జీ విషయం పట్టించుకోవడం లేదు. ఈ బ్రిడ్జీ 1999లో అప్పటి మంత్రి తమ్మినేని సీతారాముగారు ఉన్నప్పుడు రూ.9 కోట్లతో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ బ్రిడ్జ్‌ని నిర్మిస్తే శ్రీకాకుళానికి 60 కిలో మీటర్ల దూరాన్ని 30 కిలో మీటర్ల దూరం వస్తుంది. అలాగే నాగావళి నది ఆరు నెలలపాటు బాగా వరదలు వస్తాయి. ఈ వరదల టైమ్‌లో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ బ్రిడ్జీ కోసం ఒక నెల రోజులుగా ఆ ప్రాంత ప్రజలు రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. ఇంత వరకు ప్రభుత్వం దానిని పట్టించుకోలేదు. ఈ బ్రిడ్జీ, చదువుకుంటున్న వారికి, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, రెండు నియోజకవర్గాల ప్రజలకు చాలా అవసరం. ఈ ప్రాంత ప్రజలకు ఇది చిరకాల వాంఛ. కాబట్టి తక్షణమే నిర్మించాల్సిందింగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

**శ్రీ శిద్దా రాఘవ రావు :** గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. తప్పకుండా వాటి మీద చర్యలు తీసుకుంటాము.

**శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు):** అధ్యక్షా, మా నెల్లూరు జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన నిర్మాణం గురించి గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్న రూపంలో ఈ సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ సందర్భంలో గౌరవ విద్యాశాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ త్వరితగతిన ఆ డిగ్రీ కళాశాలకు సంబంధించిన నూతన భవనాలను నిర్మించడం కోసం నిధులను మంజూరు చేస్తామని శాసనసభ సాక్షిగా హామినిచ్చిన పరిస్థితి ఉంది. ఈరోజు దురదృష్టకరమైన పరిస్థితి ఏమంటే, ఒకే ప్రాంగణంలో హైస్కూలు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల షిఫ్టుల విధానంలో చెట్లక్రింద క్లాసులను నడుపుతున్నారు. మా నియోజకవర్గానికి ప్రధాన కేంద్రంగా ఉన్న కొవూరులో అతిదుర్భరమైన పరిస్థితులు ఉన్న పరిస్థితిని ఒక దాత చూసి రూ.75 లక్షలను స్వయంగా ధారళంగా ఒక దాత సహాయంతో ఈరోజు ఆ కళాశాల భవనానికి కొద్దిపాటి పనులను ప్రారంభించడం జరిగింది. తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవ మంత్రిగారికి నేను మనవి చేసేదేమంటే, డిగ్రీ కళాశాల భవన సముదాయానికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో ప్రత్యేకంగా అయిదు ఎకరాల స్థలాన్ని కేటాయించినందుకు నేను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలను తెలియజేస్తూ, అక్కడ ప్రభుత్వ భవనాలు ఈ డిగ్రీ కళాశాలకు సంబంధించిన భవనాలను నిర్మించడం కోసం, ఏదైతే ఇంతకు ముందు శాసనసభలో హామీనివ్వడం జరిగిందో, ఆ హామీ ప్రకారం త్వరితగతిన నిధులు

మంజూరు చేసి అక్కడ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల భవిష్యత్తుకు తప్పనిసరిగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, దీని మీద ఖచ్చితంగా స్పందించాల్సిన అవసరం ఉంది. త్వరితగతిన నిధులను మంజూరు చేయండి. అక్కడ భవన నిర్మాణం కోసం ఆదుకోమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని గౌరవ మంత్రి గారిని ఈ సందర్భంలో విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ పల్లె రఘునాథరెడ్డి :** గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మానవ వనరుల శాఖామంత్రికి తెలియజేసి తగిన చర్యలను తీసుకుంటాము.

**శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖపట్నం తూర్పు):** అధ్యక్షా, మొట్టమొదటిసారిగా మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలను నిర్మించుకోడానికి నరేగా ఫండ్స్ ఉన్నాయి. అదేరకంగా విశాఖ నగరంలో గానీ రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీల్లో గానీ, అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించుకోవడానికి మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు నిధులను మంజూరు చేయడం లేదు. ముఖ్యంగా విశాఖ నగరంలో అంగన్‌వాడీ కేంద్రాలన్నీ అద్దె భవనాల్లో పని చేస్తున్నాయి. తద్వారా చాలా ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతోంది. సంబంధిత మంత్రి గారు ఇక్కడే ఉన్నారు కాబట్టి దయచేసి, విశాఖ నగరంలోని అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించడానికి ప్రత్యేక నిధులను కేటాయించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి) :** అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం.

**శ్రీ ఎక్కలదేవి ఐజయ్య (నందికొట్కూరు):** అధ్యక్షా మొట్టమొదటిసారి ఈ తాత్కాలిక శాసనసభలో మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన మీకు, మా అధ్యక్షులవారైన జగన్మోహన్‌రెడ్డి గారికి ధన్యవాదాలను తెలుపుకొంటున్నాను. ఎన్నిసార్లు ప్రయత్నం చేసిన అవకాశం ఇవ్వడం లేదు. ఇంతవరకు ప్రశ్నోత్తరాల సమయంలో సప్లిమెంటరీలో నా పేరు ఉన్నా కూడా స్పీకర్ గారు ఎందుకో మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం లేదు. ముఖ్యంగా నేను కర్నూలు జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యుడ్ని. అది ఎస్సీ రిజర్వ్డ్ కాన్సిట్యుయెన్సీ. మా నియోజకవర్గం మొత్తంలో ఉన్న మహిళలు మరుగుదొడ్లు లేక చాలా అవస్థలు పడుతున్నారు. ఎంత అవస్థ పడుతున్నారంటే, మేము ఎప్పుడు ఆయా గ్రామాలకు వెళ్లినా, అయ్యా మాకు గృహాలు వద్దు – మరుగుదొడ్లను కట్టించండి చాలు అంటున్నారు. వాళ్ల అవస్థలను చూస్తుంటే కడుపునిండా మంచినీళ్లు త్రాగలేకపోతున్నారు. ఎందుకంటే మంచినీళ్లు త్రాగితే ఎక్కడకైనా వెళ్లితే బహిరంగ మూత్ర విసర్జన చేయాల్సి వస్తుందేమోననే భయంతో నీళ్లు కూడా త్రాగడం లేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అవుతున్నప్పటికీ, ఇలాంటి పరిస్థితులను చూసి సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి మా గ్రామాల్లో ఉంది. నేను మా కలెక్టర్ గారిని అడిగాను, అయ్యా మీరు ఇచ్చేదేదో పదో పదిహేను వేలో ఇవ్వండి నేను own-up చేస్తా, వేరే ఛారిటబుల్ ట్రస్ట్ వారి సహకారం తీసుకొని, కట్టిస్తానంటే ఆయన ఎంపిడివోలందరికీ

లేఖలు రాశారు గారు, ఏయే గ్రామాల్లో ఏయే ఇళ్లకు మరుగుదొడ్లను నిర్మించాలనే విషయంలో, ఎంత మొత్తుకున్నా నాకు మాత్రం ఆ సమాచారం ఇవ్వలేదు. పేద ప్రజలు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు చెందిన మహిళలు ఎంత అవస్థలు పడుతున్నారంటే, సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి. ఇంతకు ముందు కూడా ఎన్నోసార్లు నేను అడిగాను, గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ విధంగా ఎంత కాలం మీరు వాయిదావేసుకుంటూ పోతారో నాకు అర్థంకావడం లేదు. కచ్చితంగా మరుగుదొడ్ల సమస్యను పరిష్కరించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి):** అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**11.30 a.m.**

తప్పనిసరిగా అంశాన్ని సంబంధిత శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి తప్పనిసరిగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్:** బి.కె.పార్థసారథి గారు.........

**శ్రీ బి.కె.పార్థసారథి (పెనుకొండ):** ధన్యవాదాలు అధ్యక్షా, ముఖ్యంగా మా పెనుకొండ నియోజకవర్గంలో పెన్నానది ప్రవహిస్తోంది. అయితే, ఆ పెన్నానదికి అడ్డంగా sub surface dams ను నిర్మించుకోవాలని చాలా కాలం నుంచి మా ప్రాంత ప్రజలు ఆశతో ఉన్నారు. ఈ sub surface dams నిర్మాణం త్వరితగతిన నిర్మించినట్లైతే మా ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయనే భావనలో ప్రజానీకం ఉంది. అయితే, కర్ణాటక రాష్ట్రంలోని ఎగువ ప్రాంతంలో అంతా కూడా చాలా వరకు sub surface dams ను నిర్మించడం జరుగుతోంది. ఆ దశలో మేం పెన్నానదికి అడ్డంగా sub surface dams ను నిర్మించాలనుకుంటుంటే, Hydraulic clearances అవసరం అనే పదాన్ని ఇంజనీరింగ్ అధికారులు తెరమీదకు తెచ్చి sub surface dams నిర్మాణానికి అడ్డంకిగా మారుతున్నారు. ఏది ఏమైనా గౌరవ మంత్రివర్యులను కోరేదేమిటంటే, ఆ విధంగా Hydraulic clearances అవసరమనే నిబంధనను ప్రభుత్వం తొలగించి మా ప్రాంతంలో sub surface dams నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను. ఆరు, ఏడు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే ఆ పెన్నానది అనేది ప్రవహిస్తుంది. Sub surface dams నిర్మాణం వల్ల కరువు ప్రాంతమైన మా ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయి. భూగర్భాలు పెరిగితే ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారు కాబట్టి ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. అదేవిధంగా మా ప్రాంతంలో చూసినట్లైతే, విగ్నులు ఒకసారి ఆలోచన చేసినట్లైతే గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం 2014వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా మా జిల్లాలో భూగర్భ

జలాలు పెరిగాయి. "కోనసీమే వచ్చేనమ్మా" అనేటటువంటి పత్రికా కథనం కూడా ఈనాడు దినపత్రికలో వచ్చింది. ఈరోజున గొల్లపల్లి రిజర్వాయర్‌ను 18 నెలల కాలంలోనే నిర్మాణ పనులను పూర్తిచేసిన తరువాత ఈ రోజున చూస్తే ఆ ప్రాంతంలో మొత్తం భూగర్భ జలాలు పెరిగాయి.

(ఆ సందర్భంలో సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యులు బల్లలు చరిచారు)

అదే విధంగా ఆ ప్రాంతంలోని సుమారు ఇరవై, ముప్పై గ్రామాల్లో ఎక్కడ చూసినా మంచినీళ్లు అనేవి దొరుకుతున్నాయి. పంటల సాగుకు కూడా రైతాంగం ఆ నీటిని ఉపయోగిస్తోంది. అదే విధంగా పెనుకొండ నియోజకవర్గంలో పిల్లనిచ్చేందుకు ఇతర ప్రాంతాల ప్రజలు భయపడేవారు. ఎందుకంటే తాగునీరు అనేదానికి గతంలో ప్రజానీకం ఎన్నో ఇబ్బందులు పడేది. అయితే, గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవ, కృషితో ఈరోజున గొల్లపల్లి రిజర్వాయర్‌లో నీటి సామర్థ్యం 0.40 టి.ఎం.సి.ల నీటిని స్టోర్ చేసుకోవడమనేది జరిగింది. తద్వారా, ఈరోజున గొల్లపల్లి నుంచి పెనుకొండ పట్టణానికి తాగునీటిని తీసుకుని ప్రజల దాహార్తిని తీర్చే అవకాశం వచ్చింది. కాబట్టి, త్వరితగతిన పెన్నానదికి అడ్డంగా sub surface dams నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న Hydraulic clearances అనేవి ప్రభుత్వం ఇచ్చినట్లైతే ఆ ప్రాంతానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందనే విషయాన్ని గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం):** అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పనిసరిగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**మిస్టర్ స్పీకర్:** 344 నిబంధన క్రింద కరవుపై ఇచ్చిన నోటీసు పై గౌ.వ్యవసాయ మంత్రిగారు తమ స్టేట్‌మెంట్ ఇస్తారు.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

33

SESSION-09

~~Short Discussion on~~ "Drought situation" "Decreasing prices of crops and increasing suicides of Ryths in the State presented by Sri Prathipati Pulla Rao, Minister for Agriculture, Agri-Processing, Marketing & Warehousing, Animal Husbandry, Dairy Development and Fisheries in the A.P. Legislative Assembly.

Drought situation in the State

The rainfall in Andhra Pradesh is influenced by both South – West and North – East monsoons. Of the normal annual rainfall of 966 mm, 554 mm (57%) is contributed by South –West Monsoon (June – September), followed by 298 mm (31%) during the North – East Monsoon (October – December) and 114 mm (12%) during the Winter and Summer Season (January to May).

During South West Monsoon-2016 (1-6-2016 to 30-09-2016), the State received a rainfall of 533.8 mm as against the normal rainfall of 556 mm with a deviation of (-) 4%, whereas rainfall received during the previous year (2015) was 519.7 mm with a deviation of – 5.4% for the corresponding period.

Average rainfall received in the state during the period from 01-06-2016 to 21-03-2017 is **633.8 mm** as against normal of **875.3 mm (Deviation -27.6%).** However during North East Monsoon rainfall received 85.30 mm against the normal rainfall of 296.0 mm with a deviation of -71.2%.

Keeping in view of the adverse seasonal conditions prevailing in the State in 2016, all the District Collectors in the State who have been requested to furnish drought proposals as per A.P. Manual for Drought Declaration. Of which, 5 District Collectors viz., Visakhapatnam, East Godavari, West Godavari, Krishna and Guntur have proposed - Nil - Mandals for declaration of Drought. Balance 8

34

District Collectors have proposed 301 Mandals (245 + 23 + 33 in 3 phases) for declaration of drought.

The Committee on Drought met on 19.10.2016 and 09.11.2016 & 27.02.2016 have examined the above proposals according to rainfall data, cropped area, NDVI, MAI, dry spells as per norms of GOAP, GOI, etc. After deliberations, the Committee have recommended 301 Mandals in 8 Districts for declaration as Drought affected during Kharif – 2016.

The District wise details are as follows:

| Sl No. | District | Total No. of Mandals | No. of Mandals declared vide G.O Ms No. 9, dt.21.10.2016 & G.O Ms No.10, dt. 12.11.2016, G.O Ms No.2, Revenue (DM.II) Dept., dt.14.02.2017 |
|---|---|---|---|
| 1 | Srikakulam | 38 | 15 |
| 2 | Prakasam | 56 | 56 |
| 3 | Nellore | 46 | 27 |
| 4 | Chittoor | 66 | 66 |
| 5 | Kadapa | 51 | 32 |
| 6 | Ananthapuramu | 63 | 63 |
| 7 | Kurnool | 54 | 36 |
| 8 | Vizianagaram | 34 | 06 |
| | Total | 408 | 301 |

**Drought Memorandum:**

The Drought Memorandum for kharif -2016 is prepared and the same is submitted to GoI, Ministry of Agriculture on 30.12.2016 for sanction of funds under NDRF for an amount of Rs. 2281.79 Crores and Rs.3173.09 Crores as per Government of Andhra Pradesh Norms.

Visit of IMCT: An Inter-Ministerial Central Team (IMCT) completed their field visit in the drought affected areas for assessment of situation in the wake of Drought

occurred in kharif 2016 from 23rd to 25th January, 2017. Release of funds order from Government of India is awaited.

Monitoring of Drought:

In order to Monitoring of Drought from time to time, instructions were issued to arrange to opening of Drought Monitoring Cells / control rooms at the Division Level/District Level to monitor the drought situation from time to time and to ensure timely action to tackle the drought situation prevailing in their Districts and furnish the particulars / information of the same to Govt. by end of every fort night for coordination.

Further the Drought Monitoring control room has been established in the Office of the Commissioner for Disaster Management at Secretariat. The 1st fortnight meeting of Drought Monitoring held on 18.1.2017 and reviewed the primary issues.

A review meeting through video conference held by Chief Secretary on 03.03.2017 on Drought situation and Heat waves with all District Collectors and certain HODs.

For monitoring Drought and Seasonal conditions six (6) I.A.S officers are deputed as special officers for the period upto end of May, 2017 to the Districts of Prakasam, SPS Nellore, Chittoor, Kadapa, Ananthapuramu, Kurnool with a direction to visit the Districts once in a fortnight and review with the District officials and make field visits to few places with the duration of stay of 2 to 3 days.

Relief measures

Rural Water Supply: The Chief- Engineer , RWS prepared a Contingency Action Plan with an amount of RS.132.75Crores upto end of June,2017 towards mitigation measure for 301 Drought declared Mandals in 8 districts to tackle drinking water problem in Rural areas.

Special attention is being paid to mitigate the drinking water problem in the districts by transportation of water through tankers, deepening & flushing of bores and hiring of private sources etc.

Government have released an amount of Rs.35.00 Crores (Rupees Thirty Five Crores only) from State Disaster Response Fund [SDRF] in the first phase to mitigate drinking water problem in rural areas – vide G.O.Rt. No.18, Revenue (DM) Dept., Dt.13.02.2017 as detailed below:-

| Sl.No. | Name of District | Revised proposal for sanction (Rs.in Crores) |
|---|---|---|
| 1 | Ananthapuramu | 10.00 |
| 2 | Chittoor | 6.00 |
| 3 | Kadapa | 3.00 |
| 4 | Nellore | 3.00 |
| 5 | Prakasam | 12.00 |
| 6 | Srikakulam | 1.00 |
| | Total | 35.00 |

R.W.S Dept appointed four Chief Engineers as Special Officers to the districts to look after the present drought conditions and requested to visit the districts frequently to observe the drought conditions, verification of transportation of drinking water to the habitations, review of drinking water position in all the habitations, and also requested to submit their feedback to Government on weekly basis on status of drinking water position.

Drinking water is being transported to 730 habitations – Ananthapuramu -129, Chittoor -300, Prakasam -240, Kadapa -49, Nellore -05, West Godavari -03, Guntur-02, Kurnool -02.

37

Further 99 private bore wells are hired for supply of Drinking water in 97 Habitations - Ananthapuramu -10, Chittoor - 65, Prakasam -1, Kadapa -17, Kurnool-02,Nellore -01,West Godavari-01.

**Urban Water Supply:**

- The ENC (PH) has prepared "Drought Contingent Plan - 2016" for Rs. 89.08 Crores in 31 drought affected ULB's in 7 Districts and a Summer Action Plan is prepared for an amount of Rs. 52.64 Cr to mitigate the drinking water problem in the 61 critical ULB's with a total amount of Rs.141.73 Cr to improve frequency of supply in ULB's and to mitigate urban water supply problems in the ensuing summer 2017.

  - Out of which, Government have released an amount of Rs.25.00 crores from SDRF to the Engineer–in-Chief (PH) to mitigate urban water supply problems in the ensuing summer 2017 – vide G.O.RT.No.21, Dated: 22- 02-2017.

**Present Urban Water supply in the State is as follows:**

Twice in a day – 28 ULBs. once in a day - 60 ULBs, once in two days - 21 ULBs and once in three days in 1 ULB (Giddalur) and (Total 110 ULBs).

Water supply through 534 tankers with 3227 trips per day is being supplied in Drought affected ULBs.

Agriculture:

- Government has taken up soil & moisture conservation works, dry spell mitigation by deploying rain guns, sprinklers, water carrying pipes, supply of seed under contingency plan etc.
- In situ soil moisture conservation works of taking up conservation furrows in the targeted area of 130000 has been taken up in complimentarily and supplementation to watershed interventions

undertaken through Integrated watershed development program (IWMP) and water conservation / management related works , ground water recharge etc. during 2016-17 to address the drought conditions in our state through Agriculture Department.

- Rs 2800 lakhs was utilized towards supply of diesel pump sets which was converged with activity of Horticulture department to provide protective irrigation using rain guns during 2016 Kharif season.
- Rs 1430 lakhs is being utilized towards lining of farm ponds to provide water for protective irrigation in 4 Rayalaseema districts and Prakasam district.
- Rs 1380 lakhs is utilized towards the construction of recharge structures around the defunct bore wells.
- An area of 13140 ha is covered benefitting nearly 15000 farmers in providing irrigation potential in drought prone mandals of the State by the above interventions under PMKSY scheme during 2016-17.
- Soil moisture conservation activities for improving the biomass activities, introduction of sub soilers for improving the moisture retention for a longer time and better root growth, construction of lined farm ponds have beenare taken up with a financial outlay of Rs 1000 lakhs during 2016-17.
- In order to provide a long term solution to mitigate drought to prevent farmers' distress in 4 Rayalaseema districts and Prakasam district the Externally Aided project of AP Drought Mitigation Project (APDMP) with the assistance of IFAD to a tune of nearly Rs.1100 crores will be taken up over a period of 5 years starting from 2017-18 Kharif season.

Horticulture:

- 13,334 number of Rain guns & similar number Sprinklers and 3,50,000 additional pipes were supplied to the drought hit Mandals and provided

Life Saving Irrigation to crops like Ground Nut, Pulses, Chillies etc in 8.25 Lakh Acres.

- 707 Nos of Farm ponds have been encouraged to store water either transported from distant sources or bore wells for providing irrigation during dry spells especially for Orchard crops with a financial allocation of Rs.530.25 Lakhs.
- An amount of Rs.1105.12 Lakhs allocated towards supply of Mulching sheet for 6907 Ha. to retain moisture in the soil and protect the crops from moisture stress.
- Distribution of Hybrid Vegetable seeds to farmers having assured irrigation is planned with 50% subsidy in 8917 Ha. to make vegetables available with reasonable prices in the drought effected districts.
- The Government is encouraging Micro Irrigation Systems (Drip & Sprinklers) in the drought effected districts in 1,19,250 Ha., with an financial allocation of Rs.62290.52 Lakhs.
- 83634 Number of Vegetable Mini kits distributed through self-help groups for Kitchen Gardening for free availability of vegetables and to meet the nutritive needs with a financial outlay of Rs.57.27 Lakhs.
- For obtaining two to three fold yield with optimum utilization of water resources, Protected Cultivation has been encouraged in 9,85,000 Square Meters with a financial out lay of Rs.6609.01 Lakhs in the drought effected districts.

Rural employment:

- The Govt. will provide 50 additional persons days to the households who have completed 100 days of wage employment. A total of 6,04,131 households will be benefited. Out of which 1,03,431 households have already completed 100 days and the balance 5,00,700 households will also be benefited. The total additional person

AC

days expected to be generated are 302.00 lakhs with additional wage component of Rs. 586.01 Crs and material component of Rs 390.67 Crs will be generated, totaling about Rs.976.68 Crs.

- Due to heat waves, work is provided within 5 KMs and additional 10% conveyance allowance on wage generated will be paid, if work is provided more than 5 KMs.
- Government have decided to allow dry seasonal allowance @ 20% to 30% on unskilled wage tasks under MGNREGS works with effect from February 2017 to June 2017.
- In addition to the above, facilities like drinking water, first aid box are provided for wage seekers of MGNREGS at work site.
- Districts are advised to have flexible working hours depending on heat conditions.
- A special command and control centre with no: 0866-2432064 has been made operational to monitor the progress of works and to take rapid action in case of any adverse news reporting migration of labour for want of EGS work.

**Animal Husbandry:**

- 1136.00 MTs of improved variety of fodder seed supplied on 75% subsidy. 22720 hectares brought under fodder cultivation with an estimated fodder yield of 2.27 LMTs.
- 2325.00 MTs of TMR fodder has been distributed @ Rs.3.50 per kg covering 5161 productive animals.
- 7004.00 MTs of Corn silage bales have been distributed @ Rs.2.00 per kg. covering 15564 animals.
- 25173 MTs of cattle feed supplied @ Rs.4/- per kg covering 1.9 lakh productive animals for a period of 60 days benefiting 64370 farmers.

41

- Action plan for the months of January to May 2017 has been prepared for an amount of Rs 162.80 Cr.

**Rescheduling of Crop Loans:**

The General manager & Convener of State Level Bankers Committee of AP, Andhra bank has already issued instructions to the bank branches located in the Drought declared Districts for taking up relief measures in 301 drought affected Mandals as per extant guidelines of RBI on Natural Calamities for rescheduling of loans.

**Decreasing prices of Crops:-Steps taken by Govt**

The total food grain production estimated during 2016-17 is 156.58 lakh MTs compared to last year of 143.78 lakh MTs. The major share of food grain production is from paddy which is accounted to 123.33 lakh MTs during the current year compared to 112.33 lakh MTs of 2015-16. The paddy procurement has been undertaken by civil supplies department providing minimum support+ price as per the grade. During current year as on date 38.15 LMT of paddy was procured by paying an amount of Rs.5653 crores to farmers.

The department of agriculture has a special focus on increasing the pulse production by increasing production and productivity for the last two years. The total pulse production during 2016-17 is estimated at 12.64 lakh MTs as against 12.29 lakh MTs in 2015-16. Due to special efforts, redgram production of 0.76 lakh MTs during 2014-15 was increased to 2.24 lakh MTs in 2016-17. Due to increase in production the market price at the time of arrival in the 2nd fortnight of January was below MSP and hence the government has taken market intervention through APMARKFED opening procurement centers in major Redgram growing districts. As on 21.03.2017, 40545 MTs of Redgram was procured providing MSP @ Rs. 5050.00 per quintal with a total value of Rs.

42

205.75 cr. This intervention has stabilized the market and the farmers are getting MSP in the open market.

During the current year 690.30 MTs of black gram, 1364 MTs of green gram was procured providing MSP to the farmers.

The government has taken all steps to ensure the pulse producing farmers gets MSP inspite of increase in production during last two years.

In addition to pulses to encourage the production of coarse cereals procurement centers are opened in major producing districts during current year and 157 MTs (@Rs.1700/qtl) of Bajra, 1215 MTs (@Rs.1800/qtl) of Korra and 11 MTs(@Rs.2500/qtl) of Ragi was procured offering price more than MSP.

Onions were procured by paying extra Rs. 200 per quintal when prices were not remunerative to the Ryoths. Lemons were procured directly from the farmers of Nellore and Prakasam districts under Market intervention and sold in Rythu Bazars since the prices of the Lemons were drastically decreased.

**INCREASING SUICIDES OF RYOTHS:**

- The farmer suicides in the State of Andhra Pradesh has come down from 381 during 2004 to 35 during 2016.
- The Government had identified the following reasons for increase in the farmer suicides
  - Failure of Borewells
  - Raising of Commercial crops with high cost of cultivation
  - Non-Remunerative Prices
  - Oral tenancy and ineligibility to avail Bank Loans
  - Private lending with higher interest rates
  - Adverse seasonal conditions due to low and erratic rainfall and Natural Calamities
  - Heavy expenditure incurred towards Children education, ill health and marriages

10

To address the farmers' distress and thereby to decrease the farmers suicides, the State Government has taken SEVERAL steps and implemented different welfare schemes across the State. The details are as follows

**A. *THE ANDHRA PRADESH LAND LICENSED CULTIVATORS ACT, 2011:***

- LECs have been issued to provide Crop loans through banks, Coverage of Crop Insurance and Input Subsidy in case of Natural Calamity.
- During **2016-17**, till date, an amount of **Rs. 204.81** crores was issued under Crop loans to **80,466** LEC holders.

***Issue of "Certificate of cultivation" to tenant farmers:***

- The certificate of cultivators will facilitate more number of tenant farmers in getting bank loans. The certificate of cultivators details will be issued by the Agriculture Department. About 32,000 Certificates cultivators were issued to tenant farmers.

**B. *VADDILENI PANTA RUNALU AND PAVALA VADDI SCHEME ON CROP LOANS:***

- During 2016-17, an amount of **Rs.231.20 crores** have been paid to **19.46 lakh** farmers towards the zero percent Interest on crop loans and Pavala vaddi.

**C. *CROP LOANS TO FARMERS:***

- Each and every eligible farmer has been provided with crop loan as per Scale of Finance. As per RBI Guidelines, the Scale of Finance is fixed by taking all aspects of production into consideration by State Level Technical Committee.
- **During the year 2016-17, till date** an amount of **Rs.58,190** crores has been disbursed towards Agricultural credit to **62.88** lakh farmer **accounts** as against a **target of Rs.83,003 crores**

D. **CROP INSURANCE:**

**Kharif - 2016:**

- During Kharif 2016, a total no.of **15.91 Lakh** farmers were insured under PMFBY & WBCIS Schemes.
- Groundnut insurance claim settlement of Rs. 510 Cr is completed duly covering 7.00 lakh farmers in record time of 45 days under WBCIS
- The claim settlement for other crops under WBCIS is under process as harvests are yet to be completed (22,996 no.of farmers insured under this scheme)
- The Insurance claims of the crops other than WBCIS under PMFBY is under process.
- All the claims will be settled by the end of April, 2017.

**Rabi 2016-17:**

- About 1.44 lakh Loanee and Non – Loanee farmers were enrolled under PMFBY & WBCIS during Rabi 2016-17 season so far.

E. **AGRICULTURAL DEBT REDEMPTION SCHEME ON CROP LOANS:**

- Andhra Pradesh State experienced a series of natural calamities i.e Flood/Drought/heavy rains, causing extensive damage to crops. So, the Govt. has decided to redeem the outstanding dues of the farmers for the upliftment of the farmers in distress.
- The Government of Andhra Pradesh vide GO Ms No. 164 dt. 2.8.2014, has declared the policy of redemption of the Agricultural crop loans and gold loans availed for agricultural purpose, together not exceeding Rs.1.50 lakhs per family. Crop Loans outstanding (including interest) as on 31-12-2013, loans converted to MTL due to calamities up to 31-12-2013 and outstanding on 31-12-2014 are eligible to cover under the scheme.

Under Horticulture, an amount of Rs.384.47 Cr have been released to 2,22,679 loan accounts of the farmers.

45

- So far, an amount of Rs.11,032 crores has been released duly covering 54.98 lakhs eligible accounts in 1st & 2nd installments.

## F. CHANDRANNA RYTHU KSHETRALU:

- **Chandranna Rythu Kshetralu is a cluster demonstration approach to educate the farmers on best management practices.**

- During 2016-17, so far, 5126 CRKs were organized.

## G. MICRO NUTRIENT APPLICATION BASED ON SOIL TEST RESULTS:

- There is a large scale deficiency of micro and secondary nutrients like zinc, boron, sulphur, iron which are directly or indirectly effecting the yield of different crops across the State.

- By June 2017, almost every farm holding (76lakhs) will be provided with Soil Health Card.

- In order to create awareness among the farmers on the impact of micro nutrients on crop yields the department has taken up Mission Mode approach by supplying the Micro nutrients to the level of saturation on 50 % subsidy.

## H . POLAM PILUSTONDI PROGRAMME:

- In order to take the results of research and extension to the door steps of farmers and to redress the grievances, the Government has launched "Polam Pilusthondi" program on 8-8-2014. The field level officers of agriculture and allied departments along with the scientists are visiting the villages for two days in a week (every Tuesday and Wednesday) and covering 2 villages per day.

- A field visit followed by Grama Sabha are being organized in the scheduled village. The field visit helps to assess the emerging issues at

46

field level and the necessary suggestions are being given to farmers in the field itself.

During the year 2016-17, the PolamPilusthondi programme was planned to organize for a period of four months in Kharif season and four months in Rabi season. So far, 70,271 village visits completed and created awareness to 18.20 lakh farmers including 2.91 lakh women farmers.

I. **FARM MECHANISATION:**

- Farm Mechanization is being promoted in the state with special emphasis on Mission Mode. An amount of Rs.286.27 crores has been spent in 2016-17 for distribution of different farm equipment with emphasis to promote to Custom Hiring Centres on 50% subsidy to the farmers. The SC & ST farmers were provided with 70% subsidy.

**J. ORGANIC FARMING:**

- The program is in implementation in 131 Clusters identified @ 10 / 11 in each district. During Kharif 2016, a total no. of 29786 farmers adopted Organic / Natural farming in an area of 16095 Ha.
- Budget provided to establish NPM shops @ 5 per cluster and desi cows @ 30 per cluster on 50% subsidy. So far 2839 no. of desi cows and 463 NPM shops sanctioned to beneficiaries.
- A four member team with one Scientist, one Department Officer, NGO and ZBNF farmer are identified for adoption of each cluster.
- Institution Building by organizing farmers into Rythu Mitra Groups (RMGs), Village Level Federations and Cluster Level Federations in 131 Organic Clusters of A.P. through Orvakal Mandal Podupu Lakshmikya Sangham (OMPLIS), Orvakal (V&M), Kurnool District is under progress.

47

**K. MULTI PURPOSE EXTENSION OFFICERS:**

- To facilitate the effective extension reach to the farming community and to address the immediate needs of the farmers during the season in case of unfavourable seasonal conditions. The Govt has decided to appoint Multi Purpose Extension Officers (MPEO) on contract basis.
- 4354 MPEOs were placed to strengthen the Agriculture Extension and 3936 MPEOs are working presently.

**DROUGHT MITIGATION THROUGH RAINGUNS:**

- Due to this drought mitigation in 8 districts, 1,47,262 farmers were benefitted and nearly Rs.560 crores worth produce was saved.

**In Addition to the above, the Training Programmes and Exposure visits are organized regularly to the Farmers and Farm women for their technical up gradation and capacity enhancement.**

**To provide necessary rehabilitation to the family members of the deceased farmer, the Government of A.P. vide GO.Ms.No.62 Revenue (CMRF) Dept., dt 19.02.2015 have also enhanced the ex-gratia amount Rs 1.50 lakh to Rs 5.00 lakhs.**

**All the above agricultural schemes are being implemented in Andhra Pradesh to save the farmer from the clutches of private money lenders, to mitigate the distress of the farmers, to achieve the socio-economic stabilization and finally for the well being of the farmers in A.P.**

* * *

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్:** కమిటీ హాల్ నంబర్. 1 నందు జాతీయ ప్రాజెక్టు అయినటువంటి పోలవరం ప్రాజెక్టు మీద ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తోంది. కాబట్టి తప్పనిసరిగా గౌరవ సభ్యులందరూ ఆ కార్యక్రమానికి హాజరు కావల్సిందిగా కోరుతూ ఇప్పుడు తేనేటి విరామాన్ని ప్రకటిస్తున్నాను.

(The House then adjourned at 11.32 A.M.) .

**2.00 pm**

**(విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం 02.02 నిమిషములకు ప్రారంభం అయినది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)**

**MR. SPEAKER :** Discussion on Demands బొండా ఉమామహేశ్వర రావు గారూ.. Now, I request all the Members to speak in brief.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు. )

**మిస్టర్ స్పీకర్ :** మీరు మాట్లాడారు, అందరకీ ఇస్తాను. వీలైనంత వరకు చూద్దాం.. but only thing is, brief గా మాట్లాడితే త్వరగా అయిపోతుంది.

**శ్రీ బొండా ఉమామహేశ్వర రావు (విజయవాడ సెంట్రల్):** అధ్యక్షా.. కొత్త రాష్ట్రం.. మనకు అనేక సమస్యలతో ఈ రాష్ట్రం ఏర్పడటం, ఈ రాష్ట్రంలో కూడా రూ.16500 కోట్లు లోటు బడ్జెట్‌తో ఈ రాష్ట్ర ప్రస్తానం మొదలైనా తన అపారమైన అనుభవంతో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి..

(ఈ సందర్బంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సభలోకి వచ్చారు. తమ స్థానం ముందు నిలుచొని మాట్లాడేందుకు మైకు ఇవ్వమని కోరారు. Very valid point సార్ అన్నారు. )

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల):** అధ్యక్షా సభ్యులు చెవిరెడ్డి భాస్కరరెడ్డిని మొన్న ఆర్‌టీఏ కమిషనర్ మీద, కానిస్టేబుల్స్ మీద అధికారుల మీద అధికారపార్టీ ఎంఎల్ఏలు, ఎంపీ, ఎంఎల్‌సీలు..

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

(ఈ దశలో ప్రతిపక్షపార్టీ సభ్యులు తమ నాయకునికి మాట్లాడేందుకు మైకు కొనసాగించాల్సిందిగా కోరుతూ పోడియం ముందుకు రాసాగారు. )

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్.. దయచేసి కూర్చోండమ్మా. ప్లీజ్.. నో..

**శ్రీ బోండా ఉమామహేశ్వర రావు:** అధ్యక్షా నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనేక సమస్యల్లో రూ.16500 కోట్లు లోటు బడ్జెట్ ఉన్నా ఈవేళ ఒక సమర్ధవంతమైన నాయకత్వం ఈనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఒక సమర్ధవంతమైన నాయకత్వంతో అనేక సమస్యలను అధికమించి ఈరోజు అభి వృద్ధి దిశగా వెళుతున్నాం.

(ప్రతిపక్ష నాయకునికి మాట్లాడేందుకు మైకు ఇవ్వండి సార్ అంటూ పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యు లచే అంతరాయం )

**మిస్టర్ స్పీకర్ :** దయచేసి కూర్చోండి. please...... కూర్చోండి.

(ఐ.ఏ.ఎస్. అధికారులపై దౌర్జన్యం చేసిన ఎం.ఎల్.ఏను అరెస్ట్ చేయాలి అంటూ పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం.)

ఒక్కసారి ఆరోజు పరిస్థితులను గుర్తుకు తెచ్చుకోవాలి. అయిదు కోట్ల మంది ప్రజలున్న ఈ రాష్ట్రాన్ని నడిరో డ్డుమీద కట్టుబట్టలుతో ఈ రాష్ట్రాన్ని విడగొట్టిన, పడిలేచిన తెలుగోడి సత్తా ఎంటో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రజలందరూ గమనిస్తున్నారు.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే "ఉయ్ వాంట్ జస్టీస్ "ఉయ్ వాంట్ జస్టీస్" అంటూ నినా దాలు కొనసాగింపు )

అభివృద్ధికి చిరునామా ఏంటి అంటే ఆంధ్రప్రదేశ్ అనే అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు పోతున్న ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని, ఇదేమి మేము పార్టీ పరంగా చెబుతున్నది కాదు, ఈరోజు దేశప్రధాని దేశం మొత్తం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేస్తున్న అభివృద్ధిని ఆదర్శవంతంగా చూపిస్తున్నారు. అనేక ఉదాహరణలు చెప్పుకోవచ్చు 2019 నాటికి ఓ.డీ.ఎఫ్ టార్గెట్‌గా ఉంచుకోగా 2016 నాటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఓ.డీ.ఎఫ్ రాష్ట్రంగా పూర్తి చేసుకొని భారత ప్రధానమంత్రి చేత ప్రశంసలు పొందిన విషయాన్ని ఈ సంద ర్భంగా గుర్తుచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 22వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ కోతతో ఆంధ్రప్రదేశ్ ప్రస్థానం మొదలైనప్పటికీ 60 రోజుల్లోనే విద్యుత్ కోతలు లేని రాష్ట్రంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు

నాయుడు గారిదే. దేశానికే ఆదర్శంగా నిలాచాం. ఎల్ఈడీ బల్బ్‌లను ప్రతి గ్రామం నుండి పట్టణాల వరకు అందించి, దేశంలోనే 5.50 లక్షల ఎల్ఈడీ బల్బ్‌లను అందించిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కు దక్కడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం. ఒక సమర్థుడైనటువంటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయడు గారి నాయకత్వంలో ఇవన్నీ సాధ్యం కాగలిగాయి.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే మా నాయకుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా. ఐపిఎస్ అధికారులపై దాడి చేసిన ఎంఎల్ఏ ను అరెస్ట్ చేయండి అధ్యక్షా అన్నారు.)

అనేక విషయాల్లో దేశానికే ఆదర్శంగా నిలచింది ఆంధ్రద్రేశ్ రాష్ట్రం. గతంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఆన్‌లైన్ ద్వారా వెనువెంటనే ప్లాన్స్‌కు అనుమతులు ఇంటివద్దకు వచ్చే విధంగా ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చాం.

(చెవిరెడ్డి భాస్కరరెడ్డిని విడుదల చేయాలి, "ఉయ్‌వాంట్ జస్టిస్" "ఉయ్ వాంట్ జస్టిస్" అంటూ పోడియం ముందు నినాదాలు కొనసాగింపు )

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో కూడా దొరకని కెరియర్, ఫౌండేషన్ కోర్స్‌లను ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందించడాన్ని చూస్తున్నాం. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి విద్యార్థులు ఎంపికవుతున్నారంటే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకున్నటువంటి నిర్ణయమేనని, కేవలం నాణ్యమైన విద్యాబోధన వల్లనే అది సాధ్యమవుతున్న విషయాన్ని తమదృష్టికి తీసుకు వస్తున్నాను. గత ప్రభుత్వాలు వారానికి ఒక్క రోజైన మంచినీటిని సరఫరా చేయలేకపోతున్న మున్సిపాలిటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 21 మున్సిపాలిటీస్‌లో ప్రత్యేకించి, మదనపల్లి, మార్కాపురం వంటి మున్సిపాలిటీలకు సైతం ప్రతినిత్యం మంచినీటిని సరఫరా చేయగలుగుతున్నాం. ప్రజలకు అందించాల్సిన కనీస త్రాగునీటి అవసరాలను కూడా నిర్లక్ష్యం చేయబడిన ఈ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ప్రతినిత్యం పూర్తి స్థాయిలో త్రాగునీటిని అందించగలుగుతున్నాం.

(ఎంపి కేశినేని నాని, బోండా ఉమా మహేశ్వరరావు, ఎంఎల్‌సీ బుద్ధా వెంకన్నను వెంటనే అరెస్ట్ చేయాలి, బోండాపై గూండా చట్టం పెట్టాలి, "ఉయ్‌వాంట్ జస్టిస్", "ఉయ్ వాంట్ జస్టిస్" అంటూ పోడియం ముందు నినాదాలు కొనసాగింపు )

**2.10 PM.**

(అప్పటికే పోడియంలో మరియు వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు సార్ సార్ అని, కేశినేనిని, బోండాను అరెస్ట్ చేయాలని, IPS అధికారిపై దాడిచేసిన ఎమ్మెల్యేను అరెస్ట్ చేయాలని, ని, IPS అధికారిపై దౌర్జన్యం

ఎమ్మెల్యేను అరెస్ట్ చేయాలని, బోండాను అరెస్ట్ చేయాలని, సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డిని విడుదల చేయాలంటూ నినాదాలు చేస్తూ, కొంతమంది సభ్యులు సార్ మాపైపు కూడా చూడాలి సార్ అని అన్నారు. సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి చప్పట్లు చరిచారు.)

మనకు ఇవాళ కేంద్రం కొన్ని స్మార్ట్ సిటీలను ప్రకటించింది. ఇవాళ కాకినాడ, తిరుపతి, విశాఖపట్నంలను స్మార్ట్ సిటీలుగా కేంద్రం ప్రభుత్వం ప్రకటిస్తే, ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలను, వీటిని రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేకంగా స్మార్ట్ సిటీలుగా చేయాలని, పూర్తిగా అభివృద్ధి చేయాలని చెప్పి కంకణం కట్టుకున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో బ్రహ్మాండంగా అభివృద్ధి జరుగుతుంది. ఆల్‌రెడీ అన్ని రకాలుగా మొదలుపెట్టాం.

(నినాదాలు కొనసాగింపు)

అట్లానే Solid Waste Management. మురికి కూపాలుగా నగరాలున్నాయి. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో విజయవాడకు సంబంధించిన చెత్త డంపింగ్ యార్డును అక్కడ పెట్టారు. దాదాపు గత 10 సంవత్సరాల్లో రెండు లక్షల టన్నుల చెత్తను సింగ్‌నగర్‌లో జనావాసాల మీద వేశారు.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** (పోడియంలో మరియు వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) Please..దయచేసి కూర్చోండి.

**శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు:** అంటే, ఏ నగరంలో తీసుకున్నా, గత 10 సంవత్సరాల ప్రభుత్వాలు చేసిన నిర్లక్ష్యం వలన ఎక్కడబడితే అక్కడ చెత్తని ఉంచేవాళ్ళు. అక్కడున్నటివంటి ప్రజలకు చాలా అసౌకర్యం కలిగింది...

(నినాదాలు కొనసాగింపు)

**MR SPEAKER:** The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 2.11 pm.)

**3.20 pm**

**(విరామానంతరం సభ తిరిగి గం.3.25ని.లకు సమావేశమైనది)**

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

(సభ ప్రారంభం కాగానే ప్రధాన ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలనుండి పోడియం వైపుకు కదలివస్తూ 'సార్, సార్' అంటూ గౌరవ సభాపతిని పిలవసాగారు)

**మిస్టర్ స్పీకర్ :** ఏంటి చెప్పండి.

(పోడియం వద్దకు చేరుకున్న ప్రధాన ప్రతిపక్ష సభ్యులు 'ఒక శాసనసభ్యుడ్ని అరెస్ట్ చేసి లోపలేశారు సార్. సార్, సార్, సార్' అంటూ గౌరవ సభాపతిని బిగ్గరగా కోరసాగారు)

డిమాండ్స్ మీద చర్చ నడవనీయండి.

(పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష సభ్యులు 'ఒక శాసనసభ్యుడ్ని అరెస్ట్ చేసి లోపలేశారు సార్, సార్, సార్, సార్' అంటూ గౌరవ సభాపతిని బిగ్గరగా కోరసాగారు)

లేదు. దయచేసి కూర్చోండి.

(పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష సభ్యులు 'ఒక శాసనసభ్యుడ్ని అరెస్ట్ చేసి లోపలేశారు సార్, 5 నిమిషాలు టైమ్ ఇవ్వండి సార్' అంటూ గౌరవ సభాపతిని బిగ్గరగా కోరతూండడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

ప్లీజ్. దయచేసి కూర్చోండి.

(అరెస్టు చేయాలి బొండా ఉమాని వెంటనే అరెస్టు చేయాలి – పోడియం వద్దనున్న ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలు చేయనారంభించారు)

కాగిత వెంకట్రావుగారూ.

(అరెస్టు చేయాలి బొండా ఉమాని వెంటనే అరెస్టు చేయాలి – పోడియం వద్దనున్న ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

**శ్రీ కాగిత వెంకట్రావు (పెడన):** అధ్యక్షా, ఈ శాసనసభలో సబ్జెక్టు లేనటువంటి సభ్యులు ఇక్కడ, వైఎస్సార్‌సీపీ సభ్యులందరూ కూడా సబ్జెక్టుమీద మాట్లాడడానికి ఏమాత్రమూ కూడా వాయిస్ లేదు. ఈ పరిస్థితుల్లో వాళ్ళు చేస్తున్నదేంటి? అల్లరి చేసి, శాసనసభను నడవనీయకుండా అడ్డుకోవడం తప్ప,

(అరెస్టు చేయాలి బొండా ఉమాని వెంటనే అరెస్టు చేయాలి – పోడియం వద్దనున్న ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

అధ్యక్షా, ఇవాళ ఉన్నటువంటి పరిస్థితి చూస్తూంటే, చాలా పబ్లిక్ మనల్ని ఈసడించుకునే పరిస్థితికి వచ్చింది. అసహ్యించుకుంటున్నారు. ప్రజలకు సంబంధించిన అనేక విషయాలైన ప్రజలకు డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, వారి పంటలకు చెరువులకు సాగునీరు అంశం, బిల్డింగులు, రోడ్ల నిర్మాణం వంటి అనేక సమస్యలుంటే, అవన్నీ కూడా వదిలిపెట్టి ఏమాత్రం కూడా సభ నడవనీయకుండా అడ్డుకోవడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారు. కనీసం సబ్జెక్టు లేదు, ఏమీ లేదు. మాట్లాడనేటువంటి ఆలోచన లేదు. సభకు ఎందుకు వచ్చారో కూడా మనకి అర్థం కాని పరిస్థితి ఉంది.

అధ్యక్షా, గంటలు గంటలు టైమ్ వేస్ట్ చేయడం, ఉన్న పద్నాలుగు రోజుల్లో కూడా మనల్ని మాట్లాడనీయకుండా.., శాసనసభ్యులమైన మేమందరం కూడా ప్రజల చేత ఎన్నుకోబడ్డాము సర్, ప్రజల విషయాలు మాట్లాడడానికి మాకు అవకాశమివ్వాలి. ప్రజల గురించి మాట్లాడాలి. మేము ఏమి మాట్లాడతామో అని వాళ్ళు మా గురించి ఎదురు చూస్తున్నారు. వీళ్ళసలు శాసనసభకు ఎందుకు వెళ్తున్నారు, శాసనసభకు వెళ్ళి వీళ్ళేమి చేస్తున్నారు? వీళ్ళు పనులు చేయించడానికి వెళ్ళున్నారా? లేదా? అని చూస్తున్నారు. పబ్లిక్‌చే గెలిచినటువంటి వాళ్ళకి కనీసం మాట్లాడడానికి అర్హత కల్పించాలి. ఈ విషయంలో మీరు చర్యలు తీసుకోవాలి. వెంటనే సభను ఆర్డర్‌లో పెట్టండి.

('ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం–దోపిడీ రాజ్యం దొంగల రాజ్యం', 'రౌడీ రాజ్యం గూండా రాజ్యం –దోపిడీ రాజ్యం దొంగల రాజ్యం'– పోడియం వద్దనున్న ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు పెద్దపెట్టున చేస్తున్న నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

మనమందరం ప్రజాస్వామ్యంలో ఉన్నామా, లేకపోతే ఎక్కడైనా అడవిలో నుంచి వచ్చామా! లేక రాక్షసులా అన్న వ్యవహారంగా చేస్తున్నటువంటి దానికి, గమనించినటువంటి తీరుకు వెంటనే వైఎస్సార్‌సీపీ సభ్యుల్ని వెంటనే వాళ్ళ సీట్లలో కూర్చోబెట్టి..., అధ్యక్షా, ఇవాళ బిల్స్ చాలా ఉన్నాయి. అదేవిధంగా డిమాండ్స్ ఉన్నాయి. శాసనసభ జరగనిచ్చే విధానం, తమరికి అధికారం ఎంతగానో ఉంది. మీ అధికారం వినియోగించి, రూలింగ్ ఇచ్చి శాసనసభ నడిపించమని నేను మిమ్మల్ని కోరుకుంటున్నాను సర్.

('పోలీసులకి రక్షణ–కల్పించాలి, ఎమ్మార్వోలకి రక్షణ కల్పించాలి, నిజాయితీ గల ఆఫీసర్లకు వెంటనే రక్షణ కల్పించాలి, ఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్లకు రక్షణ కల్పించాలి, రౌడీ రాజ్యం గూండా రాజ్యం–దోపిడీ రాజ్యం దొంగల రాజ్యం'

అంటూ పోడియం వద్దనున్న ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు చేస్తున్న వంటి నినాదాలు హోరెత్తుతుండడంతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగుతోంది)

**3.30 pm**

**మిస్టర్ స్పీకర్ :** దయచేసి కూర్చోండి.

('తెలుగుదేశం పార్టీ నుంచి కానిస్టేబుళ్లకు రక్షణ కల్పించాలి', 'తెలుగుదేశం పార్టీ నుంచి ఐఏఎస్, ఐపీఎస్‌లకు రక్షణ కల్పించాలి', 'తెలుగుదేశం పార్టీ నుంచి ప్రభుత్వోద్యోగులకు రక్షణ కల్పించాలి', 'ఎమ్మార్వో, ఎండీవోలకు రక్షణ కల్పించాలి' అని వెల్‌లో, పోడియంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పెద్దపెట్టున నినాదాలు చేస్తూ సభను హోరెత్తించారు)

Yes, Minister for Legislative Affairs.

**శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి) :** అధ్యక్షా, ఈవాళ, రేపు అంతా కూడా official business ఉంటుంది. Demands pass కావాలి, బిల్స్ కూడా పాసవ్వాలి. దాదాపు 12 బిల్స్ ఉన్నాయి. దయచేసి మీరంతా (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) కూర్చుంటే చర్చలో పాల్గొని మీరు మాట్లాడేది మాట్లాడవచ్చు.

(సభ గందరగోళం మధ్య ఆర్థిక మంత్రి గారి ప్రసంగం సాగింది)

అందులో హోం శాఖ డిమాండు కూడా ఉంటుంది. డిమాండ్స్, బిల్స్ పాసవ్వాలి. ఈవాళ heavy business ఉంది. ఇది Government business Sir. Compulsory business పూర్తి చేయాలి. గౌరవసభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాం. వాళ్లు వెళ్లి కూర్చోన్నట్లైతే మనం Government business చేసుకోడానికి అవకాశం ఉంటుంది.

('పోలీస్ కానిస్టేబుళ్లకు రక్షణ కల్పించాలి', 'ఐఏఎస్, ఐపీఎస్‌లకు రక్షణ కల్పించాలి', 'ప్రభుత్వ ఉద్యోగులపై దౌర్జన్యం నశించాలి' అని వెల్‌లో, పోడియంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేస్తూ సభను స్తంభింపచేశారు)

**శ్రీ యరపతినేని శ్రీనివాసరావు (గురజాల) :** అధ్యక్షా, వైసీపి శాసనసభ్యులు మాట్లాడే భాష గానీ, వ్యవహరించే తీరు, ఐఏఎస్, ఐపీఎస్‌లకు రక్షణ కల్పించాలని అంటున్నారు.

('ఇదేమి రాజ్యం... ఇదేమి రాజ్యం... దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం' అని వెల్‌లో, పోడియంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేస్తూ సభను హోరెత్తించారు)

ఆ నైతికహక్కు వీరికి (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) ఉందా అని అడుగుతున్నాను. గత పుష్కరాల సమయంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పోలీసులపై రాజమండ్రిలో మాట్లాడారు. మేము అధికారంలోకి వస్తే పోలీసోళ్ల తాటతీస్తామని మీడియా...

(మైక్ కట్ చేయబడింది)

('బొండా గుండాను అరెస్ట్ చేయాలి' అని ప్రతిపక్ష సభ్యులు పదే పదే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

**మిస్టర్ స్పీకర్ :** దయచేసి కూర్చోండి. ఈరోజు డిమాండ్స్‌కు ఆఖరి రోజు. ప్లీజ్ నా మాట వినండి. Please go back to your seats. తరువాత బిల్స్ ఉన్నాయి.

('కానిస్టేబుళ్లపై దౌర్జన్యం నశించాలి' అని ప్రధాన ప్రతిపక్ష సభ్యులు పదే పదే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం) :** అధ్యక్షా, ఈరోజు మనకు సమయం తక్కువగా ఉంది. ఎలాగైతే రాష్ట్రంలో కరవు ఉందో ఆవిధంగా మాకు అసెంబ్లీలో మాట్లాడడానికి సమయం విషయంలో కరవు ఉంది అధ్యక్షా. ప్రతిపక్ష నాయకుడు గానీ, ప్రతిపక్ష సభ్యులు గానీ డిమాండ్ ఈ ఇష్యూ మీద మాట్లాడడం కాబట్టి..

('ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం, గుండాల రాజ్యం' అని వెల్‌లో, పోడియంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేస్తూ సభకు తీవ్రస్థాయిలో అంతరాయం కల్గించసాగారు)

గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లుగా హోం శాఖ డిమాండ్ ఉంది.

(నినాదాలు కొనసాగింపు)

ఆ హోం శాఖ డిమాండ్‌లో వారు (ప్రతిపక్షంను ఉద్దేశించి) చెప్పవలసింది చెప్పవచ్చు. చెప్పడానికి అవకాశం ఉంది కాబట్టి ఈ సభ సజావుగా సాగించడానికి గౌరవ సభ్యులను, ప్రతిపక్ష నాయకుడిని నేను కోరుతున్నాను.

MR.SPEAKER: Venugopala Reddy garu... దయచేసి కూర్చోండి..

(నినాదాలు కొనసాగింపు)

(ఈ సమయంలో తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గౌరవ సభాపతి గారిని కోరారు)

**శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి):** స్పీకర్ సార్, అతి ముఖ్యమైన డిమాండ్స్ వ్యవసాయం రంగం మీద ఉన్నాయి, బడుగు బలహీన వర్గాలు, Social Welfare, Energy ఏవైతే ప్రజలకు అతి ముఖ్యమైన డిమాండ్స్ మీద చర్చ ఉంది. దయవుంచి, గౌరవ సభ్యులందరికీ బలహీన వర్గాల తరపున, పేదవాళ్ల తరపున వేడుకుంటున్నాం. ఇటువంటి ముఖ్యమైన డిమాండ్స్ వచ్చేటప్పుడు సభలో చర్చ జరగాలి.

(నినాదాలు కొనసాగింపు)

దయవుంచి మీరందరూ (ప్రతిపక్షంను ఉద్దేశించి) సహకరించండి, చర్చల్లో పాల్గొనండి. దయచేసి ప్రభుత్వానికి సహకరించి డిమాండ్స్ యొక్క చర్చల్లో పాల్గొని సహకరించమని మీ ద్వారా ప్రతిపక్ష పార్టీని హృదయపూర్వకంగా వేడుకుంటున్నాం, సహకరించమని కోరుతున్నాం అధ్యక్షా.

(సభ గందరగోళం మధ్య కార్మిక శాఖా మంత్రి గారి ప్రసంగం సాగింది)

(ఈ సందర్భంలో 'సార్.. సార్.. సార్.. మాట్లాడడానికి మైక్ ఇవ్వండి సార్.. సార్.. సార్..' అని వైఎస్సార్ పార్టీ సభ్యులు శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్ పదే పదే గట్టిగా చెబుతూ సభకు అంతరాయం కల్గించసాగారు)

**మిస్టర్ స్పీకర్ :** దయచేసి కూర్చోండి.

(At that juncture, YSRCP Members raised slogans 'We want Justice')

Please be seated.

('తెలుగుదేశం పార్టీ గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలి', 'ఆర్ అండ్ బి ఉద్యోగులకు రక్షణ కల్పించాలి' 'ఆర్ అండ్ బి ఉద్యోగిని కళ్యాణికు రక్షణ కల్పించాలి' అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

**శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు :** చాలా important Bills, Demands ఉన్నాయి. దయవుంచి మీరు (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) సహకరించండి. డిమాండ్స్‌పై మీరు మాట్లాడండి. చర్చల్లో పాల్గొనండి. చివరి మూడు రోజులున్నాయి. ఈరోజు వరకు ఒక్క డిమాండుపై చర్చ జరగలేదు. డిమాండ్స్‌పై చర్చ జరిగితే న్యాయం జరుగుతుందని చాలామంది ప్రజలు ఆలోచిస్తున్నారు. దయవుంచి ఈ మూడు రోజులైనా సరే సహకరించి డిమాండ్స్‌పై చర్చించి ప్రజలకు మేలు జరగడానికి ప్రతిపక్ష పార్టీగా మీ పాత్ర పోషించండి. ఈరోజు సమయం లేదు. ఉదయం నుంచి సభ బాగా జరిగింది. సడన్‌గా మధ్యలో వచ్చారు. ఎందుకొచ్చారో తెలియదు. ఎందుకు ఆ ఇష్యూను తీసుకున్నారో తెలియదు. అసలు పనిచేయడానికి అవకాశం లేకుండా ఉంది. దయవుంచి ఒకసారి ప్రతపక్ష నాయకుడికి ఈ డిమాండ్స్‌పై చర్చించడానికి అవకాశం లేకపోయినా చాలామంది సభ్యులున్నారు. బలహీనవర్గాల వారున్నారు. చర్చల్లో పాల్గొనండి, చాలామంది ప్రజలు చూస్తున్నారు. మీ నాయకుడు ఏమి చెబితే అది వినడం కాదు, ఆయన అవగాహన లేకుండా పనిచేస్తున్నాడు.

('ఆర్ అండ్ బి ఉద్యోగిని కళ్యాణికు రక్షణ కల్పించాలి' అని ప్రతిపక్ష సభ్యులు పదే పదే గట్టిగా నినాదాలు చేయసాగారు)

12 గంటలకు సడన్‌గా వచ్చి సభ జరగకుండా ఈ రకంగా చేయడం భావ్యం కాదు. సహకరించమని, చర్చల్లో పాల్గొనమని మళ్ళీ మళ్ళీ కోరుతున్నాం. నా శాఖకు సంబంధించి ముఖ్యమైన బిల్స్ ఉన్నాయి. వ్యవసాయ శాఖ బడ్జెట్‌ను సపరేట్‌గా పెట్టుకున్నాం.

(అంతరాయం కొనసాగింపు)

దానిపై కూడా చర్చించలేదు. వాటన్నింటిపై చర్చించడానికి మీరందరూ సహకరించాలని కోరుతున్నాం.

(సభ గందరగోళ పరిస్థితిలో ఉండగా కార్మిక శాఖా మంత్రి గారి ప్రసంగం సాగింది)

**మిస్టర్ స్పీకర్ ః** దయచేసి కూర్చోండి. Please go back. అప్పల నాయుడు గారు.

**మ.3.40**

(అప్పటికే వెల్ మరియు పోడియం చుట్టుముట్టిన వైకాపాసభ్యులు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడీల రాజ్యం, సార్.... సార్... అంటూ బిగ్గరగా నినాదాలు చేయసాగారు)

**డా.కొండపల్లి అప్పలనాయుడు (గజపతినగరం)ః** ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజున డిమాండ్స్‌పై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈరోజు మన రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింది. పేద ప్రజల జేబుల నుండి డబ్బు బయటకు తియ్యకుండానే వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులను చేసే విధంగా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది. ప్రభుత్వ హాస్పిటల్స్‌ను పూర్తిగా బలోపేతం చెయ్యడంతోపాటు, స్థానికంగా ఉండే కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు కానీ, పి.హెచ్.సిలను కానీ ఎంతో అభివృద్ధి చెయ్యడం జరిగింది. అలాగే గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఆరోగ్యపరమైన చర్యలన్నింటినీ కూడా ముఖ్యమంత్రిగారి Core Dash Boardకు అనుసంధానం చెయ్యడం జరిగింది.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

ఈ ఏడాది బడ్జెట్లో సుమారు రూ.7 కోట్ల రూపాయలను వైద్య, ఆరోగ్యరంగానికి మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు కేటాయించడం, అంటే సుమారు గత ఏడాది కన్నా 15శాతం ఎక్కువగా వైద్య, ఆరోగ్య శాఖకు కేటాయింపులు జరిగింది. అలాగే వైద్య,ఆరోగ్య రంగంలో అనేకమైన సేవలు చేస్తున్నాం. ఎన్టీ రామారావు వైద్య, సేవా పథకం చూసుకుంటే రెండున్నర సంవత్సరాలలో కోటి ముప్పై లక్షల మంది పేద కుటుంబాలను అన్న సంజీవినిగా మనం ఆదుకోవడం, ఉపయోగపడడం జరిగింది. గతంలో 938 వ్యాధులకు అదనంగా ఒక వంద వ్యాధులను

చేర్చి 1038 వ్యాధులకు వైద్య సహాయం అందించడం జరుగుతుంది. రెండున్నర సంవత్సరాలలో రూ.5,700కోట్లు ఈ పథకంపై తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేసింది.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

అలాగే ఎన్టీఆర్ వైద్య పరీక్షలు. ఈరోజు మనందరికీ తెలుసు. ఏదైనా జబ్బు వచ్చి పేదవాడు ఆసుపత్రికి వెళితే వైద్య పరీక్షలు చేయించుకోవాలంటే చాలా ఖర్చుతో కూడకున్న పని. అలాంటి ఖర్చు లేకుండా ఈరోజు మన ప్రభుత్వం, మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు ఎన్టీఆర్ వైద్య పరీక్షలు పెట్టి అన్ని జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లోనూ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లోనూ, పి.హెచ్.సిలలో కూడా ఈ సదుపాయం అందుబాటులో ఉంచడం వలన పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సరే వాళ్లు ధైర్యంగా ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు కూడా ఉచితంగా చేయించుకుంటున్నారు.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

అలాగే చంద్రన్న సంచార చికిత్సా కేంద్రాలు. ఎక్కడైతే పి.హెచ్.సిలు మారుమూల ఉన్నాయో అక్కడి నుంచి దూరంగా ఉండే మారుమూల పల్లెటూళ్లకు కూడా ఈ గ్రామ వాసులకు వైద్య సదుపాయాలు అందాలని చంద్రన్న సంచార చికిత్స కేంద్రాలను కూడా ఓపెన్ చెయ్యడం జరిగింది. అలాగే National free dialysis programme కూడా పెట్టాం. దానివలన ఈ రాష్ట్రంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వాళ్లందరికీ కూడా ఉచితంగా డయాలిసిస్ కూడా చేస్తున్న ఘనత మన ప్రభుత్వానికే దక్కుతుంది. అధ్యక్షా, ఈరోజు ఒకసారి చూసుకుంటే Mahila Master Health Scheme కూడా ప్రవేశపెట్టాం. మన రాష్ట్రంలో 35ఏళ్లు పైబడిన మహిళలకు ఉచితంగా అన్ని టెస్ట్‌లు చెయ్యడం వలన ఏదైతే cervical cancer కానీ, breast cancer కానీ ఇన్సిడెంట్లు తగ్గాలని Mahila Master Health Scheme కూడా పెట్టడం జరిగిందని మీ ద్వారా అందరికీ తెలియజేసుకుంటున్నాను.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

అధ్యక్షా, తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్. ఈ పథకం ద్వారా మన రాష్ట్రంలో ఇప్పటివరకూ 2,49,000మంది లబ్ధి పొందారు. ఈ తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్ వల్ల ఏదైతే గ్రామీణ ప్రాంతంలో కానీ, గిరిజన ప్రాంతంలో ఉండే వాళ్లందరికీ కూడా institution కి వచ్చి, డెలివరీ కోసం ఆ దగ్గర ఉండే ఆసుపత్రులకు రావడం జరుగుతుంది. దీని మూలంగా మన రాష్ట్రంలో MMR (Maternal mortality rate) రేట్ కూడా తగ్గిందని మీ ద్వారా ప్రజలందరికీ

తెలియజేసుకుంటున్నాను. అలాగే ఈరోజు ఒకసారి చూస్తే, ఇన్ని పథకాలు పెట్టడం వల్ల పేద ప్రజలు ఒక భరోసాతో ఉన్నారు. అలాగే ఒకసారి చూసుకుంటే గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పేదలకు వరం అని చెప్పి ఎన్నో అక్రమాలు, అవినీతి కార్యక్రమాలు చేశారు. ఆరోగ్యశ్రీ అని చెప్పి పేదల తాలుకా డబ్బును కార్పోరేట్ హాస్పిటల్స్‌కి దోచిపెట్టడం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని మీకు తెలియజేసుకుంటున్నాను.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

అలాగే ముఖ్యంగా రాజశేఖర్‌రెడ్డిగారు ఆరోగ్యశ్రీ పెట్టి వేలాది కుటుంబాలను ఆదుకుంటున్నారని ఆరోజు ప్రభుత్వాలు అబద్ధాలు చెప్పారు. ఆరోజు రాజశేఖర్‌రెడ్డిగారి టైంలో NRHM (National Rural Health Mission) నిధుల్ని, రూ.650కోట్ల నిధుల్ని వినియోగించకుండా కేంద్ర ప్రభుత్వానికి పంపించివేయడం జరిగింది. ఇంత గొప్పగా చెప్పుకునే వాటిల్లో ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్య, ఆరోగ్య రంగానికి ఇచ్చింది 3 శాతం మాత్రమే. ఈరోజు మన ప్రభుత్వం మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు బడ్జెట్లో 5 శాతం కేటాయించి దక్షిణాది రాష్ట్రాలలోనే వైద్య రంగానికి ఎక్కువ బడ్జెట్ ఇచ్చిన రాష్ట్రంగా మన రాష్ట్రం ఉందని మీకు తెలియజేసుకుంటున్నాను.

ఏది ఏమైనా MMR (Maternity Mortality Rate) కానీ, IMR (Infant Mortality Rate) తగ్గాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే మన మంత్రివర్యులు శ్రీ కామినేని శ్రీనివాస్ గారు తీసుకున్న నిర్ణయాల వల్ల, ఆయన చేస్తున్న విధానాల వల్ల మన రాష్ట్రంలో MMR, IMR కొంత తగ్గింది. అయినా సరే, మీ ద్వారా సభలో ఉండే అందరినీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. అందరం కలిసి MMR, IMR తగ్గించాల్సిన అవసరం ఉంది. అలాగే వైద్య రంగంలో ఇన్ని innovative గా తీసుకువచ్చినందుకు మన ప్రియతమ ముఖ్యమంత్రిగారికి మనమందరం కూడా కృతజ్ఞతలు చెప్పుకోవలసిన అవసరం ఉందని మీ ద్వారా తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెప్పుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్:** గీత.

**శ్రీమతి మీసాల గీత (విజయనగరం) :** ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు మహిళలు చట్టసభలలోని ఇంత ధైర్యంగా అడుగుపెట్టగలగడానికి కానీ, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయడానికి కానీ, ఆరోజు అన్న, కీర్తిశేషులు నందమూరి తారకరామారావుగారు తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మహిళలకి ఆస్తి హక్కులోని సగభాగం ఇవ్వడం దగ్గర్నుంచి ఆకాశంలో సగం, అవకాశాలలో సగం ఉండేలాగా చేపట్టిన చర్యల నుంచి ఈరోజు వరకూ కూడా కేవలం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మాత్రమే మహిళలకి అన్నిటా కూడా పెద్దపీట

వెయ్యడంతోబాటు మహిళలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజించబడతారు అన్న ఆర్యోక్తిని నిజం చేసేలాగా ఏదైతే మరి గతంలోని ఎక్కువ ఆడశిశువులు ఉండకూడదని చెప్పని అబార్షన్లు జరిగిన పరిస్థితి నుంచి ఈరోజు చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆడశిశువు ఉంటే ఇంటికి మహాలక్ష్మి ఉంటుందనే ఉద్దేశం మార్చే విధంగా చేసిన ఘనత అది మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారికే దక్కుతుందని తెలియజేస్తూ, అధ్యక్షా, గర్భిణీ స్త్రీగా ఉన్నప్పటి నుంచి కూడా తల్లీ కడుపులో శిశువు ఉన్నప్పటినుం। కూడా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండగలిగేలాగా ఆ స్త్రీ చక్కగా, సంతోషంగా ఆ బిడ్డకి జన్మనిచ్చేలాగా పౌష్టికాహారాన్ని ఇవ్వడంతోబాటు ఏదైతే అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయో, అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా గర్భిణీ స్త్రీలకి పౌష్టికాహారాన్ని అందజేస్తూ, ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగే విధంగా, ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేటప్పుడు వాళ్లకి ఎన్టీఆర్ కిట్ ఇవ్వడంతోబాటు వాళ్లకి నగదు మొత్తాన్ని అందజేయడంతోబాటు ఇంటికి తల్లీ, బిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో చక్కగా మంచి ఆహారాన్ని, వాళ్లు ఉండే 24 గంటలసేపు కూడా అక్కడ వాళ్లకి అందజేసి ఇంటికి చక్కగా పంపించడంతోబాటు చిన్నారులని అంగన్‌వాడీ సెంటర్లలో జాగ్రత్తగా చూసేలాగా అంగన్‌వాడీ ఆయాలకి, టీచర్‌లకి కూడా అక్కడ వాళ్లకి జీతాలు పెంచడంతోపాటు మహిళలు అన్నిటా కూడా ఎక్కడా ఏలోటు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈరోజు మన ప్రభుత్వం పనిచేస్తున్న విషయాన్ని తమకి తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

3.50pm

(అప్పటికే వెల్ మరియు పోడియంలోనున్న సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

అంగన్‌వాడీ సెంటర్ల నుంచి ప్రీ స్కూల్‌కు వెళ్లిన పిల్లల దగ్గర నుంచి ఆడపిల్లలు చక్కగా బయటకు వెళ్లి చదువుకోవాలని 8వతరగతి నుంచి 9, 10వ తరగతి వారికి సైకిల్‌ను అందచేయడం జరుగుతుంది. గతంలో మన ప్రభుత్వం ఉన్నప్పుడు ఆడపిల్లలు గ్రామాల నుంచి చక్కగా స్కూల్‌కు వెళ్లి చదువుకునేలా చేయడంతోపాటు ఈరోజు అన్ని స్కూల్స్‌లో కూడా రన్నింగ్ వాటర్ సదుపాయాలు ఏర్పాటు చేసి ఎక్కడ పిల్లలు మరుగుదొడ్లు లేవు కాబట్టి స్కూల్‌కి వెళ్లకుండా ఆగిపోయే పరిస్థితులను అధిగమించేలాగా చేశాం. ఈరోజు చక్కగా ఆడపిల్లందరూ కూడా స్కూల్‌కి వెళ్లి చదువుకునేలా ఆ తరువాత ఇంటర్మీడియట్ నుంచి ఉండే విద్య దగ్గర నుంచి పీజీ చదువుకోవాలంటే కూడా విదేశాలకు వెళ్లే ఆడపిల్లలు చదువుకోడానికి స్కాలర్‌షిప్‌లని అందజేసి వాళ్లను ప్రోత్సహిస్తున్నారు. ఉద్యోగాల్లో కూడా మహిళలు అన్నింటా ముందుండేలా చేయడంతోపాటు, ఇటు రాజకీయంగా కూడా మహిళలు అన్ని విధాలా ఎదిగేలా చేయడంలో మన ప్రభుత్వం ముందుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం,

రౌడి రాజ్యం అంటూ నినాదాలు కొనసాగింపు)

గతంలో డ్వాక్రా సంఘాలను పెట్టడం ద్వారా డ్వాక్రా సంఘ మహిళలు ఎవరైతే ఉన్నారో వాళ్లందరికీ కూడా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింప చేయాలని, డ్వాక్రా సంఘ మహిళలు రూపాయి రూపాయి నెలకు రూ.30లు కూడబెట్టి పరిస్థితి నుంచి ఈరోజు లక్షలాది రూపాయలు లోన్లు తీసుకోవడం దాని ద్వారా వాళ్లు వ్యాపారాలు చేస్తున్నారు. అలాగే గోబల్ మార్కెటింగ్ ద్వారా మహిళలు ఎక్కడకైనా వాళ్ల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేవిధంగా ప్రోత్సహించడం. ప్రతీ మహిళకు 10వేల రూపాయలు నెలకు తక్కువ కాకుండా కుటుంబ ఆదాయం ఉండే విధంగా చేయడంతోపాటు అదేవిధంగా డ్వాక్రా సంఘాల్లో ఉండే ప్రతి మహిళకు పదివేల రూపాయలు పెట్టుబడి నిధి కింద చంద్రన్న పసుపు కుంకుమ, చంద్రన్న చేయూత కింద ఇవ్వడం జరిగింది. మొదట రుణమాఫీ కింద అనుకున్నప్పటికీ కూడా అందరికి సమానంగా ఇవ్వాలి. లోను తీసుకున్న వారు గానీ, లోన్లు తీసుకోనివారు ఎవరైతే ఉన్నారో వాళ్లందరికి ఆడపడుచుల కింద చంద్రబాబు నాయుడు గారు ఒక పెద్దన్న లాగా అందరికి కూడా పెట్టుబడి నిధి కింద ప్రతి ఒక్క మహిళకు 10వేల రూపాయలు ఇచ్చేవిధంగా ఏర్పాటు చేశారు. ఇప్పటికి రెండు వాయిదాల్లో 6వేల రూపాయలు చెల్లించడం జరిగిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు పోలీసు వ్యవస్థపై జరుగుతున్న దౌర్జన్య వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేయసాగారు)

వీటితోపాటు ఆస్తి హక్కుల విషయంలో సమాన వాటాతోపాటు ఈరోజు ఇళ్లు ఇచ్చిన ఆడవాళ్ల పేరు మీదే, ఇంటి లోను ఇచ్చినా ఆడవాళ్ల పేరు మీదే, రేషన్ కార్డు ఇస్తే ఆడవాళ్ల పేరు మీదే, అదేవిధంగా పండగా వచ్చేసరికి ఆడవాళ్లు ఎక్కడైతే ఈసరకులు సరిగ్గా లేవని ఇబ్బందిపడి బాధపడే పరిస్థితులు ఉండకూడదని చంద్రన్న సంక్రాంతి కానుక గానీ, చంద్రన్న రంజాన్ తోఫా గానీ అలాగే క్రిస్మస్ కానుకలు ఇచ్చి ఆ కుటుంబం ఆనందంగా పండుగని జరుపుకొనేవిధంగా చేయడంతోపాటు మరి ఆడవాళ్లు ఇంట్లో గ్యాస్ పొయ్యి మీద వండుకోవడం ఎవరో డబ్బు ఉన్న వాళ్లకు మాత్రమే పరిమితం కాకుండా, వాళ్లు సొంత పొయ్యిలమీద వండుకునే విధంగా చెయ్యడానికి దీపం పథకం పెట్టి మొత్తం ఎవరైతే రాష్ట్రంలో ఉన్నారో ఆ మహిళలందరికి కూడా గ్యాస్‌స్టౌలు అందేవిధంగా 02-06-2017నాటికి పూర్తి చేయడానికి సంకల్పించిన విషయాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు కానిస్టేబుళ్లకు రక్షణ కల్పించాలి, ఎమ్మార్వోలకు రక్షణ కల్పించాలి, అధికారులపై నిర్లక్ష్య వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేస్తు సభకు అంతరాయాన్ని కలుగజేశారు)

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్.

**శ్రీమతి మీసాల గీత:** అధ్యక్షా, ఈరోజు ఎవరైతే 35సంవత్సరాలు దాటిన మహిళలు ఉన్నారో వాళ్ల కుటుంబ ఆర్థిక పరిస్థితుల బాగోలేక అనారోగ్యాలు పాలై check-up చేయించకుండా ఉంటారో , ఈరోజు చంద్రబాబునాయుడుగారు ఆ ఇంటికి పెద్దన్నలాగా మొత్తం వాళ్లందరికి కూడా ఫ్రీ చెకప్ చేయించుకోడానికి అవకాశం కల్పించారు.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు "రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి", "మీరు ఎందుకు భయపడుతున్నారు సార్ అని వినబడింది")

అదేవిధంగా వారందరికీ ఆర్థిక భరోసా అందించే విధంగా లక్షలాది రూపాయలు లోన్లు ఇస్తున్నారు. ఈరోజు ఎవరైతే ఆడపిల్లలు ఉన్నారో వాళ్లందరిని ప్రోత్సహించడానికి ఏవేవి రుణసదుపాయాలు కావాలంటే వాటిన్నింటిని ఏర్పాటు చేస్తున్నారు.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు వుయ్ వాంట్ జస్టిస్ అనే నినాదాలతోపాటు చప్పట్లు కొడుతూ సభకు అంతరాయాన్ని కలిగించసాగారు)

ఈరోజు అన్నింటా ఆడవాళ్లను ముందు ఉండేలా చేయాలని, గతంలో ఎవరైతే వితంతువులు ఉన్నారో వాళ్లకు పెన్షన్లు ఇస్తామని చెప్పుకున్నారు. చాలా తక్కువ మందికి రెండు వందల రూపాయలు పెన్షన్లు వాళ్లు ఇచ్చారు. ఈరోజు ఆంధ్రరాష్ట్రంలో ఎవరైతే వితంతువులు ఉన్నారో వాళ్లందరికి వెయ్యి రూపాయల పెన్షన్లు ఇస్తున్నారు. ఆడవాళ్లకు పెన్షన్లు ఇస్తున్న విషయాన్ని తెలియజేస్తూ ఆనాడు గానీ, ఈనాడు గానీ ఏనాడైనా గానీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మాత్రమే స్త్రీ మహిళా శిశు సంక్షేమం కోసం కట్టుబడి ఉండటం గానీ, పాటు పడటం గానీ వాళ్ల అభిమానం చూరగొనడం గానీ చేయగలిగే పార్టీ, ప్రభుత్వం ఉన్నదంటే అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వం, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారే అని తెలియజేస్తున్నాను.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం, రౌడి రాజ్యం" అంటూ నినాదాలు కొనసాగింపు)

ఇటువంటి ప్రభుత్వం అన్ని విషయాల్లో మహిళలకు అండగా నిలబడాలని, వాళ్ల తాలుకా మద్దతును చంద్రబాబు నాయుడుగారికే ఎప్పుడూ ఇచ్చేవిధంగా ఈరోజు మహిళా సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.2100కోట్లు ప్రవేశపెట్టి మహిళలకు ఈ ప్రభుత్వం అన్నింటా పెద్దపీట వేసి, చిత్తశుద్ధితో పని చేస్తున్నదనే దానికి ఇది ఒక ఉదాహరణ అని చెబుతున్నాను. మహిళా సంక్షేమం గురించి బడ్జెట్‌లో మాట్లాడానికి అవకాశం ఇచ్చినందుకు మరొక్కసారి తమరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**MR. SPEAKER:** Reply by the Minister, Ayyanna Patrudu Garu.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు "రక్షణ కల్పించాలి అధికార యంత్రాంగానికి, రక్షణ కల్పించాలి రాష్ట్రంలో శాంతి భద్రతలకు అంటూ నినాదాలు చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్..

**శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం):** అధ్యక్షా, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ తరపున తెలుగుదేశం ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ డిమాండ్ మీకు తెలుసు... ఈ డిమాండ్ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న 13వేల పంచాయతీలను బలోపేతం చేయడానికి ఇవాళ కేంద్రప్రభుత్వం ఇస్తున్న 14వ ఆర్థిక సంఘం నిధులను గత రెండు సంవత్సరాల్లో రూ.2,397.79 కోట్లు గ్రామ పంచాయతీలకు నేరుగా విడుదల చేయడం జరిగింది. అదేవిధంగా 2017-18వ సంవత్సరంలో 1,686కోట్ల 85 లక్షల రూపాయలు సమకూర్చడం జరిగింది. మన రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు కూడా ఇవ్వడం జరిగింది. గ్రామ పంచాయతీల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం ప్రజలకు నేరుగా అన్ని రకాల సేవలు అందించేలా చూడడం మరియు 100శాతం మరుగుదొడ్లు సాధించే గ్రామాలను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తించి మొదటి రెండు సంవత్సరాలకు మూడు అవార్డులు అందజేయడం జరిగింది. దీనికోసం 2017-18 బడ్జెట్‌లో 6కోట్ల 50లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక సంఘం గ్రాంట్‌లు. పంచాయతీరాజ్ ఆస్తుల నిర్వహణ కోసం మరియు కేపిటల్ పనుల కోసం గడచిన మూడు సంవత్సరాల్లో మొత్తం ఐదు వందల ఇరవై ఐదు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. అదేవిధంగా రాబోయే సంవత్సరంలో 2017-18 ఆర్థిక సంవత్సరానికి 175కోట్ల రూపాయలు కేటాయించామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. అదేవిధంగా రాష్ట్రంలో ఏ పంచాయతీలు ఐతే ఏకగ్రీవంగా ఎన్నిక అవుతాయో ఆ పంచాయతీలకు బహుమతులు ఇవ్వాలని చెప్పి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేయసాగారు)

2013వ సంవత్సరంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామపంచాయతీలు ప్రోత్సాహక అవార్డులు ఇస్తామని చెప్పి గత ప్రభుత్వంలో హామీ ఇచ్చి ఆ హామీలను నిలబెట్టులేకపోయింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏకగ్రీవంగా ఎన్నికైన 1862గ్రామపంచాయతీలకు 129కోట్ల 89లక్షల రూపాయలు విడుదలచేయడం జరిగింది. అదేవిధంగా రాబోయే సంవత్సరాల్లో 5 పంచాయతీలకు 35 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. అదేవిధంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మున్సిపాలిటిలన్నింటిలో కూడా ఎల్ఈడి లైట్స్ వేయడం జరిగింది. అదేవిధంగా చంద్రబాబునాయుడు గారు ఈ 13వేల పంచాయతీల్లో కూడా ఎల్ఈడి లైట్స్ వేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం ఈ బడ్జెట్‌లో నూతన సంవత్సరంలో గ్రామ పంచాయతీలకు కూడా ఎల్ఈడి లైట్స్ వేయాలని కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. చాలా సంతోషకరమైనటువంటి వార్త ఏమిటంటే, మన రాష్ట్రానికి

ప్రధానమంత్రిగారి చేతుల మీదుగా పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్‌కు జాతీయ అవార్డు ఇవ్వడం జరిగింది. (అధికార పక్షసభ్యులు బల్లలు చరిచారు) జాతీయ అవార్డు కూడా మొన్న లాస్ట్ టైం నేను 24-04-2016లో జంషడ్‌పూర్‌లో నేనే స్వయంగా వెళ్లి కేంద్రంలో ఉన్న ప్రధాన మంత్రిగారి చేతుల మీదుగా బహుమతి కూడా తీసుకున్న విషయం కూడా తెలుసు. ఆ విధంగానే అన్ని అవార్డులు కూడా మన రాష్ట్రానికి వస్తున్నాయి. పోయిన సంవత్సరమంటే ఈ రన్నింగ్ సంవత్సరంలో పంచాయతీ రాజ్ శాఖకు జాతీయస్థాయిలో ఒకేసారి మూడు భాగాల్లో 12జాతీయ అవార్డులు వచ్చిన సంగతి కూడా ఈరోజు మీ అందరికి సంతోషంగా మనవి చేస్తున్నాను.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం,
రౌడి రాజ్యం అంటూ నినాదాలు కొనసాగింపు)

అంతేకాదు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా మన గ్రామాల్లో ఉన్న అన్ని రోడ్లకి కూడా కార్యక్రమాలు చేస్తున్నామని మీకు తెలుసు. సిఆర్ఆర్ గ్రాంట్ అనే ఒకటి ఉంది. ఈ గ్రాంట్ ద్వారా ఫస్ట్‌లో ఉన్న మట్టి కంకర రోడ్లు, తారు రోడ్లు పెట్టడం కోసం ఈ కార్యక్రమాలను ఉపయోగించడం జరుగుతుంది. గత 3సంవత్సరాల్లో 357కోట్ల 38లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. రాబోయే కొత్త సంవత్సరంలో 2017-18 420కిలోమీటర్లు వేయడానికి గాను మరి 221 కోట్ల రూపాయలు కేటాయించడమైందని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అలాగే ఎన్ఆర్ఐజిపి స్థాయిని పెంచడం. ఎన్ఆర్ఐజిపి పథకం కింద ఏవైతే రోడ్లు ఉన్నాయో ఆ రోడ్లును అప్‌గ్రేడ్ చేయడం కోసం గడచిన మూడు సంవత్సరాల్లో ఈపథకం కింద 135కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.

**సా.4.00**

అదే విధంగా నాబార్డ్, ఆర్ఐడిఎఫ్ కింద గ్రామీణ ప్రాంతాలలో మౌలికసదుపాయాలు కల్పించడంకోసం వ్యవసాయ మార్కెట్లకు రైతులు తమ ఉత్పత్తులకు తీసుకెళ్లడానికి, ఆసుపత్రులకు, విద్యాకేంద్రాలకు త్వరగా వెళ్లడానికి రోడ్లు వేయడం కోసం గత మూడు సంవత్సరాలలో ఈ పథకం కింద రూ.70.04కోట్లు కేటాయించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రివర్యులు రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రాలకు, పంచాయతీ కేంద్రాలకు రహదారి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో నాబార్డు రుణ సహాయంతో గత రెండు సంవత్సరాలలో 236 రోడ్లు, నాలుగు వంతెనలు నిర్మించడానికి రూ.360.78కోట్లు మంజూరు చేయడం జరిగింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 105 కి.మీ రోడ్లు వేయడానికి రూ.47కోట్లు కేటాయించడం జరిగింది. అదే విధంగా రాష్ట్రంలో 15 మండల పరిషత్ భవనాల నిర్మాణంకోసం రూ.10.17కోట్లు కేటాయించడం జరిగింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో అందుకోసం రూ.25కోట్లు కేటాయించడం జరిగింది.

అలాగే పిఎంజిఎస్‌వై కింద గత మూడు సంవత్సరాలలో రూ.914కోట్ల ఖర్చుతో 2,117 కి.మీ. రోడ్లు వేయడం జరిగింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో300 కి.మీ. వేయడాన్ని లక్ష్యంగా పెట్టుకొని అందుకోసం

రూ.502.03కోట్లు కేటాయించడం జరిగింది. గ్రామీణ రోడ్ల నిర్వహణకు ఎంఆర్ఆర్ గ్రాంటు కింద గత మూడు సంవత్సరాలలో రూ.212.69కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 325 కి.మీ.రోడ్ల నిర్వహణకు గాను రూ.111.26కోట్లు కేటాయించడం జరిగింది. ఆర్ఐడిఎఫ్ కింద గత మూడు సంవత్సరాలలో రూ.217.39కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అసంపూర్తిగా ఉన్న 45 వంతెనలు గుర్తించి వాటిని పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావడంకోసం 2015-16లో రూ.30కోట్ల ఖర్చుతో వంతెనలు పూర్తిచేయడానికి నిధులు కేటాయించడం జరిగింది. అలాగే రాబోయే సంవత్సరంలో 2017-18లో రూ.80.59కోట్లు దీనికోసం కేటాయించడం జరిగింది. అన్ని గ్రామాలలో సిసి రోడ్లు వేయాలని చంద్రబాబు నాయుడుగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. వారి నిర్ణయం 13, 14 ఆర్థిక సంఘాల గ్రాంటుతో కలిపి 2016-17లో 5,000 కి.మీ లక్ష్యంగా పెట్టుకొని గత సంవత్సరం 4,500 కి.మీ. పూర్తి చేశాం. ఈ సంవత్సరం 5,000 కి.మీ. వేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటికి 5105 కి.మీ. సిసి రోడ్లు వేయడం జరిగింది. రాబోయే సంవత్సరం 5,000 కి.మీ. సిసి రోడ్లు వేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.

పంచాయతీరాజ్ పునర్నిర్మాణం కింద 2017-18లో 95 కి.మీ. రోడ్లు నిర్మించడానికి రూ.25కోట్లు కేటాయించడం జరిగింది. ఇటీవల చంద్రబాబు నాయుడుగారితో సమావేశమై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎయిడెడ్ ప్రాజెక్టుల నుంచి కొన్ని ప్రత్యేక గ్రాంట్లు తీసుకొచ్చి రాష్ట్రంలో 4,282 గ్రామాలను గుర్తించి వాటిలో 7,732 కి.మీ. రహదారి సౌకర్యం కల్పించాలని నిర్ణయించడం జరిగింది. దీనికోసం ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టు కింద రూ.4,234 కోట్లు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా అందుకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించడం జరిగింది. ఈ మొత్తం వచ్చిన వెంటనే సుమారు 7732 కి.మీ రోడ్లు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మన రాష్ట్రంలో ఎపుడో నిర్మించిన బి.టి. రోడ్లను మరమ్మతు చేయడానికి కూడా నిర్ణయం తీసుకున్నాం. 78,282 రోడ్లను ప్రాధాన్యతాక్రమంలో ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని మండలంలోని బి.టి.రోడ్లకు మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది.

గ్రామీణ నీటిసరఫరా విభాగం కింద గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు తాగునీరు ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకున్నాం. ఈ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో 520 సిపిడబ్ల్యు పథకాలు గానీ, 32, 886 పిడబ్ల్యుడి పథకాలు గానీ, 2,09,180 చేతి పంపుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు తాగునీరు అందిస్తున్నాం. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో నీటిసరఫరా ప్రాజెక్టు కింద గత రెండు సంవత్సరాలలో విశాఖపట్నం, కడప, ప్రకాశం జిల్లాలలో రూ.342కోట్ల ఖర్చుతో 691 తాగునీటి పథకాలను చేపట్టాం. వాటిలో 658 పథకాలు పూర్తయ్యాయి. వాటి ద్వారా 8,71,000 మందికి తాగునీటి సదుపాయం కల్పించడం జరిగింది. గత సంవత్సరంలో రూ.50కోట్లు కేటాయించాం. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.42.89కోట్లు కేటాయించడం

జరిగింది. గత మూడు సంవత్సరాల రాష్ట్రంలో రూ.980.16కోట్లతో 3141 సిపిడబ్ల్యు, ఎస్‌పిడబ్ల్యు పథకాలను పూర్తిచేయడం జరిగింది. 2017-18లో ఆ పథకంకోసం రూ.336.66కోట్లు ప్రతిపాదించడం జరిగింది.

ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద రాష్ట్రంలో రెండు రూపాయలకే 20 లీటర్ల తాగునీరు ఇవ్వాలని నిర్ణయించి ఈ పథకాలను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ పథకాలను ముందుకు తీసుకెళ్లడానికి 2016-17లో రూ.22.76కోట్లు కేటాయించడం జరిగింది. అలాగే 2017-18లో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కోసం రూ.100కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అలాగే సిపిడబ్ల్యు పథకాల నిర్వహణ కోసం 2016-17లో రూ.200కోట్లు కేటాయించడం జరిగింది. దీనితో నిరాటంకంగా తాగునీటి సరఫరా చేస్తున్నాం.

2017-18లో స్పెషల్ డెవలప్‌మెంట్ పథకం కింద రూ.72.72కోట్లు కేటాయించడం జరిగింది. దీనివలన పాడైపోయిన పైప్‌లైన్ గానీ, మోటారు గానీ మరమ్మతుకు, ఫిల్టర్ బెడ్స్ నిర్వహణకు కేటాయించడం జరిగింది. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వ సహకారంతో 1125 సోలారు పంపుసెట్లకు రూ.55కోట్లు కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా ఇచ్చింది. దీనితో సోలార్ పంపుసెట్లతో ట్యాంకులను ఏర్పాటుచేసి అనేక గ్రామాలకు నీరివ్వడం జరిగింది. రాబోయే సంవత్సరంలో వెయ్యి సోలార్ పంపుసెట్లు పెట్టాలని నిర్ణయించగా కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. అదే విధంగా విశాఖపట్నం జిల్లా పాడేరు గిరిజన ప్రాంతంలోని 125 గ్రామాలకు రూ.10కోట్లతో గ్రావిటీ కింద మంచినీటి పథకాల నిర్వహణకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టు కింద రాయలసీమ ప్రాంతానికి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరుతోబాటు మిగిలిన జిల్లాలలో తాగునీటికి చాలా ఇబ్బందిగా ఉంది. చంద్రబాబునాయుడుగారు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారంకోసం రూ.4500కోట్లు విదేశీ రుణం కోరడం జరిగింది. కేంద్రం అందుకు అంగీకరిచింది. ఆ నిధులు వచ్చిన వెంటనే రాష్ట్రంలో తాగునీటిని అందించడంకోసం నిర్ణయం తీసుకున్నాం. దానిని కూడా త్వరలోనే అమలుచేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా 2017-18లో రూ.514.88 కోట్లు కేటాయించడం జరిగింది. 2017-18లో 3000 గ్రామాలను ఓడిఎఫ్ గ్రామాలుగా ప్రకటించడం జరుగుతుంది. కావున పంచాయతీరాజ్ శాఖ డిమాండ్‌ను ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా మీద్వారా సభను కోరుతున్నాను.

**4.10 pm**

(పోడియం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులు అరుస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు:** అధ్యక్షా, వ్యవసాయ మరియు అనుబంధ రంగ డిమాండ్స్ మీద గౌరవ సభ్యులు రామనాయుడు గారు, విశ్వేశ్వరరెడ్డి గారు, విష్ణుకుమార్ రాజు గారు, రాజన్నదొర గారు మాట్లాడటం జరిగింది. వాళ్లందరూ చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో వ్యవసాయ, అనుబంధ రంగాలను ప్రైమరీ సెక్టార్‌లో పెట్టి, ప్రాథమిక రంగాల మిషన్‌గా ఏర్పాటు చేసి వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చే ప్రయత్నం

జరుగుతుంది. దానిలో భాగంగానే వ్యవసాయంలో భూసార పరీక్షలను నిర్వహించడంలో గానీ, ఎక్కడైనా లోపం ఉంటే దానికి మైక్రో న్యూట్రియంట్స్ ఈ దేశంలోనే ఏ రాష్ట్రంలో జరగని విధంగా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుంది. ఎందుకంటే భూమి ఆరోగ్యంగా ఉంటే భూమి దిగుబడి ఎక్కువ ఇచ్చే దానికి శాస్త్రవేత్తలు జరిపిన సమాచారం మేరకు 10 నుంచి 15 శాతం దిగుబడులు పెరుగుతాయని శాస్త్రజ్ఞుల సలహా మేరకు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఈమేరకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని మీకు తెలియచేస్తున్నాను. గతంలో ఎప్పుడూ విత్తనాలకు, ఎరువులకు కొరత ఉండేది. చంద్రబాబు గారి ప్రభుత్వం వచ్చాక ఎక్కడా విత్తనాల కొరత లేదు. ఎరువులకు కొరత లేదు. గతంలో ఎప్పుడూ ఒక బస్తాకు రెండు లాఠీ దెబ్బలు ఉచిత మనే విధానం 10 సంవత్సరాలు కొనసాగింది.

చంద్రబాబు గారి ప్రభుత్వం వచ్చిన తరువాత విత్తనాలకు, ఎరువులకు కొరత లేకుండా ముందుకు వెళు తున్నది. క్వాలిటీ ఎరువులు, క్వాలిటీ విత్తనాలు సరఫరా చేయడం జరుగుతోంది. ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మితే వాళ్ల మీద కేసులు పెట్టి జైళ్లలో పెట్టడం జరుగుతుంది. అవినీతికి తావు లేకుండా, నకిలీలకు తావు లేకుండా అటు వంటి వాళ్లను పారిపోయే విధంగా చేయడం జరిగింది. ఫార్మ్ మెకనైజేషన్ విషయంలో పెద్ద యెత్తున మార్పులు తీసుకుని రావడం జరిగింది. ఫార్మ్ మెకనైజేషన్ విషయంలో కూడా కోరుకున్న వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరుగుతుంది.

("రక్షణ కల్పించాలి, రక్షణ కల్పించాలి – తెలుగుదేశం పార్టీ నుంచి అధికారులకు రక్షణకల్పించాలి"

"తెలుగుదేశం నాయకుల బారి నుంచి అధికారులకు రక్షణ కల్పించాలి",

"ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి" , "ఐ.పి.ఎస్. మీద దౌర్జన్యం నశించాలి", "పోలీసులకు రక్షణ కల్పించాలి, "ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలి", "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – దోపిడి రాజ్యం, దొంగల రాజ్యర్గం, "ఉద్యోగులపై దాడులు నశించాలి" అని పోడియం వద్ద, వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు నినా దాలు చేస్తూ సభకు అంతరాయం కలిగిస్తూనే ఉన్నారు)

MR. SPEAKER: Now, the question is that the cut motion numbers 1-166 are before the House.

(Pause)

The motion was negatived and the cut motions were lost.

Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs.129,70,31,000/- under Demand No.I (1) – State Legislature.

"That the Government be granted a sum not exceeding Rs. 12,24,26,000/- under Demand No.II (2) – Governor and Council of Minister."

"That the Government be granted a sum not exceeding Rs.828,44,95,000/- under Demand No. III (3) – Administration of Justice."

"That the Government be granted s sum not exceeding Rs,415,40,33,000/- under Demand No.IV (4) – General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs.2948,90,47,000/- under Demand No.V (5) – Revenue, Registration and Relief."

"That the Government be granted a sum not exceeding Rs.411,82,10,000/- under Demand No. VI (6) – Excise Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 410,80,91,000/- under Demand No.VII (7) – Commercial Taxes Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 191,38,82,000/- under Demand No. VIII (8) – Transport Administration."

"That the Government be granted a sum not exceeding Rs.23585,19,55,000/- under Demand No.IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

"That the Government be granted a sum not exceeding Rs.5221,31,95,000/- under Demand No.X (10) – Home Administration."

"That the Government be granted a sum not exceeding Rs.3994,92,02,000/- under Demand No.XI (11) – Roads and Buildings."

"That the Government be granted a sum not exceeding Rs.19152,44,21,000/- under Demand No.XII (12) – School Education."

"That the Government be granted a sum not exceeding Rs.2391,04,92,000/- under Demand No.XIII (13) – Higher Education.

"That the Government be granted a sum not exceeding Rs. 765,00,14,000/- under Demand No.XIV (14) – Technical Eduation."

"That the Government be granted a sum not exceeding Rs.1039,58,81,000/- under Demand No.XV (15) – Sports and Youth Services."

"That the Government be granted a sum not exceeding Rs.7020,63,25,000/- under Demand No.XVI (16) – Medical and Health."

"That the Government be granted a sum not exceeding Rs. 5207,44,62,000/- under Demand No.XVII (17) – Municipal Administration and Urban Development.

"That the Government be granted a sum not exceeding Rs.1456,55,18,000/- under Demand No.XVIII (18) – Housing".

"That the Government be granted a sum not exceeding Rs.151,48,9200/- under Demand No.XIX (19) – Information and Public Relations."

"That the Government be granted a sum not exceeding Rs.432,06,42,000/- under Demand No.XX (20) – Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs.3692,43,56,000/- under Demand No.(21) – Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 1815,32,87,000/- under Demand No. XXII (22) – Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.5013,50,36,000/- under Demand No. XXIII (23) – Backward Classes Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.840,25,54,000/- under Demand No. XXIV (24) – Minority welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 1773,05,10,000/- under Demand No.XXV (25) – Women, Child and Disabled Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.147,54,69,000/- under Demand No.XXVI (26) – Administration of Religious Endowments".

"That the Government be granted a sum not exceeding Rs.7216,03,74,000/- under Demand No.XXVII (27) – Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs.1394,47,91,000/- under Demand No.XXVIII (28) – Animal Husbandry and Fisheries."

"That the Government be granted a sum not exceeding Rs.3853,68,59,000/- under Demand No.XXIX (29) – Forest, Science, Technology and Environment.

"That the Government be granted a sum not exceeding Rs. 174,39,30,000/- under Demand No.XXX (30) – Co-Operation."

"That the Government be granted a sum not exceeding Rs. 6690,68,80,000/- under Demand No.XXXI (31) – Panchayat Raj."

**4.20pm**

"That the Government be granted a sum not exceeding Rs.14530,67,83,000/- under Demand No. XXXII (32) – Rural Development."

"That the Government be granted a sum not exceeding Rs. 11868,67,64,000/- under Demand No.XXXIII (33) – Major and Medium Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs. 898,77,46,000/- under Demand No. XXXIV (34) – Minor Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs. 4318,19,03,000/- under Demand No. XXXV (35) – Energy."

"That the Government be granted a sum not exceeding Rs. 2085,96,11,000/- under Demand No.XXXVI (36) – Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs.370,45,59,000/- under Demand No. XXXVII (37) – Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs.3511,64,65,000/- under Demand No. XXXVIII(38)- Civil Supplies Administration."

"That the Government be granted a sum not exceeding Rs.364,47,77,000/- under Demand No.XXXIX (39) – Information Technology and Communications."

"That the Government be granted a sum not exceeding Rs.1,56,57,000/- under Demand No.XL (40) – Public Enterprises."

(Pause)

The motion was adopted and the demands were granted.

Now, presentation of Supplementary Estimates of Expenditure for the year 2016-2017, presented by the Minister for Finance, Planning & Legislative Affairs.

**SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR THE YEAR 2016-2017:**

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE, PLANNING & LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.28215,57,78,000/- for further expenditure in the year 2016-17 as per the Heads of Demands shown in the notice date 24th March, 2017."

MR.SPEAKER: Motion moved. Any discussion on Supplementary Estimates of Expenditure for 2016-2017?

(No participation from the Members)

Now the question is:

"That the Government be granted a sum not exceeding Rs.28215,57,78,000/- for further expenditure in the year 2016-17 as per the Heads of Demands shown in the notice date 24th March, 2017."

(Pause)

The motion was carried and Supplementary Estimates for 2016-17 were granted.

Now, we will take up the Bills.

**1. <u>THE ANDHRA PRADESH ENERGY UNIVERSITY BILL, 2017.</u>**

SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS (On behalf of Chief Minister): Sir, I beg to move:

"That the Andhra Pradesh Energy University Bill, 2017 be taken into Consideration."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Energy University Bill, 2017 be taken into Consideration."

(Pause)

The Motion was adopted and the Bill was Considered.

**I shall now put the Clauses to vote.**

**There are no amendments to Clauses 2 to 43, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.**

Now, the question is:

"That Clauses 2 to 43, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the bill"

(Pause)

The Motion was adopted and Clauses 2 to 43, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the bill.

SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS (On behalf of Chief Minister): Sir, I beg to move:

"That the Andhra Pradesh Energy University Bill, 2017 be passed".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Energy University Bill, 2017 be Passed".

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

**2. <u>The ANDHRA PRADESH MARITIME BOARD BILL, 2017.</u>**

SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS (ON BEHALF OF CHIEF MINSITER): Sir I beg to move:

"That the Andhra Pradesh Maritime Board Bill, 2017 be taken into Consi deration".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Maritime Board Bill, 2017 be taken into Consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**I shall now put the Clauses to vote, there are no amendments to Clauses 2 to 126, Clause 1, Enacting Formula and Long Title.**

MR.SPEAKER: Now, the question is:

"That Clauses 2 to 126, Clause 1, Enacting Formula and Long Title do stand part of the bill"

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 126, Clause 1, Enacting Formula and Long Title were added to the bill.

SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS(On behalf of Chief Minister): Sir, I beg to move:

"That the Andhra Pradesh Maritime Board Bill, 2017 be Passed".

Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Maritime Board Bill, 2017 be Passed".

(Pause)

The Motion was adopted and the Bill was passed.

**3. <u>THE ANDHRA PRADESH LOGISTICS UNIVERSITY BILL, 2017.</u>**

SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS (On behalf of Chief Minister): Sir, I beg to move:

"That the Andhra Pradesh Logistics University Bill 2017 be taken into consideration".

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Logistics University Bill 2017 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was Considered.

Now, discussion on the Bill.

**శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (విశాఖపట్టణం సౌత్)**: అధ్యక్షా, మన దేశంలో మొదటి లాజిస్టిక్స్ యూనివర్శిటీ కాకినాడలో పెట్టడమనేది ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని చెప్పుకోవచ్చు.

**4.30 p.m.**

అధ్యక్షా, ఏదైతే పెట్రొలియం యూనివర్శిటీ కాకినాడ పట్టణానికి దూరం అయిందని తూర్పు గోదావరి జిల్లా ప్రజలు చాలా నిరాశకు గురైనారో, ఆ సమయంలో ఆంధ్ర రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాటిచ్చిన ప్రకారమే తూర్పు గోదావరి జిల్లాకు లాజిస్టిక్ యూనివర్శిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంటున్నట్టుగా ప్రకటించడం జరిగింది.

(ఆ సమయంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ కె.శ్రీధర్ రెడ్డి, పెద్దిరెడ్డిగారి రామచంద్రా రెడ్డి, సి.హెచ్.రామచంద్రారెడ్డి, పి. అనిల్ కుమార్, కోన రఘుపతి, కె.సంజీవయ్య, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వై. ఐజయ్య, ఆదిమూలపు సురేష్, బుగ్గన రాజేంద్రనాథ్, బి.ముత్యాల నాయుడు, డా.గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, శ్రీమతి గౌరు చరితా రెడ్డి, శ్రీమతి వి.కళావతి, శ్రీమతి గిడ్డి ఈశ్వరి, శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి, శ్రీమతి వి.రాజేశ్వరి, సర్వశ్రీ కె.శ్రీనివాసులు, జె. వెంకటరెడ్డి, సి.హెచ్. జగ్గి రెడ్డి తదితరులు పోడియం వద్ద నిల్చొని "ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, బోండా రాజ్యం" "ప్రభుత్వోద్యోగులపై దాడులు నశించాలి" "పోలీస్ కానిస్టేబుల్‌పై దాడిని ఖండించాలి" "ప్రభుత్వోద్యోలకు రక్షణ కల్పించాలి" "ఇదేమి రాజ్యం గుండా రాజ్యం బోండా రాజ్యం" "కానిస్టేబుల్స్‌కు రక్షణ కల్పించాలి" "కానిస్టేబుల్స్‌కు పచ్చ చొక్కాల నుండి రక్షణ కల్పించాలి" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

ఆ యూనివర్శిటీ ఏర్పాటును సుమారు రూ. 350.00 కోట్ల ఖర్చుతో ఏర్పాటుచేయాలని, అందులో 50% నిధులను Union Ministry of Shipping ద్వారా ఏర్పాటుచేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇదొక స్పెక్ట్రమ్‌గా చెప్పుకోవచ్చు. ఇది ముఖ్యంగా లాజిస్టిక్ హబ్‌కు గానీ, షిప్పింగ్‌కు గానీ, ఎయిర్ లాజిస్టిక్‌కు గానీ, ట్రాన్స్‌పోర్టేషన్ గానీ, వేర్ హౌస్ మేనేజ్‌మెంట్ తదితరవాటికి ఒక స్పెక్ట్రమ్‌గా తయారుచేసుకోవడమే గాకుండా ఈ యూనివర్శిటీలో ప్రతి సంవత్సరం కూడా సుమారు 1400 మంది professionals ను తయారుచేసుకుని వారిని ఉన్నత స్థానాలకు పంపించేందుకు ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. ఆ యూనివర్శిటీనందు బి.టెక్, ఎం.టెక్, ఎం.బి.ఎ. వంటి కోర్సులతో పాటు ఇతర ఎగ్జిక్యూటివ్ కోర్సుల నందు 2018-19 వ సంవత్సరం నుంచి అడ్మిషన్లు కల్పించడమే గాకుండా 2020 వ సంవత్సరం నుంచి ముఖ్యంగా పి.హెచ్.డి. కోర్సును కూడా ప్రవేశపెట్టాలనేదే ప్రభుత్వ సంకల్పం.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

అందులో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తోందనే విషయాన్ని నేను మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఈరోజున ముఖ్యంగా trained persons కు డిమాండ్ మన రాష్ట్రంలో ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. గతంలో భారతదేశానికి వచ్చినటువంటి అమెరికా దేశపు మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ గారు గానీ, బిల్‌గేట్స్ గానీ ఆనాడు మన ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని యూనివర్శిటీని సందర్శించడం జరిగింది. హైదరాబాద్ లాంటి ముఖ్య నగరాల్లోని యూనివర్శిటీలను సందర్శించిన తరువాత ఆ మేధావులు ఒక మాట అన్నారు.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యూనివర్శిటీలు చాలా చక్కనైన యూత్‌ని ఎన్‌లార్జ్ చేస్తుందని, ఎడ్యుకేషన్ హబ్‌గా ఆంధ్రరాష్ట్రం పేరొందుతోందని కూడా వారు చెప్పడం జరిగింది. Andhra Pradesh is having inexhaustible pool of talent. Hyderabad is having in congenial environment, where such talents can please pinnacle of glory. అంటే, అటువంటి అదృష్టం మళ్లీ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత మళ్లీ ఈరోజునే ఆ కల నెరవేరబోతోంది. ఎందుకంటే, గౌరవ ముఖ్యమంత్రి గారి కల ఏమిటంటే, మన ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యంగా ఒక ఎనర్జీ యూనివర్శిటీ ఏర్పాటు జరగాలని, వాటర్ యూనివర్శిటీ రావాలని, హాస్పిటాలిటి యూనివర్శిటీ రావాలని, ఆక్వాకల్చర్ యూనివర్శిటీ రావాలని, లాజిస్టిక్స్, స్పోర్ట్స్ యూనివర్శిటీ మరియు పెట్రోలియం యూనివర్శిటీ ఏర్పాటు జరగాలని ఏదైతే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కల గన్నారో అవన్నీ ఈరోజున ఒక్కొక్కటి కార్యరూపం దాలుస్తున్నాయనే విషయాన్ని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

ముఖ్యంగా మన ఆంధ్ర రాష్ట్రం నుంచి వచ్చిన ఎంతో మంది మహానీయులు, ముఖ్యంగా చెప్పాలంటే Sri Sundar Pichai గారు Google C.E .O.గా ఈరోజున ఉన్నారంటే, అది మనమేసిన బాటే అని గర్వంగా మనం చెప్పుకోవచ్చు. అలాగే Sri Shantanu Narayen గారు ఏదైతే ఇప్పుడు Adobe Software Systems కు సి.ఇ.వొ.గా ఉన్నారో వారు కూడా మన ఆంధ్ర రాష్ట్ర వాసే నని చెప్పడానికి గర్వకారణంగాఉంది. ఈరోజున మన రాష్ట్రానికి అలాంటి Knowledge Hub రావాలంటే ముందుగా మంచి నైపుణ్యం కల్గిన యూనివర్శిటీల ఏర్పాటు జరగాల్సి ఉంది. అలాంటి యూనివర్శిటీ ఏర్పాటు మన రాష్ట్రంలో ఎప్పుడైతే కరువు అయ్యాయో దాన్ని దృష్టిలో పెట్టుకుని ఈరోజున వాటి ఏర్పాటుకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కంకణం కట్టుకోవడం జరిగింది.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

వారి కృషివల్లే మన రాష్ట్రానికి అన్ని యూనివర్శిటీలు రావడమనేది జరుగుతోంది. అది ఎంతో అభినందనీయం. ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రంలో ఏదైతే 974 కిలోమీటర్ల దూరం తీర ప్రాంతముంది కాబట్టే అనేక రకాల పోర్ట్స్ రావడానికి

ఆస్కారం ఉంది. అలాంటి పోర్ట్స్ అన్ని కూడా షిప్పింగ్ లాజిస్టిక్స్ క్రిందకు వస్తాయి. షిప్పింగ్ లాజిస్టిక్స్ పెరిగేటప్పుడు దానికి తగ్గట్టు ట్రైన్డ్ పర్సన్స్‌కు మనకు అవసరం ఉంది. ఆ విధంగా **trained persons** ను అందించే బాధ్యతే ఈ లాజిస్టిక్స్ యూనివర్శిటీ అని మనం చెప్పుకోవచ్చు. మన దగ్గర ముఖ్యంగా ఐదు మేజర్ పోర్ట్స్ గానీ, అందులో ముఖ్యంగా ఆపరేషనల్ పోర్ట్స్ ఉన్నాయి. **Non Major Ports operational** లో ఉండేవి రాష్ట్రా వ్యాప్తంగా ఐదు ఉండగా అందులో ఒక మేజర్ పోర్ట్ విశాఖపట్టణంలో ఉంది. సుమారుగా 73 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కార్గోను ప్రతి సంవత్సరం కూడా హ్యాండిల్ చేస్తున్నాయంటే, దానికి కావల్సిన **trained manpower** అవసరం ఎంతైనా ఉందనే విషయాన్ని మనం గుర్తించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

అలాగే, రైల్వే నెట్ వర్క్ విషయానికొస్తే, మన ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 5,100 కిలోమీటర్స్ దూరాన్ని కలిపే రైల్వే లైన్స్ ఉన్నాయి. అదే విధంగా సుమారు 620 రైల్వే స్టేషన్స్ ఉన్నాయి. సుమారు 2 లక్షల కిలోమీటర్ల వరకు రోడ్ నెట్ వర్క్ మన రాష్ట్రానికి ఉంది. సుమారు 4 వేల కిలోమీటర్ల మేరకు నేషనల్ హైవేస్ కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. అన్నింటిని మనం **interconnecting** చేసుకున్నట్లైతే ముఖ్యంగా మనం ఏదైనా లాజిస్టిక్స్‌కు వెళ్లాలంటే, ఇప్పటికి కూడా మన ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ఎయిర్‌పోర్ట్స్, రైల్వేస్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టిమ్ ఉన్నాయి కాబట్టి మనం 80% వాటిపైనే ఆధారపడి ఉన్నాం. 80% మేరకు రోడ్ రవాణా సిస్టమ్ పైన ఆధారపడి ఉన్నాం. గతంలో రోడ్లు బాగుండకపోవడం వల్ల 18% నష్టం అందులో వచ్చేదనే విషయాన్ని పెద్దలు అంచనా వేయడం జరిగింది. భారత దేశంలో సుమారు రూ. 1 లక్ష 30 వేల కోట్లు సంవత్సర కాలానికి ఆదాయం తగ్గుతుంది. అందుకు గల ఏకైక కారణం ఏమిటంటే, మనకు అందుబాటులో ఉన్న రోడ్ల విస్తీర్ణం సరిపడా లేదు. చెక్‌పోస్ట్‌ల నిర్వహణ కూడా సక్రమంగా లేకపోవడం వల్లే ఆదాయం తగ్గుతోంది. కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కారి గారు విశాఖపట్టణానికి సి.ఐ.ఐ. సమ్మిట్‌కు వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సుమారు రూ.1 లక్ష కోట్లు రోడ్ల విస్తీర్ణం కొరకు కేంద్ర ప్రభుత్వం ఇస్తోందని ప్రకటన చేయడం జరిగింది. భారత దేశంలో రూ.3.00 లక్షల కోట్లు ఖర్చు చేసి ఏదైతే సాగరమాల వేయడం జరుగుతుందో అందులో రూ.1.00 లక్ష కోట్లు మన ఆంధ్రరాష్ట్రానికి వారు కేటాయిస్తున్నట్లుగా సి.ఐ.ఐ. సమ్మిట్‌లో ప్రకటించడం జరిగింది. ఆ విధంగా నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసినప్పుడు మనకు లాజిస్టిక్స్‌లో ఒక యూనివర్శిటీ ఏర్పాటు జరిగితేనే ప్రయోజనం చేకూరుతుంది. తద్వారా **trained persons** ను మనం తయారు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

అధ్యక్షా, మనకు ఎయిర్‌పోర్ట్స్ ఉన్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు నిమిత్తం కేంద్ర విమానయాన శాఖ రూ. 2,200.00 కోట్లు ఖర్చుచేసి 63 లక్షల ప్యాసింజర్స్‌కు ప్రతి సంవత్సరం విమానయాన సదుపాయాన్ని కల్పించాలనే కేంద్రం రాష్ట్రానికి సహాయం చేసే యోచనలో ఉంది. అదే విధంగా కర్నూలు మరియు నెల్లూరు నందు

రెండు డొమెస్టిక్ ఎయిర్‌పోర్ట్స్ నిర్మాణం ప్రభుత్వ యోచనలో ఉంది. అన్ని కలిపి మన ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 8 Air ports ఏర్పాటు జరుగుతోంది. అన్ని కూడా Air Logistics లోని డెవలప్‌మెంట్‌గా మనం చెప్పుకోవచ్చు. అందునిమిత్తం మన రాష్ట్రంలో ఒక లాజిస్టిక్స్ యూనివర్శిటీ ఏర్పాటు అవసరముందని చెప్పుకోవచ్చు. అదే విధంగా వేర్ హౌసింగ్‌లో కూడా మన ఆంధ్ర రాష్ట్రం డెవలపింగ్ చేయాలనే ఉద్దేశంతో A.P.State Warehousing Corporation మొన్ననే ఒక ప్రణాళికను తయారుచేసింది. మనకు ప్రస్తుతం ఈరోజున 6 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు ధాన్యాన్ని స్టోర్ చేసుకునే సామర్థ్యం కల్గిన గోడౌన్లు ఉంటే, ఆ సామర్థ్యాన్ని 12 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచే యోచనలో ప్రభుత్వం ఉంది. అవన్ని పెంచుకోవాలంటే మనకు knowledge people అవసరం చాలా ఉంది. అదే విధంగా మనం మరి కొన్ని విషయాల్లో ప్రైవేటైజేషన్‌పై ఆధారపడి ఉన్నాం. సుమారు ఐదున్నర లక్షల టన్నుల ధాన్యాన్ని స్టోర్ చేసుకునేందుకు గానూ ప్రైవేట్ గోడౌన్లపైన ఆధారపడి మనం ఉన్నాం. ఆ విషయాన్ని గుర్తించి ఎక్కువ సామర్థ్యం కల్గిన గోడౌన్ల నిర్మాణం జరగాలని, అందు నిమిత్తం సుమారు 12 ఎకరాల భూమిని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నందు రూ.100.00 కోట్లు ఖర్చు చేసి వేర్ హౌసింగ్ నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతోంది. అన్నింటికి కూడా knowledge people కావాలి. అందుకు గానూ లాజిస్టిక్స్ యూనివర్శిటీ తోడ్పాటు ఎంతగానో ఉపయోగపడుతుంది. తద్వారా ప్రతి సంవత్సరం 1400 యూత్‌ను ట్రైన్ చేసి ముందుకు పంపిస్తుందనే విషయాన్ని తెలియజేసుకుంటూ, ఇటువంటి బిల్లును పాస్ చేయవల్సిందిగా మిమ్మల్ని సగౌరవంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

(ఆ సందర్భంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

**మిస్టర్ స్పీకర్:** మినిస్టర్ గారు......

**శ్రీ కింజారపు అచ్చెన్నాయుడు (టెక్కలి):** అధ్యక్షా, లాజిస్టిక్స్ యూనివర్శిటీ ఏర్పాటు ఆవశ్యకత మన రాష్ట్రానికి చాలా అవసరం. ఎందుకంటే ఈ రాష్ట్రాన్ని ఒక లాజిస్టిక్స్ హబ్‌గా తయారు చేయాలనే ఉద్దేశంతో మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తున్నారు. అందు నిమిత్తం ఇప్పటికే వారు ఒక నిర్ణయం తీసుకున్నారు. దేశంలో ఎక్కడ లేనటువంటి అవకాశం మన రాష్ట్రానికి ఉంది. సుమారుగా 970 కిలోమీటర్ల సుదూరమైనటువంటి తీర ప్రాంతం మన రాష్ట్రంలో ఉంది. ఇప్పటికే మంచి పోర్ట్స్ మన దగ్గర ఉన్నాయి. వచ్చే రెండు, మూడు సంవత్సరాల్లో మరో నాలుగైదు మంచి పోర్ట్స్ కూడా రావడానికి మన రాష్ట్రంలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

అధ్యక్షా, వాటితో పాటు విమాన రంగంలో గానీ, రోడ్డు రంగంలో గానీ మన రాష్ట్రం ఈ దేశానికే ఒక ఆదర్శంగా నిలిచే సందర్భంలో ఈ లాజిస్టిక్స్ యూనివర్శిటీ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆ యూనివర్శిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీని వల్ల శిక్షణ మరియు పరిశోధనల మధ్యగల ప్రధాన తారతమ్యాలను

తొలగించడానికి ఒక అవకాశం వచ్చింది. ఈ రంగంలోచాలా మంది విద్యార్థులు ఈ రోజున చదువుకోవడానికి అవకాశం ఉంది. ఈరోజున ఇంజనీరింగ్ విద్యను పూర్తిచేసుకుని వేల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. వీళ్లందరికి స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అందుకు గానూ ఈ యూనివర్శిటీ ఏర్పాటు దోహదపడుతుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

దీని వల్ల మన రాష్ట్రంలో సుమారు 1300 నుంచి 1400 మంది విద్యార్థుల వరకు చదువుకోవడానికి అవకాశం కల్గుతుంది. మన రాష్ట్రంలోని తూర్పు గోదావరి జిల్లాకేంద్రమైన కాకినాడలో ఈ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందు నిమిత్తం రూ. 300.00 నుంచి రూ. 350.00 కోట్ల వరకు ప్రభుత్వానికి ఖర్చు ఉంటుంది. మనం ఈరోజున ఈ బిల్లును సభలో పాస్ చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం కూడా కొంత వరకు ఆర్థిక సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది. దీనితో పాటుగా ఈ రాష్ట్రంలో చాలా వరకు పోర్ట్స్ ఉన్నాయి. వాటి యొక్క సహకారం కూడా తీసుకుని యూనివర్శిటీని ఏర్పాటు చేయడానికి అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని చెప్పి సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ యూనివర్శిటీలో ఐదు శాఖలుంటాయి.

**4.40 pm**

(అప్పటికే పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం" "దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం" "ఉయ్ వాంట్ జస్టిస్" "ఉయ్ వాంట్ జస్టిస్" అంటూ నినాదాల కొనసాగింపు )

("గూండాల రాజ్యం, గూండాల రాజ్యం" అంటూ నినాదాలు కొనసాగింపు )

(తెలుగుదేశం పార్టీ నాయకుల బారీనుండి కానిస్టేబల్స్‌కు, ఉద్యోగులకు రక్షణ కల్పించాలి అంటూ నినాదాలు కొనసాగింపు )

(పచ్చ చొక్కాల నుండి కానిస్టేబుల్స్‌కు రక్షణ కల్పించాలి అంటూ పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు )

(చర్చ లేకుండానే బిల్స్ పాస్ చేస్తున్న ప్రభుత్వం షేం.. షేం.. అంటూ పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు )

(తెలుగుదేశం పార్టీ నాయకుల బారీనుండి కానిస్టేబల్స్‌కు, గన్‌మెన్స్‌కు రక్షణ కల్పించాలి అంటూ నినాదాలు కొనసాగింపు )

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే " ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి" "ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి" అంటూ నినాదాలు కొనసాగింపు )

(గూండాల బారి నుండి రక్షణ కల్పించండి సార్, నో... సార్... నో..సార్.. అన్యాయం సార్ అంటూ నినాదాలు కొనసాగింపు )

(ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు నశించాలి ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు నశించాలి అంటూ ప్రతిపక్ష సభ్యులచే పోడియం ముందు నినాదాలు కొనసాగింపు )

**L.A.BILL NO. 1 OF 2017**

**1.** SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS(ON BEHALF OF CHIEF MINSITER): Sir I beg to move:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill 2017 be taken into consideration".

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill 2017 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

**I shall now put the Clauses to vote, there are no Amendments to Clauses 2 to 19, Clause 1, Enacting Formula and Long Title.**

**CLAUSES 2 TO 19, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE.**

MR.SPEAKER: The question is:

"That Clauses 2 to 19, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 19, Clause 1, Enacting Formula and Long Title were added to the bill.

**SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS(On behalf of Chief Minister):** Sir, I beg to move:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill 2017 be Passed".

**MR. SPEAKER:** Motion moved. The question is:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill 2017 be Passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

**<u>L.A.BILL NO. 13 OF 2016</u>**

**There are two Bills, I request the Hon'ble Speaker to take Two Bills at a time.**

1. **SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS):** Sir I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill 2016, be taken into Consideration".

**MR. SPEAKER:** Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill 2016, be taken into Consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

**I shall now put the Clauses to vote, there are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title.**

**<u>CLAUSES 2 TO 4, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE.</u>**

MR.SPEAKER: The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS): Sir I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill 2016, be Passed"

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill 2016, be Passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

<u>**L.A.BILL NO. 3 OF 2017**</u>

2. **SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS):** Sir I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill 2017, be taken into consideration".

**MR. SPEAKER:** Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill 2017, be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

**I shall now put the Clauses to vote**, t**here are no amendments to Clauses 2, Clause 1, Enacting Formula and Long Title.**

<u>**CLAUSES 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE.**</u>

**MR.SPEAKER:** The question is:

"That Clauses 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

S**RI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS):** Sir I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill 2017, be Passed"

**MR. SPEAKER:** Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill 2017, be Passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

**L.A.BILL NO. 2 OF 2017**

SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS(ON BEHALF OF CHIEF MINSITER): Sir I beg to move:

"That the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Bill, 2017 2017 be taken into consideration".

**MR. SPEAKER**: Motion moved. The question is:

"That the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Bill, 2017 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 6.

**CLAUSES 2 TO 6**

**MR.SPEAKER:** The question is:

"That Clauses 2 to 16 do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 16 were added to the Bill.

There is one Official Amendment to Clause 7

There is one Official Amendment

**CLAUSE-7**

**MR.SPEAKER:** The question is:

"In Sub-Clause 1 of Clause 7 in the marginal heading after the words 'appointment of other Committees" add the words "by the authority or Commission".

(PAUSE)

The Motion was adopted and the amendment was carried.

**MR.SPEAKER:** Now, the question is:

Clause 7 as amended do stand part of the Bill.

(PAUSE)

The Motion was adopted and Clause 7 as amended was added to the Bill.

I shall now put the Clauses to vote, there are no amendments to Clauses 8 to 15.

**CLAUSES 8 to 15**

**MR.SPEAKER:** The question is:

"That Clauses 8 to 15 do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 8 10 15 were added to the Bill.

There is one Official Amendment

**CLAUSE-16**

**MR.SPEAKER:** The question is:

"In Clause 16 delete the following words:

" Immediately before the date of commencement of the Act".

(PAUSE)

The Motion was adopted and the amendment was carried.

**MR.SPEAKER:** Now, the question is:

Clause 16 as amended do stand part of the Bill.

(PAUSE)

The Motion was adopted and Clause 16 as amended was added to the Bill.

I shall now put the Clauses to vote, there are no amendments to Clauses 17 to 48

**CLAUSES 17 to 48**

**MR.SPEAKER:** The question is:

"That Clauses 17 to 48 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 17 to 48 were added to the Bill.

**There is one Official Amendment to First Schedule**

FIRST SCHEDULE

**MR.SPEAKER:** The question is:

"In the First Schedule, in paragraph 5 after sub-paragraph (8) the following new sub-paragraph shall be added".

"'Where the Member Secretary consider it necessary decision on any important or urgent matter that should be taken in circulation to all the Members including the Chairman, the action shall be taken as per the decision of majority of the Members".

(PAUSE)

The Motion was adopted and the amendment was carried.

**MR.SPEAKER:** Now, the question is:

"The First Schedule as amended do stand part of the Bill.

(PAUSE)

The Motion was adopted and the First Schedule as amended was added to the Bill.

I shall now put the Clauses to vote, there are no amendments to Second, Third Schedules, Clause 1, Enacting Formula and Long Title.

Second, Third Schedules, Clause 1, Enacting Formula and Long Title

**MR.SPEAKER:** The question is:

"That Second, Third Schedules, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Second, Third Schedules, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill".

**SRI K.ATCHANNAIDU:(MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS(ON BEHALF OF CHIEF MINSITER):** Sir I beg to move:

"That the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Bill, 2017 be Passed".

**MR. SPEAKER:** Motion moved. The question is:

"That the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Bill, 2017 2017 be Passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

**L.A.BILL NO.11 OF 2016**

**SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS(On behalf of Chief Minister):** Sir, I beg to move:

"That the Acharya N.G. Ranga Agricultural University (Amendment) Bill. 2016 be taken into consideration".

**MR. SPEAKER:** Motion moved. The question is:

"That the Acharya N.G. Ranga Agricultural University (Amendment) Bill. 2016 be taken into consideration.".

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

I shall now put the Clauses to vote, there are no amendments to Clauses 2 to 10

Clauses 2 to 10

**MR.SPEAKER:** The question is:

"That Clauses 2 to 10 do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Cluases2 to 10 were added to the Bill".

**There is one Official Amendment**

**CLAUSE-11**

**MR.SPEAKER:** The question is:

"For Clause 11, substitute with ...

"Repeal of Ordinance No.3 of 2016 and saving".

"11 (1) Acharya N.G. RAnga Agricultural University (Amendment) Second Ordinance, 2016 is hereby repealed.

"'Notwithstanding such repeal, anything done or any action taken under the Principal Act, as amended by Acharya N.G.Ranga Agricultural University (Amendment) Second Ordinance, 2016, shall be deemed to have been done or taken under the Principal Act, as amended by the said Ordinance".

(PAUSE)

The Motion was adopted and the amendment was Carried.

**MR.SPEAKER:** Now, the question is:

Clause 11 as amended do stand part of the Bill.

(PAUSE)

The Motion was adopted and Clause 11 as amended was added to the Bill.

I shall now put the Clauses to vote, there are no amendments to Clause 1, Enacting Formula and Long Title

**<u>Clause1, , Enacting Formula and Long Title</u>**

**MR.SPEAKER:** The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill".

**SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS(On behalf of Chief Minister):** Sir, I beg to move:

"That the Acharya N.G. Ranga Agricultural University (Amendment) Bill. 2016 be passed".

**MR. SPEAKER:** Motion moved. The question is:

"That the Acharya N.G. Ranga Agricultural University (Amendment) Bill. 2016 be Passed". (PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

**4.50 PM.**

(అప్పటికే పోడియంలో మరియు వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు "సార్ సార్" అని, "ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు నశించాలని", "ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని", "తెలుగు తమ్ముళ్లనుంచి కానిస్టేబుళ్లకు రక్షణ కల్పించాలని",

"అక్రమ అరెస్టులు నశించాలని", "సెటిల్‌మెంట్ల సిఎం సిఎం డౌన్ డౌన్ అని", "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం – దొంగల రాజ్యం గూండా రాజ్యం అని", "పచ్చ చొక్కాల దౌర్జన్యం నశించాలని", "రక్షణ కల్పించాలి కానిస్టేబుల్స్‌కు తెలుగుదేశం పార్టీ గూండాల బారి నుంచి" అంటూ నినాదాలు చేస్తూ సార్.. హౌస్ ఆర్డర్‌లో లేకుండా బిల్స్ ఎలా పాస్ చేస్తారు సర్ అని అన్నారు.)

**BILL NO. 12 OF 2016**

**MR.SPEAKER:** Now, I request the Minister for Agriculture to move the Motion for taking into consideration of Dr.YSR Horticulture University (Amendment) Bill, 2016.

**SRI PATTIPATI PULLA RAO (MINISTER FOR AGRICULTURE, MARKETING & WAREHOSUING):** Sir, I beg to move:

"That Dr. YSR Horticultural University (Amendment) Bill. 2016 be taken into consideration".

**MR. SPEAKER:** Motion moved.

**మిస్టర్ స్పీకర్:** ఆనందరావుగారు.

**శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం):** అధ్యక్షా, ఈరోజు ఆర్థికమైన విషయాలకు వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది. ఇవాళ వ్యవసాయరంగం చూసుకున్నప్పుడు ఏదైతే వ్యవసాయ యూనివర్సిటీ గాని, హార్టీకల్చర్ యూనివర్సిటీ గాని, ఈ రెండు యూనివర్సిటీలకు ఇవాళ ఏదైతే ఎమెండ్‌మెంట్‌ను ప్రవేశపెట్టారో, ఈ అమెండ్‌మెంట్ బిల్లు చాలా అవసరం.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి సభలోకి వస్తూ సర్, నన్ను ఎందుకు అరెస్ట్ చేసినట్లు ఎందుకు విడుదల చేసినట్లు అని, స్పీకర్ సార్ వాళ్లకు ఒక రూలా మాకు ఒక రూలా అని, పార్టీకి ఒక్కో రూలా సార్ అని అన్నారు)

ఎందుకు అవసరమంటే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు 13 జిల్లాలలో ఈరోజు పోలవరం ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు భవిష్యత్‌లో సాగునీరు ఇస్తున్నారు కాబట్టి, అంటే వ్యవసాయ రంగంలో భవిష్యత్‌లో మరింత భూమి అందుబాటులోకి వస్తుంది కాబట్టి, ఈ వ్యవసాయరంగంలో అంటే వ్యవసాయరంగం గాని, హార్టీకల్చర్ రంగం గాని, ఈ రెండు రంగాల్లో వ్యవసాయ నిపుణుల్ని తయారుచేయాలంటే తప్పనిసరిగా ఈ హార్టీకల్చర్ మరియు వ్యవసాయ యూనివర్సిటీ ద్వారా డిప్లమాలో గాని, పాలిటెక్నిక్‌లో గాని ఈవిధమైన పోస్టులను ప్రవేశపెట్టడం, అలాగే ప్రైవేటు సెక్టారులో ఈ బిల్లులను, ఈ కోర్సులను ప్రవేశపెట్టి తద్వారా భవిష్యత్‌లో ఈ ప్రాంతంలో చదువుకున్న విద్యార్థులకు, యువకులకు వ్యవసాయరంగంలో టెక్నికల్ సిబ్బందిని తయారుచేయడం కోసం ఈ బిల్లు చాలా అవసరం.

(నినాదాలు కొనసాగింపు)

అలానే రాబోయే రోజుల్లో ఏదైతే వ్యవసాయమే ప్రధానంగా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందబోతుందో, అదేవిధంగా ఇప్పుడు ఆర్థికరంగంలో ఆంధ్రప్రదేశ్ గ్రోత్ చూసుకున్నప్పుడు వ్యవసాయరంగం ప్రధానంగా ఉన్న తరుణంలో, వ్యవసాయరంగంలో హార్టీకల్చర్ రంగం తర్వాత, లైవ్ స్టాక్ గాని, లైవ్ స్టాక్ తర్వాత ఆక్వా కల్చర్ గాని, ఈ రంగాలన్నీ ఈరోజు అభివృద్ధిలోకి ముందుకుపోతున్నాయంటే కారణం, ఏదైతే ఈరోజు ప్రతిష్టాత్మకంగా గౌరవ ముఖ్యమంత్రిగారు పోలవరం ప్రాజెక్టుని, నదుల అనుసంధానం తీసుకొని, తద్వారా 13 జిల్లాలకు సాగునీరు ఏర్పాటుచేయడం కోసం ఒక మహా యజ్ఞం లాగ, ఏదైతే ఈ రాష్ట్రంలో ప్రయత్నం జరుగుతుందో ఈ ప్రయత్నాలన్నీ ఫలించాలంటే భవిష్యత్‌లో ఈ రాష్ట్రంలో వ్యవసాయరంగంలో రైతాంగానికి అందుబాటులో ఉండడం కోసం అవసరమైన టెక్నాలజీని అభివృద్ధి చేయాలన్నా ...

5.00 pm

(అప్పటికే పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష సభ్యుల చేస్తున్న పలు రకాలైన నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

మానవ వనరుల్ని పెంపొందించాలన్నా, ఈ అమెండ్‌మెంట్ బిల్లు చాలా అవసరం. ఈ బిల్లు ద్వారా రాబోయే రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో యూనివర్శిటీలు, కాలేజీలు స్థాపించి అనేక మంది యువతకి శిక్షణ ఇచ్చి, మన ప్రాంత, మన రాష్ట్ర యువకులు ఈ చదువులకోసం ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారో, ఇతర దేశాలకు వెళ్ళున్నారో, వారందరూ భవిష్యత్తులో ఇక్కడే చదువుకొని వ్యయసాయ రంగానికి, రైతాంగానికి అవసరమయ్యేలాగా ఉపయోగపడడం కోసం ఈ అమెండ్‌మెంట్ బిల్లు చాలా అవసరమని మీద్వారా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఆ సందర్భంలో వెల్‌లో గౌరవ సభాపతి స్థానానికి ఎదురుగా నిలబడి వున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర రెడ్డి గారు 'అధ్యక్షా, నేనేమీ కొట్టలేదు, అయినా నన్ను అరెస్టు చేశారు. వాళ్ళని ఎందుకు వదిలేశారు' అని పదే పదే అడగడం వినిపించింది)

**మిస్టర్ స్పీకర్ :** మినిస్టరు గారూ.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు :** అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో కళాశాలలు మరియు సీట్లు తక్కువగా ఉన్నందున చాలా మంది ఆశావహులైన అభ్యర్థులు ఇతర రాష్ట్రాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి వెళ్తున్నట్లు తెలియవచ్చింది. సదరు రంగాల్లో అవసరమైన మానవశక్తి లోటును పూరించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త సంస్థల్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతో ఉందని ముందుకెళ్ళడం జరుగుతోంది. ప్రభుత్వ రంగంలో కొత్త కళాశాలలను ప్రారంభించడానికి తగినన్ని ఆర్థిక పరిస్థితులు లేవు కాబట్టి, పై పరిస్థితుల దృష్ట్యా ఉద్యానవన విశ్వవిద్యాలయం,

సదరు శాస్త్రాల్లో గల కళాశాలలను, పాలిటెక్నిక్‌లకు అనుబంధము మరియు గుర్తింపు ప్రస్తుతం లేనందున ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టం-2007 ను తగువిధంగా సవరించడం ద్వారా ప్రైవేటు రంగంలో ఉద్యాన కళాశాలలు మరియు పాలిటెక్నిక్‌లకు అనుబంధము మరియు గుర్తింపును మంజూరుచేసే కొన్ని నిబంధనలను చొప్పించవలసిన అవసరమేర్పడింది. విశ్వవిద్యాలయం నిర్ణయించిన పద్ధతులు మరియు ప్రమాణాలు అనుసరించి ఉన్నత విద్యను జరిపే కళాశాలలకు అనుబంధం మరియు గుర్తింపునొసగే అధికారాన్ని సదరు విశ్వవిద్యాలయానికి సంక్రమింపజేయడానికి మరియు సదరు పద్ధతులు ప్రమాణాలు పాటించని విద్యాసంస్థల యొక్క అనుబంధమును మరియు గుర్తింపును ఉపసంహరింపవలసిన అవసరమేర్పడింది. తదనుగుణంగా ఈయొక్క ఉద్యాన విశ్వవిద్యాలయచట్టం-2007 లోని 30వ క్లాజును/చట్టమును తగురీతిగా సవరించాలని నిర్ణయించడమైనది.

('ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం - దోపిడీ రాజ్యం దొంగల రాజ్యం', 'రౌడీ రాజ్యం గూండా రాజ్యం - దోపిడీ రాజ్యం దొంగల రాజ్యం', 'సెటిల్‌మెంట్స్ సీఎం-డౌన్ డౌన్' - అంటూ పోడియం వద్దనున్న ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు అతి బిగ్గరగా నినాదాలు చేయసాగడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

**MR.SPEAKER:** Now, the question is:

"That Dr.Y.S.R.Horticultural University (Amendment) Bill, 2016 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 10 and they are before the House. The question is:

"That Clauses 2 to 10 do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 10 were added to the Bill.

There is one Official Amendment to Clause 11.

**OFFICIAL AMENDMENT**

**MR.SPEAKER:** The question is:

"That for clause 11, substitute with Dr.YSR Horticultural University (Second Amendment) Ordinance, 2016 is hereby repealed."

(PAUSE)

The Motion was adopted and the Amendment was carried.

I shall now put clause 11 as amended to vote. The question is:

"That Clause 11 as amended do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 11 as amended was added to the Bill.

There are no amendments to Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**MR.SPEAKER:** I shall now request the Minister for Agriculture to move the motion for passing the Bill.

**SRI PRATHIPATI PULLA RAO (MINISTER FOR AGRICULTURE, AGRI PROCESSING, MARKETING AND WARE HOUSING, ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES):** Sir, I beg to move:

"That Dr.YSR Horticultural University (Amendment) Bill, 2016 be passed."

**MR.SPEAKER:** Motion moved. Now, the question is:

"That Dr.YSR Horticultural University (Amendment) Bill, 2016 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

THE REGISTRATION (ANDHRA PRADESH AMENDMENT) BILL 2016, (L.A.BILL NO.15 OF 2016)

**MR.SPEAKER:** I shall now request the Deputy Chief Minister (Revenue) to move the motion for taking into consideration the Registration (Andhra Pradesh Amendment) Bill 2016.

**SRI K.E.KRISHNA MURTHY, DEPUTY CHIEF MINISTER (REVENUE, STAMPS & REGISTRATION):** Sir, I beg to move:

"That the Registration (Andhra Pradesh Amendment) Bill 2016 be taken into consideration.

